
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

12-1-79
75 పైసలు



విపుల భాషా భూషణులు



'విపుల' చేతిలో ఉన్నవారికి భాషా సమస్యే లేదు. ఏ దేశమైనా సునాయాసంగా సందర్శించగలరు. ఏ భాషా ప్రాంతంలోనైనా హాయిగా పర్యటించి రాగలరు. భాషా పరమైన హద్దులను, ఆటంకాలను అధిగమింపజేసే ఏకైక సాధనం 'విపుల' మాసపత్రిక.

*వివిధ భారతీయ భాషలలోని, ప్రపంచ భాషలలోని అత్యుత్తమ కథలను సేకరించి సరళమైన తెలుగులో సమర్పిస్తోంది విపుల. 'విపుల' చదవటం అంటే కేవలం మానసికోల్లాసం మాత్రమే కాదు... విశ్వ కథా సాహితీ గగనంలో సునాయాసంగా విహరించగలగటం కూడా. అది కూడా కేవలం **125** పైసల ఖర్చుతోనే.*

జనవరి సంచికలో వివిధ భాషల ప్రసిద్ధ కథారచయితల 17 కథలున్నాయి. ప్రతి కథకూ రెండురంగుల భావస్ఫోరక చిత్రాలు...రంగుల ఆఫ్‌సెట్ ముద్రణలో కనువిందైన 132 పేజీల మాసపత్రిక 'విపుల'.

సదా నూతనత్వాన్ని కోరే తెలుగు పాఠకులకు ఊహాతీతమైన విశిష్ట కానుక 'విపుల'.

విపుల

కేవలం 125 పైసలే

Marketed By
Margadarsi Marketing
PRIVATE LIMITED
Eenadu Compound, Hyderabad-500 004

ప్రతినెలా 1వ తేదీకి వెలువడే విశ్వకథా విపంచి 'విపుల'.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938–1972]

శుక్రవారం : 12-1-'79
కాళయుక్తినామ సం. పుష్య శు. చతుర్దశి
సంపుటము 72 : సంచిక 18


సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ


*


పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పై॥లు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ :
'కోరికలే గుర్రాలైతే'లో
జయలక్ష్మి, చంద్రమోహన్


ఎన్నో కప్పుల కమ్మని
చిక్కని టీ కోసం
RUBY DUST
మా కుటుంబానికి,
ఎన్నో కప్పుల కమ్మని
చిక్కని టీ--రుబీకి
మా కృతజ్ఞతలు !
లిప్టన్
రుబీ
డస్ట్





ప్రణయ లోక రాజధాని

"కరుణామయుడు" ముఖ చిత్రంతో మా ముఖాల్లో ఆనందం వెల్లివిరిసేలా చేశారు. డా. దాశరథిగారు "ప్రణయ లోక రాజధాని" వ్యాసాలకు కట్టినట్లు రాశారు ... మంచి కథలు ఎంచుకుని ప్రచురించగలుగుతున్నారు. సినిమా విశేషాలు అతి క్రొత్త విషయాలు అందిస్తున్నారు.

సి రెడ్డి సింహాచలం, [తుని.]

సూచన

సినిమా శీర్షికలో ... [22—12—78 పత్రిక ముఖచిత్రంగల సంచిక పేజీ నంబరు 26, ఇరువదిరెండు] "పాత్రలోకి జొరబడి పాడారు ఘంటసాల" అని వ్రాశారు. అయితే కీర్తిశేషులు ఘంటసాల విషయంలో శ్రీ వాన్ చెప్పినది నిజమే అయినా, ఆ వ్యాఖ్య మీ పత్రికలో చదివిన వారు ఘంటసాల సజీవులే అని పొరబడవచ్చును. ఆ వాక్యం ఈ క్రింది విధంగా ప్రచురించి వుంటే బాగుండేది.

"పాత్రలోకి జొరబడి పాడేవారు ఘంటసాల— అందుకే ఆ రోజుల్లో ఘంటసాలకు సరిలేరు మరెవ్వరూ" అని వ్రాసివుంటే ఆయన కీర్తిశేషులని స్ఫురించేది.

చింతలూరి వెంకట రామగోపాలరావు, [పెదురుపాడు]

ముఖ చిత్రం

మా పత్రికల పై సినిమా తారల ముఖ చిత్రాల్ని చూసి చూసి విసుగెత్తిపోయింది. అర్థం లేదు. ఈ ముఖచిత్రాల్ని చూసి మేము ఆనందించేది లేదు, గర్వపడేది అంతకన్నా లేదు.

మా పత్రికను అత్యంత ఆకర్షణీయంగా, అందంగా మా కందించాలనే మా ఉద్దేశ్యంలోనైతే, ఇంకెన్నో విధానాలున్నాయి. ఉదాహరణకి, ఒక వారం ఒక చక్కని దృశ్యాన్ని, ఇంకోవారం పల్లెసీమ దృశ్యాన్ని, ఇంకోవారం ఎవరైనా పేరుపొందిన శాస్త్రవేత్త. లేదా ప్రాచీన శిల్ప సంపదల నుండి ఏదైనా ఒక దృశ్యం. లేదా ... పొలంలో కష్టిస్తున్న ఒక కర్షకుని ముఖచిత్రం వగైరా వేస్తే చాలా బాగుంటుంది. అప్పుడప్పుడు సినిమా తారల ముఖ చిత్రం కూడా వేయవచ్చు. అప్పుడు మా పత్రికకు తప్పకుండా వెరైటీ వస్తుంది. అన్ని విధాల, అందర్నీ ప్రోత్సహించినట్లుంటుంది.

ఎం. రాజగోపాల్, [విశాఖపట్నం.]

(50 వ పేజీ చూడండి)

హైదరాబాద్ నోట్‌బుక్

న్యాయవైద్య ప్రయోగశాలలు :—

దేశంలో విజ్ఞానశాస్త్రం అభివృద్ధి అయిన కొద్దీ, దాని సహాయంతో తెలివి తేటలుగా నేరాలు చేయడమూ ఎక్కువయింది. వాటిని అరికట్ట డానికి పోలీసులకు తోడ్పడడంకోసం పరిశోధన ప్రయోగశాలలకు 1853లో కలకత్తాలో ప్రారం భోత్సవం జరిగింది ఒకరకంగా, అప్పుడు దానిని ఎగ్జామినర్స్ లేబరేటరీస్ అన్నారు. దీనికి అంశంగా వేలిముద్రల పరిశీలన కార్యాలయం 1897లో కలకత్తాలోను, తర్వాత 1911లో ఇతర రాష్ట్రాలలోను నెలకొన్నాయి. వీటన్నిటి పరిణామంగా న్యాయవైద్య విజ్ఞాన ప్రయోగ శాలలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాటి సంపూర్ణ ప్రయోగశాల 1974లో ఏర్పడింది. ఈ ప్రయోగశాలల డైరెక్టర్ల మహాసభ రెండు సంవత్సరాలకొకమారు జరుగుతుంది. మొదటిది ఢిల్లీలో, రెండవది తిరువేంద్రంలో జరిగాయి. మూడవది హైదరాబాద్‌లో డిసెంబర్ 7, 8 తేదీలలో జూబిలీ హాలులో జరిగింది. గవర్నర్ శ్రీ కె.సి అబ్రహాం ప్రారంభోత్సవం జరిపారు. నేర పరిశోధనలో పోలీసులు విఫలులైతే ప్రజలకు ఇబ్బందులు ఎక్కువ కావడంతోపాటు పోలీసుల ప్రతిష్ఠ దెబ్బతింటుందని గవర్నర్ సలహాయిచ్చారు. రాష్ట్రహోంశాఖా మంత్రి శ్రీ ఎం.ఎం హాషిం సభకు అధ్యక్షత వహించారు పోలీసులు సమర్థంగా పనిచేయడానికి ప్రజలు సహాక రించాలని ఆయన అభ్యర్థించారు. పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం.వి. నారాయణరావు స్వాగతం చెప్పారు. రాష్ట్ర ప్రయోగశాల డైరెక్టర్ డాక్టర్ టి. ధర్మారెడ్డి వందన సమర్పణ చేశారు.

రాష్ట్ర ఉపాధ్యాయ కళాభారతి :—

డిసెంబర్ 6వ తేది సాయంకాలం రవీంద్ర భారతిలో జరిగిన రాష్ట్ర ఉపాధ్యాయ కళాభారతి ప్రారంభోత్సవం విచిత్రంగా జరిగింది. ప్రఖ్యాత చలన చిత్ర దర్శక నిర్మాత శ్రీ విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. కాని, ఆయన తొలిపలుకు గాని, మలి పలుకుగాని లేదు. ఉపన్యాసకుల పరిచయం ఆంగ్లంలో. ప్రసంగాలు తెలుగులో జరిగాయి. లలితసంగీతంలో సిరిమల్లెపూవా, ఏకొమ్మ పువ్వవో, జోరుమీదున్నావు తుమ్మెదా—లాంటి సినిమా గీతాలు వినిపించారు. చివరన "పాపన్" నాటకం ప్రదర్శితమైంది. పాటలుగాని, ప్రసంగాలు గాని, నాటకంగాని, నృత్యంగాని ఉపాధ్యాయ కళాభారతి ఉద్దేశాలకు అనుగుణంగా లేదని ప్రేక్షకులనుకున్నారు.

శ్రీమతి లక్ష్మీకాంతమ్మ పోటీ :—

రాష్ట్ర విధాన సభ సభ్యురాలు, జనతాపార్టీ నాయకురాలు సికిందరాబాద్ పార్లమెంటరీనియోజక వర్గం నుంచి లోక్ సభకు పోటీ చేయాలని రాష్ట్ర జనతాపార్టీ నిర్ణయించింది. శ్రీ ఎం.ఎం హాషిం రాష్ట్ర మంత్రి అయినందున లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడంవల్ల ఈ ఖాళీ ఏర్పడింది. గడచిన ఎన్నికలో శ్రీ హాషింతో పోటీచేసి కొద్దిలో ఓడిపోయిన శ్రీమతి లక్ష్మీ కాంతమ్మ ఈ సారి గెలవవచ్చునని జంటనగరాల వారు భావిస్తున్నారు. ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ శివశంకర్ పోటీచేస్తారు. ఈయన న్యాయశాస్త్రవేత్త. వెనుకబడిన తరగతులవారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి.

మొహర్రం ఊరేగింపు :—

కర్బలామైదానంలో ఇమామ్‌హుసేన్ ప్రాణ త్యాగం చేసిన విషాద సంఘటన సంస్మరణం మొహర్రం. ఈ సందర్భంలో పదిరోజులపాటు శోకం ప్రకటిస్తూ పదవరోజున ఊరేగింపు జరుగుతుంది—అంత్యక్రియలవలె. ఈఊరేగింపులో షియాశాఖవారు గుండెలు బాదుకుంటూ, విలపిస్తూ ఊరేగింపులో పాల్గొంటారు. డిసెంబర్ 11వ తేదీన నగరంలో జరిగిన మొహర్రం ఊరేగింపును దాదాపు ఐదులక్షలమంది చూచారు.

ఖనిజ సంపద :—

అదృష్టమంటె ఆంధ్రప్రదేశ్‌దే. ఒకొక ప్రాంతంలో ఒక్కొక విశేషం. కోస్తాప్రాంతం ధాన్యానికి పెట్టింది పేరయితే రాయలసీమ ఖనిజా లకు ఆకరం, తెలంగాణా నల్లబంగారపు ఖని. ఇటీవల శాస్త్రజ్ఞులు చేసిన పరిశోధనలవల్ల మరికొన్నింవిశాలు ఋనికి తెలియవచ్చింది ఆంధ్ర ప్రదేశ్ భూభౌతిక శాస్త్రజ్ఞులు గడచిన జూలైలో కడప ప్రాంతాలలో జరిపిన పరిశోధనల ఫలితాలు ఇటీవల తెలిశాయి. వీరు హీలియం సర్వే అనే నూతన ప్రక్రియతో ఈ పరిశోధన జరిపారు. కడప ప్రాంతమంటే కడప, కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాల ప్రాంతం. హీలియం అనేది ఒక తేలికయిన సహజవాయువు. ఖనిజ సంపద ఉన్నచోట ఈ వాయువు వ్యాపించివుంటుంది. ఇది భూమిపొరల్లో వుత్పత్తి అయి, వాతావరణం లోకి వచ్చి, విశ్వాంతరాళంలో మాయమవుతుంది. భూగర్భంలో 20, 30 మీటర్ల లోతులోవున్న నీటిని పరీక్షిస్తే, దీనిలో హీలియం సహజ వాయువుపుంటే, పెట్రోలు, బంగారం, తుత్తి నాగం, సీసం, ఇనుము, పాదరసం, మున్నగు ఖనిజాలు వున్నవన్న మాట ఈ హీలియం కడప ప్రాంతంలోవున్నందున ఖనిజసంపద అనంతంగా వున్నదని ఈ శాస్త్రజ్ఞులు తెలిపారు. వీరు ఉస్మానియా విశ్వవిద్యాలయం భూభౌతిక పరిశోధన కేంద్రం వారు. ఈ పరిశోధన వివరాల పై ఈ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ వి.ఎస్ ఎస్. భీమశంకరం కలకత్తా సభలో ఒక పరిశోధన వ్యాసం చదివారు.

పట్టుపురుగుల పెంపకం :—

మనరాష్ట్రం పట్టు వస్త్రాలకు ప్రసిద్ధి కనుక పట్టుపరిశ్రమ అభివృద్ధికి ఎంతో అవకాశంవుంది. అందుకే రాష్ట్రంలో పట్టుపురుగుల పరిశ్రమాభివృద్ధికి దాదాపు 90 కోట్లరూపాయలతో బృహత్పధకం తయారుచేసింది రాష్ట్రప్రభుత్వం. నిరుడు పట్టు పురుగుల పెంపకం 15 వేల యకరాలలో జరిగింది. ఈ సారి 20 వేల యకరాలలో జరుగుతున్నది. వచ్చే మార్చి 35 వేల యకరాలకు దీనిని పెంచాలని నిర్ణయించారు. ఈ సంగతులు జౌళి మిల్లుల శాఖామంత్రి శ్రీ పి.వి చౌదరి డిసెంబరు 13న పత్రికాప్రతినిధుల గోష్ఠిలో తెలిపారు. శ్రీ చౌదరి అనంతపురం వారు. పట్టుపరిశ్రమ ఆనుపానులు బాగా ఆకళింపుకొన్నవారు. ఆయన నాయకత్వంలో పట్టు పరిశ్రమ మూడుపూవులూ. ఆరుకాయలుగా అభివృద్ధి చెందుతుందనడంలో సందేహం లేదు.

ఉపశ్రుతి :—

"ఋషిమూలం, నదీమూలం చర్చించ రాదంటారె. ఎందుకండీ" అన్నారు ఒకరు నాతో. "ఋషుల గొప్పదనం, నదుల ప్రయోజనం ముఖ్యంగాని, ఎవరికి పుట్టారు, ఎక్కడపుట్టారు అన్నవి ప్రధానంకావు గనుక" అన్నాను. ఇంతలో పక్కన వున్న ఒకరు "సార్, ఆ జాబితాలో రాజకీయ నాయకుల మూలం అన్నది కూడ కలపండి" అన్నారు. "ఎందుకు?" అన్నారు మరొకరు. "ఉదాహరణకు తెలంగాణా ఉద్యమం నాయకులనే చూడండి డాక్టర్ రావాడ గోదావరి జిల్లావారు, శ్రీ పద్మనాభం తమిళులు, శ్రీ అమోస్ కేరళులు..." అని పెద్ద పట్టిక ఇవ్వబోతున్నాడు ఆయన, ఈ చర్చ ఎక్కడికి దిగుతుందో ఏమో. అని సంకోచిస్తూ "అయ్యా సెలవు" అన్నాను.

—తిరుమల రామచంద్ర

సీరియల్

గవర్నెస్ కరుణ

గంటి వెంకటరమణ

(గత సంచిక తరువాయి)

సుధాకర్ లేచి వచ్చాడు. అన్నగారినిచూసి చిన్నగా నవ్వి 'బాగున్నావా అన్నయ్యా' అని అడిగాడు.

డూప్లేకి తమ్ముడిని చూడగానే చాలా సంతోషం అనిపించింది. అతను చాలా విషయాలు అడిగాడు. తల్లితండ్రుల ఆరోగ్యం తెలుసుకున్నాడు. పంటలెలా వున్నాయో కనుక్కున్నాడు. చెల్లెళ్ళనీ, తమ్ముళ్ళనీ పేరు పేరునా క్షేమం వాకబు చేశాడు. జరిగిపోయిన చిన్నతనం గురించీ ఆడుకున్న ఆటలు గురించీ చెప్పుకున్నారు. జరిగిపోయిన గతాన్ని తిరిగి గుర్తుకు తెచ్చుకున్నారు. ప్రతి సంవత్సరం వస్తూనేవున్నా సుధాకర్‌తో మొదటిరోజు ఈ విషయాలన్నీ మాట్లాడడం డూప్లేకి చాలా యిష్టం. సుధాకర్ కూడా చిన్నప్పుడు కొట్టిన దెబ్బ గురించీ, చిన్నప్పుడు నడచివచ్చిన ప్రదేశాల గురించీ కామా, ఫుల్‌స్టాప్ లేకుండా చెబుతాడు. అన్నీ అయ్యాక 'నువ్వు పెళ్ళి చేసుకో అన్నయ్యా' అంటాడు.

ఈ మాట వినగానే డూప్లే మొహం వివర్ణం అయిపోతుంది. ప్రతిసారి మాదిరే ఈ సారి కూడా సుధాకర్ అన్నని 'పెళ్ళి చేసుకో అన్నయ్యా,'- అన్నాడు.

డూప్లే మొహం వెల్లబడింది. అతను వెంటనే జవాబు చెప్పలేకపోయాడు. సుధాకర్ అతని జవాబు కోసం ఎదురు చూడలేదు. 'మనవూళ్ళో అందరూ నిన్ను గురించి చాలా చెడ్డగా చెప్పుకుంటున్నారన్నయ్యా.'

ఈ మాటకి ఫెళ్ళున నవ్వాడు డూప్లే. త్రాగి వున్నాడేమో అతని నవ్వు చాలా కర్కశంగా వుంది. అయినా వినాలనే అనిపిస్తోంది. మరో సారి మరోసారి నవ్వాడు డూప్లే. నవ్వి నవ్వి కళ్ళల్లో నీళ్ళువచ్చాయి. ఆ నీళ్ళు హృదయంలోంచి రావడంతో తిరిగి అతని మొహం నీలిరంగుకు మారిపోయింది. ఆ నీళ్ళు కన్నీరుగా అతని చెంపల మీదకు జారి జాలితో నిండిపోయినట్లు అతని మొహాన్ని కడిగేస్తోంది.

'సారీ అన్నయ్యా నిన్ను నొప్పించాను కానీ లోకులు అనుకునేది నీ యింటి వరకూ రావడంలేదు. నీకీ విషయం తెలియాలికదా!'

'ఏముంటుంది సుధా! నా గురించి అనుకునేది నాకు తెలుసు. యిది వరకు ఎవర్తెనో వూరూ పేరూ లేనిదాన్ని చేసుకున్నానని వాదు వుండేది. ఆ తరువాత తరువాత త్రాగుబోతునయ్యానని వాదు బయలుదేరివుంటుంది'

'అదైతే ఫరవాలేదన్నయ్యా,' సుధాకర్ మధ్యలో అందుకున్నాడు: 'నువ్వెవరినో పెళ్ళి చేసుకోకుండానే యింట్లో వుంచుకున్నావుట.

జరిగినకథ. డాక్టర్ భార్గవ, మేనకల ఏకైక పుత్రిక కరుణ, తన తల్లి, మూర్తితో చనువుగా ఉండటాన్ని చూచి సహించలేక పోతుంది. ఊరి నుండి తిరిగి వచ్చిన భార్గవకు, మేనక మూర్తితో లేచిపోయిందని దర్శన్ చెప్తుంది. మేనకా వియోగంతో భార్గవ ఆత్మహత్య చేసుకోగా, అప్పుల వాళ్ళు ఆస్తినంతా కాజేయగా, దర్శన్‌తో మేనత్త 'కాళి' యింటికి వెళ్తుంది కరుణ. బొంబాయిలో తల్లిలేని పిల్ల 'డాలీ'ని సంరక్షించే ఉద్యోగంలో కరుణ చేరుతుంది. గణేశ్ ద్వారా డాలీ పుట్టుక గురించి తెలుసుకుంటుంది కరుణ.

మొత్తం వదిలిపోయింది డూప్లేకి. అతను కూరుకుపోతున్న కళ్ళు పైకెత్తి 'ఏమిటి అన్నావు?' అని అడిగాడు.

సుధాకర్ చెప్పాడు.

డూప్లే విన్నాడు.

ఆ తరువాత తమ్ముడికి 'గుడ్‌నైట్,' చెప్పేసి వెళ్ళిపోయాడు.

సుధాకర్‌కి పెళ్ళి అయింది. అతను ఇంజనీరింగ్ పాసయ్యాడు. కొన్నాళ్ళు ఎయిర్ ఫోర్స్‌లో పనిచేశాడు. డిస్చార్జ్ అయ్యాక బి హెచ్ యి ఎల్ లో చేస్తున్నాడు. అతనికి పెళ్ళిఅయి పిల్లలున్నారు. అతను ఈ మధ్యే భోపాల్ ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. ఇంటికి గుడివాడ వెళ్ళినప్పుడు డూప్లే గురించి విన్న మాటలు ఎంతవరకూ నిజమో తెలుసుకునేందుకు వచ్చాడు. అన్న గుడ్‌నైట్ చెప్పగానే అతనూ వెళ్ళిపోయాడు.

మర్నాడు నిద్రలేచి బ్రష్‌మీద పేస్ట్ వేసుకోగానే అతని కళ్ళముందు మెరుపు కొట్టినట్లు అయింది. కరుణ డాలీని స్కూలుకి పంపేందుకు బయటికి వచ్చింది. డూప్లే తమ్ముడు వచ్చాడని విన్నది కానీ అతను ఎలా వుంటాడో చూడలేదు. ఏదీ రాత్రి రాగానే పడుకుంది. అన్నదమ్ములిద్దరూ గదిలో కూర్చుని మాటలాడుకునే శబ్దం కొంచెంసేపు వినిపించింది. ఆ పైన వినిపించలేదు. తను నిద్రలోకి జారిపోయింది. పోని ఫార్మాలిటీస్ పాటిస్తూ డూప్లే అయినా పరిచయం చేయలేదు. యిప్పుడు అతన్ని చూడగానే కరుణ కాళ్ళల్లోంచి వణుకు ప్రారంభం అయింది. యితనే డూప్లే తమ్ముడు అని తెలుస్తే యిప్పటికిప్పుడు మార్గం వెతుక్కునేది. యిప్పుడెలా? ఆమెకు భయంతో నోట్లోంచి మాటలు రావడం లేదు.

పిల్లని స్కూలుకి పంపి యింట్లోకి వచ్చేసింది. వారం రోజులుగా దర్శన్‌కి జ్వరం వస్తోంది. ఆనె లేచితిరిగే పరిస్థితిలో లేదు. ఈ సమయంలో ఆమె లేవకపోవడమే మంచిదనిపిస్తోంది.

చాలా ఏళ్ళక్రితం జరిగిన సంగతి ఎంత వొద్దనుకున్నా గుర్తువస్తోంది. మూర్తితో యితనూ వచ్చాడు ఒకసారి...అప్పుడుతండ్రి యింట్లో లేడు. తల్లితోబాటు తాగారు యిద్దరూ. వెళ్ళేముందు సుధాకర్ తన బుగ్గమీద చిటికె వేశాడు. ఆ వయసులోనే

ఆ చిటికె వేసిన తీరు చాలా అసహ్యం అనిపించింది. ఎప్పుడైనా గుర్తువస్తే ఆ స్థలాన్ని ఫ్రాక్‌తో తుడుచుకునేది. అదేదో అంటరాని విషయంగా గుర్తు వచ్చినప్పుడు జుగుప్సతో వొళ్ళంతా చీదర వేసేది. యిప్పుడతను ఎదురుగా కనిపించగానే తిరిగి ఆ సమయమే జ్ఞాపకం వస్తోంది.

అతను మొహం కడుక్కుని కాఫీ తాగుతూ కరుణపక్కనుంచి వచ్చి 'నువ్వా,' అన్నాడు. డూప్లే గొంతు వినిపించగానే కరుణ తలుపు అవతలికి వెళ్ళింది. అతను 'నువ్వా' అన్నమాటలో ఎన్ని అర్థాలు కలిపాడో ఆలోచించుకుంటోంది.

'నువ్వా!'

'అవును నువ్వే... కరుణవి. డాక్టర్ భార్గవా సేవకా బిడ్డవి. త్రాగుడికి బానిసై మూర్తితో లేచిపోయిందని కూతురివి భార్గవ ఆత్మహత్యకి కారకురాలైన ఆ లేచిపోయిందాని కూతురివే నువ్వు,' కరుణకి ఆ 'నువ్వా,' అనే పదం యిన్ని రకాల వ్యాఖ్యానాలతో చెవుల్లో, శంఖాలు వూదినట్లు సముద్ర ఘోషలా భీకరమైన ప్రకృతి గర్జనలా వినిపిస్తోంది. ఓహ్ తల పట్టుకుని మంచం మీద వాలిపోయింది కరుణ.

చిన్నతనంలో పడిన ముద్ర ఏళ్ళు గడిచినా, కాలచక్రం ఎన్ని పల్టీలు కొట్టించినా ఆ భావన చెరిగిపోదు, మాసిపోదు. కరుణ ఒకప్పుడు జుగుప్సతో తుడుచుకున్న చెంపల్ని హఠాత్తుగా యిప్పుడు కూడా తుడుచుకుంది.

'మిస్ కరుణా'...

డూప్లే గొంతు అది. కంచు కంఠంలా వినిపిస్తోంది. కరుణలేచి చీర సరుదుకుని బయటికి వచ్చింది.

డూప్లే తమ్ముడివైపు చూసి 'ఈమె డాలీ గవర్నెస్. మిస్ కరుణ. అంధ్రా...,' అన్నాడు.

సుధాకర్ 'నమస్తే,' అన్నాడు.

కరుణ చేతులు రెండూ జోడించింది.

సుధాకర్‌గానీ, డూప్లేగనీ ఏమీ మాట్లాడ లేదు.


'నేను వెళ్ళిపోవచ్చునా సర్,' అని అడిగింది కరుణ.

'వూఁ,' అన్నాడు డూప్లే.

ఆ మధ్యాహ్నం డూప్లే వెళ్ళిపోయిన తరువాత సుధాకర్ కరుణ రూమ్ తలుపు మీద చిన్నగా తట్టాడు గణేశ్ అనుకుని తలుపు తెరిచింది కరుణ.

'నేను లోపలికిరానా' అనిఅడిగాడుసుధాకర్.

కరుణ జవాబు చెప్పేలోగా అతనే తోరవగా లోపలికి వచ్చాడు కరుణ పక్కకి తప్పుకుంది. కరుణ వున్న ఆ గదిలో ఓ మంచం, చిన్నటేబిల్ పుస్తకాల రాక్,



గవర్నెస్ కరుణ

కుర్చీ వున్నాయి. కిటికీ అద్దాలు సగం తెరిచివున్నాయి. ఆ కిటికీలోనే మంచినీళ్ళ కూజా గ్లాసూ వున్నాయి.

'మొత్తానికి రూమ్ బాగుంది,' అన్నాడు సుధాకర్.

కరుణ సమాధానం చెప్పలేదు.

'బ్రదిబ్రి మా అన్నయ్య నీ కెలా కనిపించాడు మిస్ కరుణా! రియల్లీ యిటీజ్ వండర్‌ఫుల్ ఎక్కడి జమ్నా ఎక్కడి బొంబే మొత్తానికి ఆ తల్లికి తగినపిల్లవు' సుధాకర్ అన్నగా కరుణ మంచం మీద కూర్చున్నాడు. పక్కమధ్యలో స్వతంత్రంగా పీఠం వేసుకుని కూర్చున్న అతన్ని చూడ గానే భయం, అసహ్యం వేశాయి. ఇప్పటి కిప్పుడు ఎక్కడికైనా పారిపోవాలనిపిస్తోంది కరుణకి. కిటికీ వూసల్ని పట్టుకుని నోట మాటరాని దానిలా నిలుచుండిపోయింది కరుణ.

'నా అన్నయ్య పెళ్ళి చేసుకోడు కరుణా. నిన్ను కీప్‌గా చూస్తున్నాడేమో నా కైతే తెలియదు కాని మా వూళ్ళో అందరూ అనుకుంటున్నారు. ఆ మనిషి ఎవరో అను కున్నాను. నువ్వే అని నాకు తెలియదు.'

సుధాకర్ చూపులు మారిపోయాయి. మిట్ట మధ్యాహ్నం ఎండ ఫెళ్ళు మంటోంది. గణేశ్‌కి ఏ పని చెప్పినా మందుకి వెళ్ళిన వాడు మాసికానికి వస్తాడన్న సామెత నిజం చేస్తాడు. డాలీకి టిఫిన్ యిచ్చేందుకు వెళ్ళాడు. ఒక్కోసారి లంచ్ తీసుకు వెళ్ళి లాంగ్ బెల్ అయేక పిల్లని తీసుకుని మరీ వస్తాడు. పదమూడో ఏడు వస్తోంది డాలీకి. యింకా గణేశ్ అప్పుడప్పుడు గుర్రం ఆటకి వీపుమీద ఎక్కించుకుంటాడు. అప్పుడు కరుణకి ఒళ్ళంతా కారం రాసు కున్నట్టు వుంటుంది.

ఈ మధ్య ఖచ్చితంగా చెప్పాలని ఎన్నో సార్లు అనుకుంది. కానీ వీలు చిక్కలేదు. యిన్నేళ్ళల్లో ఈ యింటికి చుట్టరికం తిరగేస్తూ వచ్చిన మనిషి సుధాకర్ ఒక్కడే. అతను డూప్లేకి స్వంత తమ్ముడు అంటే నమ్మేట్లులేదు. ఎక్కడి డూప్లే ? ఎక్కడి సుధాకర్ ?

తను ఈ యింటికి వచ్చిన యిన్నేళ్ళల్లో డూప్లే అవసరం అనిపించినప్పుడు తప్ప మాట్లాడలేదు. యిప్పుడు సుధాకర్ని చూస్తుంటే పనీ పాటా లేని ఈ పెద్ద మనిషి కావాలనే వచ్చినట్టు తెలుస్తోంది.

డూప్లే స్నేహితులు కూడా పక్క గదిలోంచి రకరకాలుగా 'మీ గవర్నెస్' అంటూ విమర్శించేవారు.

డూప్లే అందుకు సమాధానంగా 'ష ఖోడోయార్' అనేవాడు ఆ సంభాషణల్ని త్రుంచేస్తూ. అటువంటిది ఈ సుధాకర్ తేనిపోని నిందల్ని భుజాన తగిలించుకు వచ్చినట్టున్నాడు. కరుణ ఆలోచనలు తెగి పోయాయి.

మధ్యాహ్నం అన్నైనా లేకుండా కొద్దిగా మించి తాగివట్టున్నాడు సుధాకర్. కళ్ళు ఎర్రగా అగ్ని గోళాల్లా వున్నాయి. మాట యిప్పటికీ తడబడుతోంది. చామన ఛాయ రంగులో భారీ విగ్రహం అతనిది. మిలట్రీ మనిషి కనుక మోటుగా కనిపిస్తున్నాడు. అతను లేచి మంచం దిగి కరుణ కిటికీ దగ్గరకి వచ్చాడు. దర్శన్ మూసిన కన్ను తెరవలేదు. పొద్దున్నే డాక్టరు వచ్చి యింజక్షన్ యిచ్చి వెళ్ళాడు. మధ్యలో ఓ సారి లేపి బలవంతంగా రెండుస్పూన్లు 'టీ' యిచ్చింది. యిప్పుడు అసలు కదలడం లేదు. జ్వర తీవ్రత తగ్గి ఆదమరచి నిద్ర పోతోంది.


సుధాకర్ వచ్చి చనువుగా కరుణ భుజం మీద చేయి వేశాడు. కరుణ నివ్వెర పోయింది! ఆ గదిలోంచి బయటికి రావా లంటే అతని పక్కనుంచి రావాలని యింత వరకూ ఆలోచిస్తోంది. యిప్పుడు అతనే చొరవగా వచ్చేశాడు. కరుణ అతని చేతిని విసురుగా తీసేసింది. అతను మరోసారి చేయి వేసేందుకు ప్రయత్నంచేశాడు. కరుణ నాలుగు అడుగులువేసి గదిలోంచి బయటికీ, బయటనుంచి కాంపౌండులోకీ వచ్చేసింది.

బయట ఎండ తీవ్రంగా వుంది. సాయంత్రం వరకూ ఈ కాంపౌండులోనే వచ్చినట్టు వుండాలి. ఈ సంగతి డూప్లేకి చెప్పాలి. ఒకవేళ చెబితే అతను పనిలోంచి తీసేస్తే ఎక్కడికి వెళ్ళాలి? ఎక్కడ చూసినా తన పేరు ప్రతిష్ఠలు చరిత్రలో సువర్ణా క్షరాల్తో లిఖించ బడ్డట్టుగా అయి పోయింది. కరుణ నిస్సహాయంగా కన్నీరు కారుస్తోంది. కనిపించని దేవుడిని ఎన్నడూ తలుచుకున్న జ్ఞాపకమే లేదు. కానీ యిప్పుడు మాత్రం మనస్ఫూర్తిగా త్రికరణ శుద్ధిగా ఆ దేవుడికి మనసులోనే కోటి సాష్టాంగ నమస్కారాలు చేస్తోంది.

రెండు గంటలు చేయని తప్పుకి శిక్ష అనుభవించాక నాలుగు అవుతూండగా గణేశ్ వచ్చాడు. డాలీ వస్తూనే భుజాన వున్న సంచీ కరుణ భుజానికితగిలించి 'పదమిస్ మనం కాఫీ తాగుదాం,అంది.

డాలీ పిలుపుకి ప్రాణం లేచి వచ్చినట్టు యింది. కాఫీ తయారుచేసి సుధాకర్‌కి ఓ కప్పు పంపి గణేశ్‌కి టీ యిచ్చి డాలీకి పాలు యిచ్చింది.

డైనింగ్ టేబిల్ దగ్గర కూర్చుని స్కూలు విషయాలు చెబుతోంది డాలీ. యిన్నాళ్ళూ చెప్పే విషయాలు యీ రోజు చెప్పే మాటలు వేరుగావున్నాయి. కరుణ కుతూహలంగా వింటోంది.



ధర్మపథం

పంచ విధ ప్రవృత్తులు

ఏ రాష్ట్రంలోనైనా ప్రజలు క్షేమంగానూ సుఖంగానూ ఉండాలంటే ఆ విషయమై పాలకుడు తగిన బాధ్యత వహించవలసి ఉంటుంది. పూర్వం రాజులు పరిపాలించే కాలంలో ప్రజల విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుని బహుముఖాల గమనిస్తూ ఉండినట్లు మన ప్రాచీన గ్రంథాలవల్ల తెలుస్తున్నది. రాజు అయిదుగురినుంచి వేర్వేరు గుణాలను గ్రహించి ఆ విధంగా ప్రవర్తించి ప్రజా పాలన చేసేవారట!

“శక్రార్కయమ సోమానాం
  తద్వద్వాయో ర్మహీపతి ః,
రూపాణి పంచ కుర్వీత
  మహీపాలన కర్మణి.”

ఇంద్రుడు సంవత్సరములో నాలుగు నెలలు వర్షములు కురిపించి సస్యములను పండునట్లు చేయును. ఆ పంటలపైనే ఆధారపడి జీవించు మానవులందరికిని సంతృప్తిని సంతోషమును కల్గించును. వర్షములు లేనిచో కరవు సంభవించి ప్రజా క్షయమునకు కారణమగును. రాజు కూడ ఇంద్రుని వలెనే ప్రజలను కష్టములనుండి తొలగించి కాపాడవలసి యున్నది. ఈ ప్రవృత్తి యింద్రుని వలనే గ్రహింపవలసి యున్నది.

సూర్యుడు ఏడాదిలోని ఎనిమిది నెలలు తన వేడి కిరణములను వ్యాపింపజేసి భూమిపైనున్న జలమును మెల మెల్లగా ఇంకింప జేయును. ఆ కిరణములు జనులను అంతగా నొప్పింపవు. ఆ రీతినే రాజు ప్రజల వలన పన్నులు వసూలు చేయుటలో తొందర పాటు చూపి, ప్రజలను నొప్పింపకూడదు. నిదానముగనే ఆ పనిని సాగింపవలెను. సూర్యుడు జలమును ఇంకింపని యెడల వర్షములు పడుట సాధ్యము కాదని అందరికిని తెలియును. పన్నులు వసూలు చేయనిచో ప్రభుత్వము సాగదను సంగతియు అందరును ఎరిగినదే!

యమునికి తనవాడు, ఇతరుడు అనే భేదంగాని, శత్రు, మిత్ర భేదంగాని లేదు. అతడు న్యాయంగా వారి వారి పుణ్య పాపాలను అనుసరించి శిక్షించడమో, యితర లోకాలకు పంపడమో చేస్తూ ఉంటాడు. ధర్మం తప్పక ఉండడం వల్లనే అతనికి ధర్మరాజని పేరు వచ్చింది. అతనివలె రాజా స్వపర భేదమూ, శత్రు మిత్ర భేదమూ లేకుండా ఉండాలి.

చంద్రుడు తన చల్లని వెలుగును లోకానికి అందిస్తూ అందరికీ ఆనందాన్ని కలిగిస్తాడు. చంద్రుణ్ణి చూసి ప్రజలు సంతోషించే రీతిని తమ్ము చూసి తన రాజ్యంలోని జనులందరూ ఆనందించే విధంగా రాజు ప్రవర్తించడం అలవరచుకోవాలి.

వాయువు సర్వవ్యాపి. ఆ విధంగా రాజు తన్ను, తన రాజ్యాన్ని కాపాడు కొనుటకు అంతటా వ్యాపించాలి. అంటే — చారులను నలుమూలలకూ పంపి అయా విశేషాలను, ఇతర రాజుల ప్రవృత్తులను గ్రహించాలి. రాజుకు గూఢచారులు కన్నుల వంటి వారు; రాజ్యం యొక్క బాగోగులు ముఖ్యంగా వారి మీదనే ఆధారపడి ఉంటాయి. ఈ విషయంలో వాయువు పరిపాలకునకు మార్గదర్శి.

ప్రజలు కష్టాలు లేక సుఖంగా ఉండాలంటే పూర్వం రాజులు ఈ పంచ విధ ప్రవృత్తులనూ అలవరచు కొనేవారు. ఇవి పరిపాలకులు గమనించ వలసిన విషయాలు.

—బులుసు వేంకటరమణయ్య.

‘మిస్ మీరు జమ్మూ నుంచి వచ్చారని అంకుల్ చెప్పాడు. కాదు ఢిల్లీ నుంచి అని నేను చెప్పాను. బెట్ అన్నాడు,’ అందిడాలీ.

కరుణ ఉలిక్కిపడింది. లేని నవ్వుతెచ్చు కుంటూ ‘యింకా,’ అని అడిగింది.

‘మీరు మా యింటికి రాని క్రితం మా అంకుల్‌కి తెలుసుట కదూ!

‘ఛ!’ కరుణ తక్కున నాలుక కరుచుకుంది. ఈ ప్రశ్నకి జవాబు యివ్వక పోవడమే మంచిదనిపించింది. డాలీ ప్రశ్నల మీద ప్రశ్నలు వేసేదేమో కానీ కారుహారన్ వినిపించింది. తండ్రి వస్తున్నాడంటేనే ఆ పిల్ల పిల్లిలా అయిపోతుంది. ఆ తరువాత ఏమీ మాట్లాడలేదు.

ఆ రాత్రి అందరూ నిద్రపోయాక తలుపులోపల తాళం పెట్టుకుని పడుకుంది కరుణ. రోజులు గడుస్తున్నాయి. సుధాకర్ నిశ్చేట్టులేదు· దినదిన గండం నూరేళ్ళ ఆయుష్షులావుంది. కరుణ డాలీని పిలిచి తండ్రి దగ్గరకి వెళ్ళమంది. డాలీ వెళ్ళనని మొండికేసింది.

డాక్టర్ని నిన్నాళ్ళు యీ విధంగా ఆ పిల్లకి దూరం అయివుంటాడో అర్థం కావడంలేదు కరుణకి. ఏదో విధంగా ఆ తండ్రినీ కూతుర్నీ కలపాలని ప్లాన్ వేస్తోంది. అయినా వీలు కావడంలేదు.

‘మీ నాన్న చాలా మంచివారు డాలీ. నువ్వువెళ్ళి ఆయన్ని పలకరించు’ అంది కరుణ.

డాలీ కళ్ళు పెద్దవి చేసుకుని గుండెల మీద చేతిని వుంచుకుని తల అడ్డంగా తిప్పింది ‘నా వల్ల కాదు’ అన్నట్టు.

‘నువ్వు వెళ్ళి చూడు.’

‘హో, నాకు భయం’

‘కరుణ కథచెప్పినట్టు చెప్పడం మొదలు పెట్టింది.

‘కరుణ డాడీ కరుణని గుర్రం ఎక్కించు కునేవారట. డాడీ పోయాక గనీ కరుణ వేరే వాళ్ళతో ఫ్రెండ్‌షిప్ చేసుకోలేదు.’

‘సో కరుణా యూఆర్ ఏ లక్కీ గర్ల్’ డాలీ నవ్వింది.

‘రక్తసంబంధం అంటే తెలుసా?’

‘యస్. బ్లడ్ రిలేషన్‌షిప్.’

‘డాలీ నీకిన్ని తెలివి తేటలున్నాయి కదా. మీ నాన్నని మంచెందుకు చేసుకోవు?’

డాలీ మాట్లాడలేదు — ఆ పిల్ల కళ్ళకి తండ్రి ‘హిట్లర్’ లా కనిపిస్తున్నాడు.

డాలీకి ఏది కావలసి వచ్చినా ఆ పిల్ల కరుణ మీద ఆధారపడవలసి వస్తోంది. నిన్న మొన్నటి డాలీ పెరిగి వున్న ఏళ్ళకి మరో నాలుగేళ్ళు కలిపితే ఎలా వుంటుందో సరిగ్గా అలాగే తయారైంది. స్కూల్లో అందరి పిల్లలకూ వున్నట్టే ఆ పిల్లకూ యీ మధ్య జాన్, టామ్ యిద్దరు బోయ్ ఫ్రెండ్స్ దొరికారు. చాలాసార్లు చాలా మాటల్లో వాళ్ళ పేర్లు చెబుతూంటే కరుణకి ఒళ్ళు మండిపోయేది. ‘వార్నింగ్’ యివ్వాలని ప్రయత్నం చేసి కూడా కరుణ పెదవి కదపలేకపోయింది

గవర్నెస్ కరుణ

ఇప్పుడు తను అనుకోకుండా ప్రమాదంలో చిక్కుకుంది. ఈ ప్రమాదం నుంచి బయట పడాలంటే మార్గం ఆలోచిస్తోంది. ఈలోగా డాలీని తండ్రి చేతిలో వుంచి నెమ్మదిగా తప్పుకోవాలని నిర్ణయించుకుంది.

అభం శుభం తెలియని డాలీ యింతలోనే పచ్చని చెట్టులా గుబురుగా స్థలం ఆక్రమించుకున్నట్లు యౌవ్వనంలోకి అడుగు పెట్టే వయసు రాకముందే అకాలం మామిడికాయల మాదిరి రెండేళ్ళకి ముందే వయసు వెల్లువలు తెచ్చుకుంది. ఇప్పుడీ పిల్లను తల్లితండ్రులు కాపాడాలి. తల్లి లేనే లేదు. తనేవిూ వుండబోవడం లేదు.

భగవంతుడు మేలుచేసి ఈ పాతికేళ్ళ వయసులో అతి ముఖ్యమైన వయసు డగ్లాస్ చల్లని నీడలో జరిగిపోయింది. ధాటి పోటులకు తట్టుకుని అతని యింట గౌరవంగా బ్రతక గల్గింది. మొదటి నుంచీ లేచిపోయిన దాని కూతురన్న వాదుతో జీవిత వగ్న సత్యాన్ని తను కనుక్కో గలిగింది. కానీ డాలీ...

అప్పటికి ఏమీ మాట్లాడలేదు కరుణ. మర్నాడు సాయంత్రం డగ్లాస్ వచ్చినప్పుడు ధైర్యంచేసి అతని గదిలోకి వెళ్ళింది. డగ్లాస్ ఆశ్చర్యంతో కళ్ళు పెడల్పు చేసుకుని మరీ చూశాడు.

'సర్.'

'చెప్పు.'

'మీరు మీ బెంగమాని దయచేసి డాలీని దగ్గరకు పిలవాలి.'

అంత వరకూ ప్రశాంతంగా వున్న అతని మొహం ఎరుపు రంగుకు మారి పోయింది. మొహంమీద రక్తనాళాలు అప్పటికప్పుడు వుబ్బినట్లు అయాయి. అతనామె వైపు చూస్తూ 'ఇది నా స్వంత విషయం. నీ హద్దులు దాటి నా విషయంలో జోక్యం చేసుకోవద్దు' అన్నాడు.

ఛాచి లెంపకాయ కొట్టినట్లయింది కరుణకి. ఆమె పిచ్చిదానిలా రెండు క్షణాలు అక్కడే వుండి ఆ తరువాత నెమ్మదిగా బయటికి వచ్చేసింది. తన గురించి డగ్లాస్‌కి ఏంతెలుసు?

లేని కుటుంబంలోంచి పొట్ట చేత పట్టుకుని వచ్చిన సామాన్య గృహస్థురాలనుకుని వుంటాడు. భగవంతుడు యింత అన్యాయం చేస్తాడా? అతను ఆడిన ఒక్కమాట తల వొంపులు తీసుకువచ్చినట్లయింది. కరుణకి దుఃఖం ముంచుకు వచ్చింది.

వివేకం ఒక్కోసారి మనిషి అసహనాన్నీ, కోపాన్నీ దిగమింగించేస్తుంది. కరుణ బాగా ఆలోచించిన మీదట డాక్టర్ తనని మాట అన్నందుకు బాధ పడడం మానేసింది.

డాక్టర్ ప్రతి చర్యా ఆమె గమనిస్తూనే వుంది. అతను ఒంటరిగా అయినా గంటల తరబడి చదరంగం ఆడతాడు. అప్పుడప్పుడు వేటకి వెడతాడు. అతను ఏ కొద్ది సమయం దొరికినా పూల మొక్కల దగ్గర గంటల్ని గడిపేస్తాడు. ఎర్రని గులాబీలు పెరిగి పెద్దవి అయే వరకూ వాటి సంరక్షణ భారం అంతా మీద వేసుకుంటాడు.

కరుణ డాలీనిపిలిచి మొక్కలకి కుదుళ్ళు చేయమని చెప్పింది. డాలీ నవ్వి 'గణేశ్ చూస్తాడు మిస్' అంది.

కరుణ ఆ పిల్లని దగ్గరకి తీసుకుని "నువ్వు నామాట వినవా డాలీ" అని అడిగింది.

'వింటాను మిస్' డాలీ బుద్ధిగా తలూపింది.

'ఈ ఎర్ర గులాబీలను నువ్వే చూసుకోవాలి. ఈ రెండు చెట్లనీ అంట్లు తొక్కించి కుండీలలో పెట్టిస్తాను.'

'అలాగే.'

"నువ్వు రేపట్నుంచి నాతో చెస్ ఆడాలి."

'ఓ, ష్యూర్' డాలీకి ఎగిరి గంతువేయాలనిపించింది.

*　　*　　*

రోజులుగడుస్తూంటే డాలీ చదరంగంలో కరుణని మించిపోయింది. సుధాకర్ మధ్యలో ఓసారి వూరువెళ్లి రెండు నెలల తరువాత యిప్పుడు వచ్చాడు. దర్శన్‌కి యిప్పుడు కులాసాగా వుంది. సుధాకర్ని ఆమె గుర్తుపట్టలేదు. వింతోమంది వచ్చివెళ్లే డాక్టర్ భార్గవ యింట్లో ఏ ప్రత్యేకతా లేని సుధాకర్ని గుర్తుపెట్టుకోవలసిన అవసరం దర్శన్‌కి లేదు.

గులాబీలు ఎర్రగా ముద్దుగా తయారయాయి. రెండు పూలు తీసుకువెళ్లి తండ్రి టేబిల్ మీద పెట్టి బయటికి వచ్చేసింది డాలీ.

రోజా యిక్కడ పెడితే పూలు తను పెట్టేవాడు. కానీ యీరోజు ఎవరు పెట్టారు? ఈ మధ్య అతను రకరకాల విమర్శలు వింటున్నాడు. యింట్లో వున్న కరుణకీ తనకీ లేనిపోని సంబంధాలు అంటగట్టి గాలి దుమారంలా లేవదీస్తున్నారు.

ఎక్కడికి వెళ్ళినా 'పెళ్లి ఎప్పుడు?' అని అడిగేవారే.

ఇన్నేళ్ళు గడిచిపోయినా ఎవరికీ అడిగే

సంగీతం

సప్త స్వరముల సంగీతం
ఆలాపన యే ఆనందం

బ్రతుకు బాటలో
కష్ట సుఖాలు
ఆలపించు పాటలో
ఆనంద సంద్రాలు
కోకిల గొంతులో
తారాడు నాదాలు....
హృదయ వీణపై పలుకు
నవరస రాగాలు
కన్నియ వేయించు క్రీగంట
మన్మథ బాణాలు
మనసుమోగించు ఎనలేని
మధుర రాగాలు
కవులు సృజించు
కమ్మని గీతాలు
చెవి సోకగనే నయన మా
ఆనంద సాగర తీరాల

— శ్రీ దే వి

దమ్ములు లేకపోయాయి. ఇప్పుడు కనిపించిన ప్రతివాడూ నిలదీసి అడిగేయడమే కరుణని పంపించేస్తే అనిపించింది. అంతలోనే ఏమూలో మానవత్వం అతన్ని 'అన్యాయం కదూ' అని ఆపుజేస్తోంది.

తర్జన భర్జన జరుగుతోంది డాక్టర్ మనసులో. అతను కుర్చీలో కూర్చుని టేబిల్ మీద వున్న ఫ్లవర్‌వాజ్ చూస్తున్నాడు. ఆ పువ్వు మరీ ఎర్రగా అతని హృదయానికి హత్తుకు పోయేలా కనిపిస్తోంది.

"ఓ ఆట ఆడదాం డాడీ," డాలీ విన్నవించుకోవంగా అంది. తల తిప్పి అదిరిపడ్డాడు డాక్టర్. డాలీ చాలా ఎదిగి పోయింది. నదురూ బెదురూ లేకుండా చెస్ బోర్డ్ కాయిన్స్ తీసుకు వచ్చింది. డాక్టర్ కను బొమ్మలు కొన్ని క్షణాలు ఆశ్చర్యంతో కొన్ని క్షణాలు ఆనందంతో మెరుస్తున్నాయి. ఎదురుగా నిలుచున్న బొమ్మ తన అనురాగాలపంట. కాని.. కాని అతని మనసు సంఘర్షణకి తట్టుకోలేక పోతోంది. పుట్టింది మొదలు యిన్నేళ్ళల్లో ఒక్కనాడూ కూడా ఆ పిల్లను దగ్గరకి తీసుకున్నది లేదు. వున్నట్టుండి యిప్పుడు ఆ పిల్లను తేరపారి చూడాలన్నా భయంగా వుంది. ఏ ఆకర్షణ తనని కట్టిపడేస్తోందో అర్థం కావడం లేదు అతనికి.

తన రక్తం పంచుకుని పుట్టిన మమతల ప్రవాహం అతన్ని కూడా తోసేస్తోందన్న సంగతి తెలియడం లేదు అపరిచిత వ్యక్తిని చూసినట్లు చూస్తున్నాడు.

'రండి డాడీ' డాలీ అతని చెయిని అందుకుంది.

డాక్టర్ శక్తులన్నీ కోల్పోయినట్లు, ఏనాటి ఆధారంగానో వడిచే పక్షవాతపు రోగి మాదిరి ఆపిల్ల చేతలకి కట్టుబడిపోయాడు.

డాక్టర్ని బల్లకి ఎదురుగా కూర్చోబెట్టి తను మరోవైపు కూర్చుంది డాలీ. మొదటి రెండు ఎత్తులు చాలా జాగ్రత్తగా ఆడాడు డాక్టర్. కాని చివరిలో ఓటమి తప్పలేదు అతనికి.

డాలీ ఆట చాలా తెలివిగా ఆడుతోంది. ఆ పిల్ల కేవలం గుర్రాలమీద ఆధారపడింది అని తెలుసుకున్నాక డాక్టర్‌కి గర్వం అనిపించింది. మూడవ ఎత్తు వేయకుండానే 'యింక చాలు' అని తన గదిలోకి వెళ్ళి పోయాడు.

డాలీ తనలో తనే నవ్వుకుంది. తండ్రి ఎదుట యింత ధైర్యం వస్తుందని ఆ పిల్ల ఎప్పుడూ అనుకోలేదు. గుర్రాలమీద ఆధారంగా ఆడే ఆట కరుణే నేర్పించింది. తండ్రిని ఓడించాలనే 'థ్రిల్' ఆ పిల్ల మనసుని సంతోషంతో గిలిగింత పరుస్తోంది.

కరుణ భోజనానికి పిలవగానే వెళ్ళిపోయింది.

(ఇంకా వుంది)

పాపం! మూర్తి



ఎ.ఆర్.రావ్

"మీరు చాలా మారిపోయ్యారండీ! మన పెళ్ళయిన కొత్తలో రాసుమ్మిరో అన్నా రోజూ సాయంత్రం బైటికి లాక్కుపోయేవారు. అలాంటిది ఇప్పుడు నేను మిమ్మల్ని లాక్కురావాల్సొస్తోంది. బొత్తిగా ఇలా తయారయారేమిటండీ!" అంది మిసెస్ మూర్తి ఎగ్జిబిషన్‌లో కడుగు పెడ్తూనే ఏదో లోకంలో కడుగుపెడ్తూన్నట్టు మొహం పెట్టి.

"అది అప్పటి సర్దా..." నవ్వాడు మూర్తి.

ఆ సర్దా, హుషారు, హడావుడి— అప్పటి రోజులు అతని కళ్ళలో మెదిలాయ్.

'నిజమే! తనకు తెలీకుండానే తన ధోరణిలో మార్పు వచ్చేస్తోంది.''

"ఏమిటాలోచిస్తున్నారు నడవండి."

"ఆ! ఏం లేదు. నువ్వు డైలాగ్సు అంటూంటేనూ..."

"సర్లెండి! మొదటి క్రొత్తింది వ్యవహారం..." మూతి మూడు భంగిమల్లోకి మార్చి వాలుగడుగులేసింది.

వెనకాలే నడుస్తూ చుట్టూ దృష్టి సారించాడు మూర్తి.

ఎగ్జిబిషన్ వాతావరణం అతని దృష్టి నాకర్షించింది.

"అప్పుడప్పుడిలా జనంలోకి రావాలి! ఏమిటింత రష్‌గా వుంది? ఓహో! ఇవ్వాళాది వారం గదూ! ఒకర్ని నొకళు రాసుకుంటూ, తోసుకుంటూ పోతున్నారు జనం హడావుడి పడిపోతున్నారు ఊరికే వింత మనుషులు, కొత్త కొత్త రంగులు. లేని హంగులు తెచ్చిపెట్టుకొని గూడా తరలి వచ్చారు. రకరకాల ఫేషన్సు—అదో ఫేషన్ పెరేడ్‌లా వుంది.

ఫేషన్సు వేసిన వెర్రి తలల్ని జనం ప్రదర్శిస్తూంటే ఎగ్జిబిషన్ వాళ్ళు వాళ్ళకి తోచినవి ప్రదర్శిస్తున్నారు— రెండూ ఎగ్జిబిషన్సే; సరిగా చూస్తే... అందుకే బావుంది. ... చూడ ముచ్చటగా వుంది. ఒక పాయింట్ దగ్గరాగి తలెత్తి పరికించి చూస్తే భలేగా వుంది! సినిమాలో రాక్షసుడు అర్జంటుగా నిర్మించిన మాయానగర్‌లా వుంది. ఎన్ని లైట్లు? పట్టపగలల్లే వుంది.


ఇప్పుడర్థమైంది మూర్తికి దేశంలో విద్యుచ్ఛక్తి ఎక్కడ వృధా అవుతోందో!

"ఆగి పోయారేం! నడవండి" అంది మిసెస్ మూర్తి.

"పద, పద."

ఎడంచేతి వైపున అన్నీ వరసగా బట్టల కొట్లు— రకరకాల బట్టలు కడితే ఎలా వుండేదీ, విప్పితే ఎలా ఉండేదీ, మడతపెడ్తే ఎలా వుండేదీ చెప్తున్నాయి షోకేసులు.

కుడిచేతి వైపున పిల్లల్ని కనవద్దని ప్రభుత్వం వారి వలిపోలు, హెచ్చరికలు. క్యాన్సరు, కుష్ఠువ్యాధులు ఎలా


LAVANYA PICTURES
లావణ్య పిక్చర్స్
ముగ్గురు మూర్ఖరాళ్ళు
DIRECTOR
మహేష్
సంగీతం: చక్రవర్తి
VIJAYA
విజయ

పాపం! మూర్తి

వచ్చేదీ తెలుపుతూన్న చిత్ర పటాలు. అవే కాక అంగవైకల్యం, సుఖవ్యాధులు– ఈ రకమైన శిబిరాలు.

"ఇక్కడ గూడా ఇవేనా! భగవంతుడా! కాస్సేపయినా వాటిర్ని మర్చిపోనివ్వరన్న మాట!"

వాటి పక్క– దగ్గు, పడిశం, గొంతు నొప్పి, వంటి నొప్పులు, తలనొప్పి 'వచ్చినా వర్లేదు మేం వున్నాం'– అని భరోసా ఇచ్చే మందుల కంపెనీలవారి దుకాణాలు...

"సారీ!" అని ఫెళ్ళున ఢీకొట్టి, హడావుడిగా కళ్ళింత చేసుకుని తప్పిపోయిన తన ప్రియుణ్ణిగామోసు వెతుక్కుంటూ వెళ్ళిపోయిందో పొదుపుగా బట్టలు కట్టుకొన్న యువతి!

భుజం చేత్తో రాసుగున్నాడు మూర్తి– అప్రయత్నంగా అతనికి నవ్వొచ్చింది– ఎందుకోకాదు, వెళ్ళినామె ఆదుర్దా చూసి!

"ఏమండీ! ఆ చీర చూశారా! ఎంత బావుందో!" అంది ఓ కొట్టు దగ్గర తక్కున ఆగిపోయి మిసెస్ మూర్తి.

"భగవాన్! తనేదైతే జరక్కూడదను కుంటున్నాడో అదే జరిగింది. ఇప్పుడెలాగ?" నెలాఖరు నెత్తిమీద మొట్టింది.

"ఏ చీర?" సంభాళించుకుని నెమ్మదిగా అడిగాడు.

"అదండీ! హేంగ్ చేసిన వాటిలో... తెల్లదానిమీద మల్లె మొగ్గలు... వల్లె బార్డరు... ఆ చీర... ఎప్పాళ్ళబట్టో చూస్తున్నాను అలాంటి చీరకోసం..." అంది మిసెస్ మూర్తి కళ్ళు చేపల్లా గుంతులేయించి.

ఆ చీరలో అంత ప్రత్యేకతేమి కన్పించ్లేదు మూర్తికి. 'మామూలుగా ప్రతి షాపులోనూ కనపడే చీరలాంటిదే... ఆవిడగారు అంతగా సర్దాపడుతున్నప్పుడు కొనకపోతే తప్పు క్షమించదు. కొంటే పర్సు క్షమించదు. ఈ నెల్లో అనుకోని అవాంతరాలు వచ్చి పడ్డాయ్. నాన్న రాస్తే యింటికి కొంత పంపాల్సొచ్చింది. ఇంకా పది రోజులు గడవాలి. ఏం రోజులో యివి! ఇద్దరూ సంపాయిస్తున్నా డబ్బు ఆవిరైపోతోంది.'

"ఇప్పుడు కాదు. తర్వాత చూద్దాంలే.. పదు..." అన్నాడు.

అతని గొంతులో భావం ఆమెకు అవగతమైంది: ఇంకేం మాట్లాడలేదు. అప్పటిదాకా ఆమె కళ్ళలో తొణికిసలాడిన ఉత్సాహం మరి కన్పడలేదు. తల దించుకుని మెల్లిగా మూర్తిని అనుసరించింది.

ఆ విషయం గ్రహించకపోలేదు మూర్తి. కాని ఏం చేస్తాడు? గ్రహించనట్టే ఊరుకున్నాడు.

"హల్లో! మిస్టర్ మూర్తి!" వాళ్ళాఫీసులో పనిచేసే ఆంజనేయులు అంగదుడ్లా వచ్చి చెయ్యందుకున్నాడు.

"ఏమిటి పతీసమేతంగానా!"

"ఏలా అనుకున్నావేమిటి?" 'అయన వాళ్ళావిడతో తప్ప బైటికి రాడు.'

"ఇ హి..." పకపకిలించాడు ఆంజనేయులు.

"ఈయన ఆంజనేయులుగారని మా ఆఫీసులో" పరిచయం చేశాడు భార్యకి.

"నమస్కారమండీ."

"నమస్తే..."

ఏదో ఆలోచిస్తూ క్రిందకు చూసిన మూర్తి కళ్ళు చురుగ్గా పనిచేశాయ్! అతని దృష్టి ఏదో ఆకర్షించింది. నేల మీద మెరుస్తూ. స్ప్రింగులా వొంగుని దాన్ని తీసి జేబులో వేసుకున్నాడు. హడావుడిగా చుట్టూ చూశాడు. 'ఎవరూ తన్ని గమనించలేదు. హమ్మయ్య! ఎవరూ చూడ్లేదు.'

ఏమిటన్నట్టు చూశాడు ఆంజనేయులు.

"నడవండి అలా వెళ్దాం. ఎందుకీ నుంచోడం..." ఆంజనేయులు భుజంమీద చెయ్యేసి నడక సాగించాడు మూర్తి.

'వీడు తన్ని గమనించాడా! వీడి మొహం వీడో మాలోకం. వీడిలో అంత చురుకు పాలుంటే ఈపాటికి ప్రమోషనే వచ్చును.'

చటుక్కున భార్యకేసి తిరిగాడు మూర్తి. 'ఏమిటండీ' అన్నట్టు చూసింది ఆమె.

"అలా వెళ్ళి కాఫీ తాగుదామా!"

"ఊ"

"రావోయ్ ఆంజనేయులూ!"

"నే ఇప్పుడే తాగాను. మీరు వెళ్ళిరండి. నా కర్ణంటు పనుంది వస్తాను." అంటూ సెలవుతీసుకుని వెళ్ళిపోయాడు ఆంజనేయులు.

మూర్తి దంపతులు కాఫీ హోటల్లోకి దారి తీశారు.

'మూర్తికి చాల ఉత్సాహంగా వుంది. ఇందాక తనకు దొరికిన వస్తువు పదే పదే

శ ముందు మెరిసింది ఓ ఇలాంటి మంగళ సూత్రంతో ఓ బిళ్ళ! ఎవరో అమాయకురాలు, అజాగ్రత్తగా పారేసుకుంది. ఇన్ని వందల, వేలమందిలో ఎవరని తను వెతికి పట్టుకోగల్డు. అంచేత దీంట్లో తనతప్పేం లేదు. తనకంట బడ్డదీ, తనకు దొరికిందీ తను తీసుకున్నాడు.'

"ఏంకావాలి ?" దేవుడ్లా ప్రత్యక్షమైయాడు సర్వరు.

సీటులో వెనక్కి జార్నాపడి, జేబులో తనకు దొరికిన వస్తువు మీద బలంగా చెయ్యి అని, దర్జాగా స్వీటు, హాటు, కాపీ ఆర్డరు చేసాడు మూర్తి.

'అసలు తనకు దొరికింది బంగారు వస్తువేనా! ఈమధ్య గోల్డు కంటే గోల్డు కవరింగు వస్తువు లెక్కువైపోయాయి గద! కాదు కాదు, ఈ దేశం ఎంత దరిద్రగొడ్డు దేశమైనప్పటికీ, మంగళసూత్రాలు గూడా గిల్టువి ధరించేంత దరిద్రం రాలేదు. అంచేత ఏం సందేహం లేదు. తనకు దొరికింది అసలు సిసలైన బంగారమే. మలాగ్గా అరకాసు పైచిలుకుంటుంది. అంటే తేలిగ్గా రెండువందలు. అంటే ఈ నెల్లో ఖర్చెక్కువైనా రెండువందలు లాభమే. బావేవుంది. ఏమిటోయ్‌మూర్తి! లేటుగా వచ్చినా నక్కని తొక్కొచ్చావ్ ?' అప్రయత్నంగా మూర్తి పెదవుల మీద చిరునవ్వు చోటు చేసుకుంది.

"ఏమిటాలోచిస్తున్నారు ? కాఫీ తీసుకోండి." అంది మిసెస్ మూర్తి.

కాఫీలు పూర్తిచేసి బిల్ చెల్లించి బైటపడ్డారిద్దరూ...

"ఏం...ఆ చీర తీసుకుందామంటావా? అంతగా నచ్చిందా! అయితేపదు."అన్నాడు మూర్తి భార్యతో.

చిత్రంగా చూసింది మిసెస్ మూర్తి 'ఇందాకనేగా వద్దన్నారు; మళ్ళి ఇలాఅంటారేమిట'న్నట్టు.

ఆమె మొహం చూస్తే నవ్వొచ్చింది మూర్తికి. భార్య మొహంలో క్వశ్చన్ మార్కు అలాగే వుంచాలనుకున్నాడు. మౌనంగా ఇందాకటి బట్టలకొట్టువేపు దారి తీశాడు.

ఎదురుగా ఓ షాపులో ఫలానా కంపెనీ వారి బ్లేడ్లు ఎన్ని షేవ్‌లు వస్తాయో వివరిస్తున్నారు అందమైన అతివలు. అటో

అడుగేసి రెండు పాకెట్లు కొన్నాడు మూర్తి.

మరో పదడుగులేసి ఇందాకటి బట్టల షాపులో జొరబడ్డాడు. "ఆ చీర.. అదికాదు ... ప్రక్కది ... పాక్‌చెయ్యండి" అన్నాడు హడావుడిగా.

"ఎంత ?"

"96-95 పై."

'ఏడిసినట్టుంది. తొంభై ఏడవేడవచ్చుగా !'

మౌనంగా బిల్ చెల్లించి పాకెట్ చేతిలోకి తీసుకుని గర్వంగా భార్య చేతిలో వుంచాడు.

చిరునవ్వు నవ్వింది మిసెస్ మూర్తి.

'హమ్మయ్య!' తేలిగ్గా నిట్టూర్చాడు. ఓ వందపెట్టి చీరకొన్నా తనకు వచ్చిన నష్టమేమీలేదు. ఇంకా వందలాభమేగాని.'

"పదు పదు, వెళిపోదామా ఇంటికి."

వాచీ చూసుకున్నాడు తొమ్మిది దాటింది.

ఆమెకు తన మాటలు వినపడ్డంలేదు. ఆమెదృష్టి ఎటోవుంది.

"ఏమండీ! జైంట్‌వీల్ ఎక్కుదామా!" స్కూలుపిల్ల ఐస్‌క్రీంఅడిగినట్టు అడిగింది.

"ఏమిటె మనమా! చాల్లే! మరీ చిన్నపిల్లవైపోతున్నావ్. పదు"

"అది కాదండీ! అందరూ చిన్నపిల్లలే ఎక్కుతారేమిటి చూడండి ఎంతమంది పెద్దవాళ్లు ఎక్కారో."

ఎదురుగా దృష్టి సారించాడు మూర్తి. నిజమే అక్కడున్నది అందరూ జంటలు, కొత్త కొత్త జంటలు, లోకంలో సర్దాలన్నీ కాగడావేసి వెతకి పట్టుకుని తీర్చేసుకోవాలనే ఆరాటంలో వున్న జంటలు — ఊహాల ఉయ్యాలలుతప్ప తనూ ఎప్పుడూ ఎక్కలేదు. ఓమాటు ఎక్కితే పోలే! ఇప్పుడు ఈ ఒక్క కోరిక తీర్చకపోతే, ఈవిడగారుషష్ఠిపూర్తిదాకా సాధిస్తూనే వుంటుంది. మెల్లిగా జైంట్ వీల్‌కేసి దారి తీశాడు మూర్తి.


అప్పటి దాకా తిరిగిన జైంట్‌వీల్ కీచు కీచుమని శబ్దం చేస్తూ ఆగింది. గాలిలో ఊయల లూగిన జంటలన్ని నవ్వుకుంటూ వాస్తవం నేలమీదకు దిగుతున్నారు. ఒక్కొక్కరే మళ్ళీ ఎక్కుతున్నారు. మూర్తి దంపతులు గూడా ఎక్కి ఓ తొట్టిలో కూర్చున్నారు ఒక్కొక్కరే ఎక్కుతూంటే నెమ్మదిగా వాళ్ళెక్కిన తొట్టి పైకి పోయింది. క్రిందకు చూశాడు మూర్తి. అంత ఎత్తు నుండి క్రిందకు చూస్తుంటే అదోలా వుంది. ఎగ్జిబిషన్‌లో దీపాలన్నీ విరబూసిన పువ్వుల్లా వ్రేలాడుతున్నాయ్. నీలాకాశంలో తారకల మధ్య చంద్రుడు చేరువైనట్టు కన్పిస్తున్నాడు.

చక్రం తిరగడం మొదలెట్టింది.

రయ్‌మని క్రిందకు వచ్చారు.

'చక్రం పైకి వెల్తూంటే పర్వేదుగాని క్రిందకు దిగుతూంటే అగాధమైన లోయలోకి పడిపోతూన్నట్టుంది. గుండెకాయ జారిపోతూన్నట్టుంది. చక్రం కిందకు దిక్కుండా వుంటే బాగుండ్ను. కాని దిక్కుండా ఎలా వుంటుంది. ఎలా పైకి వెళ్ళిందో అలాగే దిగుతుంది. ఎంత ఎత్తు పైకి వెళ్ళిందో అంత లోతుకే క్రిందకు దిగుతుంది. అది చక్రం కాబట్టి! అది దాని ధర్మం. 'జీవితంలాగే జైంట్‌వీల్‌కి కొన్ని ధర్మాలున్నాయేమో మూర్తి!' మూర్తి ఎదర రాడ్‌ని గట్టిగా పట్టుకుని కూర్చున్నాడు. మిసెస్ మూర్తి భయంతో మరీ చేరువైపోయింది.

'ఇంకెంత ఓ నిమిషం ఓపికపడితే చక్రం ఆగిపోతుంది.'



వారఫలం

మహేష్

12–1–1979 శుక్రవారంమొదలు
18–1–1979 గురువారం వరకు

మేషం :– వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృషభం :–రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

మిధునం :– మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు

కర్కాటకం :– ఫలితంలేని శ్రమ కలుగుతుంది మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వ్యతిరేకమైన వార్తలను వింటారు.

సింహం :– వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ కాబూకు వస్తువులు కొనవచ్చును చికాకులు ఏర్పడతాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :–అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

తుల :–నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం :–సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు:–భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారంమధ్యలో చికాకులుయేర్పడతాయి. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

మకరం :–మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. ప్రయాణాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవ కార్యాలు నెరవేరతాయి.

కుంభం :–ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలకు గురికాగలరు. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

మీనం :–మీ మంచి తనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు–బంధుమిత్రులను కలుసుకొంటారు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

పాపం! మూర్తి

ఒకటి... రెండు... మూడు.

వ్యక్షం మెల్లగా ఆగింది.

ఒక్కొక్కరే దిగుతున్నారు. మూర్తి దంపతులు గూడా నేలమీద కాలు మోపారు.

''నడు. నడు.''

''అబ్బా! చాల భయమేసిందండీ!'' అంది మిసెస్ మూర్తి.

''మరెందుకెక్కావ్?''

''చాల్లెండి అదో థ్రిల్'' అంటూ నడవటా నాలుగడుగులేసిన మిసెస్ మూర్తి ఆగిపోయింది.

''ఏమండీ!'' అంది మాటలో పడిపోతూన్నట్టు గగ్గోలుగా!

''ఏమిటి? ఏమైంది?''

''మంగళసూత్రాలు జారిపోయాయండీ! ఇప్పుడే తాడు గూడా జారి పోతూంటే చూసుకున్నాను.''

''ఏమిటి? మంగళసూత్రాలు నీవి పడిపోయాయా!''

'బాప్‌రే! ఇందాక తనకు దొరికింది తన భార్య మంగళసూత్రమే నన్నమాట! ఒకటి తనకు దొరికింది మరి రెండోది? ఇంకెక్కడుంటుంది. ఇది తనకు దొరికే గంటవుతోంది. ఈపాటికి ఎవరికో దొరికే వుంటుంది.'

'తనిందాకట్నుంచీ ఎన్ని ఊహించాడు? ఎన్ని అంచనాలు వేశాడు? భార్యని ఎంత సస్పెన్సులో పెడ్దాం అనుకున్నాడు. ఎంత దురదృష్టం? ఎంత నష్టం?... తనెంత లాభం అనుకున్నాడో అంతనష్టం. అన్నిటికంటే గొప్ప అదృష్టం మూడు కాసుల బరువున్న సూత్రాల తాడు పోలేదు. అదే నయం.'

'అసలిది తన పొరబాటే! తనకు మంగళసూత్రం దొరకగానే, నిజాయితీగా బాధ్యతాయుతమైన పౌరుడిగా, ఆ విషయం తను ఎగ్జిబిషన్ నిర్వాహకులకు చెప్పి, మైక్‌లో ఎనౌన్సు చేయించే ప్రయత్నం చేసి వుంటే, తన భార్యగూడా మంగళసూత్రాలు తడుముకొని, తన మంగళ సూత్రాలు పోయాయని తెల్సుకునే అవకాశం వుండేది.'

'మైక్‌లో ఎనౌన్సు చేయిస్తే ఒకవేళ రెండో మంగళసూత్రం ఎవరికైనా దొరికినా తెచ్చిఇచ్చి వుండేవారేమో! తనా ప్రయత్నమేమీ చేయలేదు. దొరికింది గప్‌చిప్‌గా దాచేద్దామనీ, భార్యను సస్పెన్సులో పెట్టి ఇంటి కెళ్ళాక చెప్దామనీ పెద్ద ఆలోచన చేశాడు. 'చివరకు అదేనన్ను సస్పెన్సులో పెట్టి కొసమెరుపు మెరిపించింది–'

''ఏమిటాలోచిస్తున్నారు? పోలీసు రిపోర్టిద్దాం నడవండి'' అంది మిసెస్ మూర్తి.

బ్రూ-కమ్మని రుచికి, సువాసనకి మొదటి రకము

దక్షిణ భారత దేశంలోని కాఫీ అభిమానులను అడగండి. మీ పొరుగు వారినీ అడగండి.



సుశీలా రవీంద్రనాద్, ఇల్లాలు. మా కుటుంబం బ్రూ కు అలవాటుపడింది. అందుకే గాక నా బడ్జెట్ కు కూడా సహకరిస్తుంది



విజయ కుమార్ రావు, క్రికెట్ ఆటగాడు. గ్రౌండు కాఫీ సువాసనను మరేదీ ఎదిరించ లేదు, అందుకే బ్రూను కోరుకుంటాను.



శ్రీ మరియు శ్రీమతి హరిశంకర్, నూతన దంపతులు. మేము ఇష్టపడేది సారమైన కాఫీ అయితేనే — బ్రూ అనుకూలమైనది కూడా.



శ్రీ. కృష్ణమూర్తి, ప్రిన్సిపాల్. దబరాలో పొగలుకక్కే రుచికరమైన, సారవంతమైన కాఫీనే ఇష్టపడతాను.



బ్రూ—దాని వెల ఎంతో ఆకర్షణీయమైనది
ఏ కాఫీ అభిమానిని అయినా అడగండి

శీల, కృష్ణ వెళ్ళిపోయారు. తను కృష్ణకి శీలకి క్షమాపణలు చెప్పుకొన్నాడుకాని శీల కనీసం పార్వతికైనా చెప్పకుండా వెళ్ళిపోయిందని శంకరరావు బాధపడ్డాడు. భారత స్త్రీ తను పతివ్రత అన్న బిరుదు వదులుకోవాల్సివచ్చిన పరిస్థితుల్లో, ఎంత చిత్రంగా అయినా నటించి ఆ బిరుదుని నిలుపుకొంటుంది.

పార్వతి డ్రాయింగ్ రూమ్‌లో సోఫా కమ్ బెడ్‌లో పడుకొని ఏడవటం మొదలుపెట్టింది. శంకరరావు కప్పులు తీసుకువెళ్లి సింకులో పడేసి, కొత్తగా మళ్ళీ కాఫీచేసి తీసుకువచ్చి తను తాగుతూ పార్వతిని బుజ్జగించి తాగించాడు.

"నన్ను క్షమించు పార్వతి నేను బలహీనుడిని నా పరువు నేను తీసుకోవడమేకాకుండా నీకు విపరీతమైన బాధ కలిగించాను."

'మీకు తెలియదండి. శీల కొట్టిన దెబ్బ నా స్త్రీత్వం మీద నేను భార్యగా మిమ్మల్ని సుఖపెట్టలేకపోతున్నానని, సరిగా సుఖపెట్టమని బుద్ధులుచెప్పి వెళ్లింది"

"ఆమాట నేను శీలతో అనలేదు పార్వతీ! నువ్వు నమ్మినా నమ్మకపోయినా"

"కాని ఆ మాట అనగలిగే ధైర్యం శీల కిచ్చారు దీని మొగుడు నా వెంట కుక్కలా పడ్డాడు అంటే ఇది ఆడదై వుండదు అన్న భావం శీల మాటల్లో వుండి నన్ను ముల్లులాగా బాధపెడ్తోంది. నేనివ్వని సుఖం శీల ఇస్తోందను కొన్నారా? తను, అందం పోతుందని మొగుడినే వారానికోసారి తప్ప దగ్గరకి రానీదు!"

"పార్వతీ! నువ్విలా మాట్లాడితే నేనేం చెప్పను!"

"నేను మీకేం లోటుచేసాను. వంట్లో బాగా వున్నా లేకపోయినా మీరు నన్ను కోరుకొంటే ఎప్పుడైనా వద్దన్నానా! మీరు నామీద చెయ్యి వెయ్యకపోతే గిలగిలలాడిపోయానేకాని మీమీద ప్రేమ నాకెప్పుడూ గోరంతకూడా తగ్గలేదే! మీరేదైనా తింటానంటే ఎంత పనున్నా అది వండిపెడ్తానే కాని, చెయ్యలేను అనను కదా! శీల మూడ్రోజులకోసారి వంట చేస్తుందండీ! ఏం చూశారా శీలలో" పార్వతి ఆక్రోశించసాగింది

"నేను ఏమీ చెప్పలేను పార్వతి. నా బుద్ధి గడ్డి తిని యిదంతా జరిగింది. పరాయి దేశంలో కొత్త పరిస్థితుల్లో కొత్త అవకాశాల్లో పాత



(గత సంచిక తరువాయి)

మనిషిగా వుండకుండా కొత్త మనిషిగా మారాను నువ్వు కూడా మారావని అనుకొన్నాను."

"ఎల్లా అనుకొన్నారండి. నాలో మీకేం దోషం కనిపించింది?"

"నాలో దోషం వున్నప్పుడు నీలో దోషాలు వెతకను నన్ను నేను మార్చుకొనే ప్రయత్నం చేస్తాను. నాకు యింకో అవకాశం ఇయ్యి." శంకరరావు పార్వతిని బతిమాలాడు.

బాబు లేవటంతో పార్వతి దుఃఖాన్ని దిగమింగుకొని పనిలో పడింది

ఆరాత్రి "మీకేదైన సుఖం తక్కువైతే అడగండి. అంతేగాని మరో శీలింటికి వెళ్లకండి" అంది పార్వతి శంకరరావు సిగ్గుతో తల వంచుకొన్నాడు

ఆవారంలో లక్ష్మి దగ్గర పార్వతి తన గోడు చెప్పుకొని ఏడ్చిందని శంకరరావుకి తెల్సి స్లీపింగ్ పిల్స్ మింగాడు రంగస్వామి పార్వతిని మందలించాడు "నిజానికి శంకరరావుగారు ఆత్మహత్య చేసుకోవాల్సినంత పాపం ఏం చెయ్యలేదు ఆయన్ని అందరిముందర చులకన చెయ్యకండి శీల గురించి మిమ్మల్ని నేను హెచ్చరించి వుండాల్సింది" అని

పార్వతి ఎన్ని చెప్పినా ఆ షాకు నించి తేరుకోలేదు. మూలపడిన దేవుళ్లకి పూజలు మొదలుపెట్టింది శనివారాలు ఉపవాసాలు మొదలుపెట్టింది. ఇవన్నీ చేస్తున్నా ఏదో ఒకదానికి శంకరరావుతో పేచీ పెట్టుకొని శంకరరావుకి పిచ్చెక్కించేది తను చేసిన తప్పుకి ఈ శిక్ష అనుభవించాల్సిందే అనుకొన్నాడు శంకరరావు

పార్వతి శంకరరావు విడాకులు తీసుకొంటే మనశ్శాంతి వుంటుందేమో అనుకొన్నారు. కాని యిద్దరిలో ఎవరూ బాబును వదిలి వుండలేరు. సర్దుకొని సంసారం చెయ్యక తప్పదన్న నిర్ణయానికి వచ్చారు

14

పార్వతికి శంకరరావుకి మధ్య కీచులాటలు అప్పుడప్పుడు వస్తున్నాయి. "నేను మీరు చేసిన వెధవపను లెన్నింటికో సర్దుకుపోయినా, మీరు మాత్రం కూరలో ఉప్పు ఎక్కువైనా సర్దుకోరు" లాంటి మాటలనడం మొదలుపెట్టింది ఒకసారి "మీరు యింక శీలాకే కాదు మరే ఆడవాళ్లని ఆడపిల్లలని కారులో ఎక్కించుకోకండి ఎక్కించు కొన్నా ముందు సీట్లో కూర్చోబెట్టుకోకండి" అంది.

"నువ్వు కూడా మీ హెడ్‌మాస్టరు కార్లో రాకు వచ్చినా ముందు సీట్లో కూర్చోకు" అన్నాడు శంకరరావు.

"నేనే వెధవపని చెయ్యలేదు"

"ఇంకముందు చెయ్యకుండాను."

"అందరు శీలాలాగా మీలాగా వుండరు."

"ఏమో! నేను కూడా ఏడాది క్రితం వున్నట్టు ఆర్నెల్ల క్రితం లేను అప్పుడున్నట్టు ఇప్పుడు లేను. మనుషులు మార్తారు!"

"నేను నడిచిరావాలనా మీ కోరిక!"

"టాక్సీలో రా! వీలైనంతవరకు నేను వస్తాను మీ స్కూలుకి."

"నాకు డ్రైవింగ్ వస్తే నేనే మిమ్మల్ని కార్లో దింపి కారు తీసుకువెళ్దును"

"నేర్చుకో."

"నేర్చుకొంటాను."

ఆరోజు నుంచి పార్వతి డ్రైవింగ్ స్కూళ్ల గురించి ఇన్‌ఫర్‌మేషన్ సంపాదించి, మగ టీచర్ కాకుండా ఆడ టీచర్ వున్న స్కూల్లో జేరింది మగ టీచరైతే అనవసరమైన గొడవలు వస్తాయని

ఫిబ్రవరిలో స్కూళ్ళు తెరిచేసరికి పార్వతికి లైసెన్సు వచ్చింది.

పార్వతి శంకరరావుని యూనీలో దింపి బాబును బేబీసిట్టర్ దగ్గర దింపి స్కూలుకు వెళ్తోంది శంకరరావు పి హెచ్. డి వర్క్ అయిపోవచ్చింది. అందుకని పార్వతి ఏ ఏడింటికో వచ్చి ఎక్కించుకొనేవరకు డిపార్ట్‌మెంట్‌లో కూర్చుని పని చేసుకొనేవాడు మే వచ్చేసరికి శంకరరావు థీసిస్ సబ్మిట్ చేయాలన్న ప్రయత్నంలో వున్నాడు

శంకరరావుకి, పార్వతికి మతాల గురించి దేవుడి గురించి చాలా వాదనలయ్యేవి. పార్వతి "మన సంసారం ఇల్లా ఏడ్చిందంటే కారణం మనం దేవుడిని నిర్లక్ష్యం చెయ్యడం" అనేది.


"ఏ దేవుడిని?"

"మన దేవుళ్లందరిని."


"మన దేవుళ్లను ఇక్కడ అందరు నిర్లక్ష్యం చేస్తారుకదా! వాళ్ల సంసారాలు మన సంసారం లాగాగే ఏడుస్తున్నాయా?"

"ఆఁ. పూర్వజన్మ కర్మఫలంవల్ల వాళ్ళ

జరిగిన కథ - 10 : కొత్త జీవితం గడపటానికి స్వదేశం నుండి ఆస్ట్రేలియా వెళ్లిన శంకరరావుని, పార్వతిని -- రంగస్వామి, ప్రొ బ్రౌన్‌లు సాదరంగా ఆహ్వానించి వాళ్ల ఫ్లాట్‌కి తీసుకు వెళ్తారు పార్వతి టీచర్ ఉద్యోగానికి ప్రయత్నించి నిరాశ చెందుతుంది తర్వాత కొన్నాళ్లకు ఒక బట్టల కంపెనీలో ఉద్యోగానికి చేరుతుంది ఉన్నంతలో 'వినాయక చవితి' పండుగ జరుపుకుంటారు శంకరరావు దంపతులు. శంకరరావు పనిచేస్తున్న యూనివర్శిటీలోని విద్యార్థులు తమ జీతాలు తగ్గించాలని ఆందోళన చేస్తూంటారు శంకరరావు, రంగస్వామి కారును కొందామని ప్రయత్నాలు జరుపుతుంటాడు. హరే రామ, హరే కృష్ణ సమాజంలో చేరిన హారీకి అతని తల్లి 'జోన్' పడే బాధను తెల్పి, ఇంటికి వచ్చేయమంటాడు శంకరరావు. స్మిత్‌ల ఇంటికి భోజనానికి వెళ్తారు శంకరరావు, పార్వతి పాశ్చాత్య నాగరికతా మోజులో పడిన భర్త కోసం వేషధారణ మార్చుకున్నా, శీల వ్యామోహంలో పడిన శంకరం దేశం కాని దేశంలో తనకి అన్యాయం చేస్తాడేమోనని వాపోతుంది పార్వతి ఒకళ్లమీద ఒకళ్లు నిఘా వేసుకుంటూ ఉంటారు శంకరం దంపతులు శీలతో అతిచనువుగా ప్రవర్తించినందుకు కృష్ణని శంకరరావు క్షమాపణలు కోరుకుంటాడు


ఈ 8 కారణాలకోసం...
వెలుపలనుండి మూయు మూతవల్ల ఎక్కువండే చోటు.
భద్రతకు అతి సులభముగా ఉపయోగించుటకు తయారు చేయబడింది.
భద్రతకై సాటిలేని సేఫ్టీవాల్వు.
ఎక్కువకాలం మన్నికకు గట్టిగా దళసరిగాఉన్న అడుగు భాగం.
Prestige
ఐ. ఎస్. ఐ. గుర్తు నాణ్యతకు హామీ
ఆహారములోని పోషక పదార్థములను మరియు సువాసనను కాపాడుతుంది.
దేశం నలుమూలల్లోను సర్వీసు కేంద్రాలు.
4 లీటర్ల నుండి 12 లీటర్ల వరకు వివిధ సైజులు.
భారతపు ప్రప్రథమ మరియు విరివిగా ఉపయోగింపబడుతున్న ప్రెషర్ కుక్కర్
Prestige
ప్రెస్టీజ్
టి టి. (ప్రైవేట్) లి.,
బెంగళూరు–560 016

MCA-TT-50 R



ఎం దేవుళ్ల పేర్లే వినపడనిచోట పుట్టారు. ఇక్కడ పుట్టడంలోని కష్టాలన్నీ అనుభవిస్తున్నారు వారి లాంటి పుణ్యాత్ములిండియాకుచేరుకొంటారు అయినా యిక్కడ పుట్టినా వాళ్లు ఏదో ఒక దేవుడిని నమ్ముతున్నారుకదా !''

''వాళ్లు మన ముక్కోటి దేవతల్ని నమ్మటం లేదు నేను మన ముక్కోటితోపాటు వాళ్ల ఒకటి కూడా చేర్చి నమ్మటంలేదు నాకూ వాళ్లకి అపనమ్మికలో ఒకటే తేడా ! పైగా యిక్కడ పాపాత్ములుండేటట్టయితే.. మన దేశంలో మనం అంతా, ఈ పావు భూమికి రావాలని అంత క్రేజ్ చూపిస్తాం ఎందుకు ? అది పూర్వజన్మలో చేసుకొన్న చెడు కర్మఫలమా ?''

శంకరరావు కిల్లాంటి వాదాలవుతున్న రోజుల్లో మతాలపట్ల వాటి పుట్టుకపట్ల ఆసక్తి పెరిగింది ఒకప్రక్క థీసిస్ వర్క్ చేస్తూనే తీరిక సమయాల్లో పుస్తకాలు చదవటం మొదలు పెట్టాడు ప్రపంచపు పుట్టుక అన్న విషయంపట్ల మానవుడి జిజ్ఞాస పెరగటమే మొట్టమొదటి మతా లుద్భవించడానికి కారణం అని తెలుసుకొన్నాడు. దేవుడున్నాడనేది, లేడనేది చెరో మోడల్‌గా తీసుకోవచ్చు. శంకరరావు రిసెర్చిలో యిల్లాంటి మోడల్స్ చాలా చూసాడు రెండు మోడల్స్ కూడా కొన్ని ప్రశ్నలకి సమాధానాలియ్యవు కర్మసిద్ధాంతాన్ని కూడా ఒక మేథమేటికల్ మోడల్‌తో ఎక్స్‌ప్లెయిన్ చెయ్యవచ్చు అది కూడా కాలం మొదలు ఏది ? అన్నదాని దగ్గర బ్రేక్ అవుతుందని గ్రహించాడు బర్ట్రాండ్‌రసెల్, ఇంగర్‌సాల్‌గోరా మొదలైనవారి రచనలు చదివాడు

ఈ 'మొదలు' చాలా ఇబ్బందైన విషయం అందుకే దేవుడు 'అనాది'గా వుంటున్నాడంటారు లెక్కల్లో కూడా ఆది లేని అంశాలున్నాయి ఉదాహరణకి అంకెలు రెండు, ఒకటి సున్నా, మైనస్ ఒకటి, మైనస్ రెండు అంటూ తగ్గించుకొంటూపోతే ఆ సంఖ్యల ఆది సంఖ్య రావాలికదా ! కాని రాదు అల్లాగే సృష్టిని ఏదో ఒక సమయం నుంచి మాత్రమే విశదీకరించ×లం !

సైన్సు చెప్పలేనివి చాలా వున్నాయి కనక దేవుడు వుండేవుండాలన్న వాదానికి బలంలేదని, దేవుడుంటే కూడా కొన్ని ప్రశ్నలకి సమాధానం వుండదని ఈ మోడల్స్‌ని మన వేదాంతులు పూర్తిగా తర్కించి వదిలివేసారన్నది శంకరరావుకి ఆశ్చర్యం కలిగించింది

పార్వతి పూజలు పునస్కారాలవైపు మళ్లింది తన కుటుంబంలో వచ్చిన అశాంతిమూలంగా. అదేకారణంగా శంకరరావు వేదాలను మించి, వాటికి అంతమైన వేదాంతపు పుస్తకాలను చదివి మనిషి సంఘాన్ని, దాని ధర్మాన్ని శరణుజొచ్చడం తప్పించి చెయ్యగలిగింది చెయ్యాల్సింది ఏమీ లేదని గుర్తించి దేవుడిని పక్కకి నెట్టాడు

మే నెలలో శంకరరావు థీసిస్ సబ్మిట్ చేసాడు ప్రొఫెసర్ బ్రౌన్ శంకరరావు నడిగాడు ''నువ్వు మీ కాలేజీ నుంచి సెలవు తీసుకొని వచ్చావుకదా !''

''అవును ఇండియాలో నాకు తిరిగి వెళ్లటానికి జాబ్ వుంది ''

''వెళ్తావా ?''

''వెళ్లక ?''

''నీకు ఈ యూనివర్సిటీలో కాని మరో యూనివర్సిటీలో కాని లెక్చరర్ జాబిప్పిస్తాను ''

''నేను మా దేశం వెళ్తే అసిస్టెంట్ ప్రొఫెసర్ అవుతాను.''

''అది నిజమే ! కాని యిక్కడ లెక్చరర్ చాలా పెద్ద జాబ్ జీతంబట్టీ కూడా ''

''ఆలోచించుకొని చెప్తాను ఈలోపల నా రిపోర్ట్స్ వస్తాయికదా!'' అంటూ శంకరరావు తను నిర్ణయం తీసుకోడానికి గడువు అడిగాడు

రంగస్వామి ఇక్కడ సెటిలయితే బాగానే వుంటుందని మొదటి రెండు మూడు సంవత్సరాలే ఎడ్జస్ట్ అవటం కష్టమని తరువాత ఈ దేశమే స్వదేశంలా అనిపిస్తుందని అన్నాడు

''ఆ షీల వున్న ఈ దేశంలో నేనుండను వెనక్కి వెళ్లిపోదాం'' అంది పార్వతి

''కృష్ణ ప్రోగ్రెస్ బాగాలేదుట ఎమ్మెస్సీ యిచ్చి పంపించేస్తారుట.''

''ఏమో అతనిక్కడే ఉద్యోగం చెయ్యవచ్చు. కాక మన దేశం తిరిగివచ్చినా వాళ్లు గుజరాతులో మనం ఆంధ్రాలో'' అంది పార్వతి. పార్వతికి తన తల్లితో తన బాధ చెప్పుకొని ఊరట పొందాలన్న కోరిక బలంగా వుంది ఆ కోరిక తీరాలంటే ఇండియా వెళ్లాలి. పార్వతికి సానుభూతి కావాలి!

జూన్‌లో వారంరోజులపాటు పార్వతికి సెలవలు వచ్చాయి. ఆ సందర్భంగా స్నోయీ మౌంటెన్స్ మీదుగా కాన్‌బెర్రా వెళ్దామను కొన్నారు. లక్ష్మి, రంగస్వామి వాళ్ల కారులో వాళ్లు కూడా వస్తామన్నారు వనజ కాబోయే అత్తవారింట్లో ఆ వారం వుంటానంది.

చలి జోరుగా వుందని రగ్గులు స్వెట్టర్లు విస్కీ బ్రాందీలు తీసుకొని బయల్దేరారు. స్నోలో చక్రాలకి కట్టే చెయిన్స్ తీసుకొన్నారు. కూమా మీదుగా కాన్‌బెర్రా వెళ్లారు కాన్‌బెర్రాలో కారవాన్ పార్క్‌లో కారవాన్స్ అద్దెకి తీసుకొన్నారు. కారవాన్స్‌లో పడుకోడానికి వండుకోడానికి వీలుగా వుంది. స్నానాది కాలకృత్యాలకి దూరంగా శుభ్రమైన బాత్‌రూమ్స్ వున్నాయి రోజుకి

ఎట డాలర్స్ అద్దె. కాన్‌బెర్రా చూస్తుంటె సరిగ్గా న్యూఢిల్లీ చూస్తున్నట్టు అనిపించింది పార్వతి వాళ్ళకి అమాటే అంటే రంగస్వామి దానికి దీనికి టౌన్ ప్లాన్ ఒకటేనని ఒకరే డిజైన్ చేసారని చెప్పాడు కాన్‌బెర్రా చాలా అందంగా వుందని పార్వతి ముచ్చటపడింది ఆ నాలుగురోజులు షీలసి పూర్తిగా మర్చిపోయింది బాధలు మర్చిపోడానికి యాత్రలే మందు అనుకొన్నాడు శంకరరావు.

అయిదోరోజు రెండు తెలుగు కుటుంబాలు మెల్‌బోర్న్ బయల్దేరాయి. సాయింత్రం వరకు వింతలు అందమైన ప్రదేశాలు చూస్తూ ఏ నాలుగుగంటలకో కాస్త పెద్ద ఊరు చేరి కారవాన్ పార్క్‌లో కార్లు ఆ రాత్రికి పార్క్ చెయ్యాలని అనుకొన్నారు దార్లో నెమ్మదిగా వ్యూడటంతో ఆలస్యం అయిపోయింది సంధ్య చీకట్లకి ఓ ఊరు పొలిమేరలు జేరారు. ఆరోజున సాయింత్రం నాలుగుగంటల నుంచి డ్రైవింగ్ సీట్లలో పార్వతి, లక్ష్మి వున్నారు అయిదు అవగానే కాఫీకి కార్లు ఆపినప్పుడు,

"చీకటిపడబోతుంటే డ్రైవింగ్ కష్టం నాచురల్ లైటు సరిపోదు కారు లైట్లు వేసి ప్రయోజనం వుండదు బాగా చీకటిపడ్డాక లైట్లతో డ్రైవ్ చెయ్యటం సులభంకాని సంధ్య చీకట్లలో కష్టం కనక నేను శంకరరావుగారు యిక్కడనుంచి డ్రైవ్ చేస్తాం" అన్నాడు రంగస్వామి

"అక్కర్లేదు ఇంకో అరగంటకల్లా ఊళ్ళో ఉంటాం ఇప్పుడిప్పుడే చీకటి పడ్తోంది వెలుతురు సరిపోతుంది. మేమే డ్రైవ్ చేస్తాం" అన్నారు లక్ష్మి, పార్వతి, అన్నింటా ఈ మగవాళ్ల సుపీరియారిటీ ఏమిటన్న ధోరణిలో.

ఒక పావుగంటకల్లా రెండు కార్లు మనిషి కాపలా లేని లెవెల్ క్రాసింగ్ దగ్గర ఉన్నాయి. జనాభా తక్కువవటంతో ఆస్ట్రేలియాలో అన్‌మాన్‌డ్ లెవెల్ క్రాసింగ్‌లు ఎక్కువ కార్లు స్లో డౌన్ చేసారు

ఆకర్షణ - వ్యామోహం

ముందు కారు పార్వతి, వెనక కారు లక్ష్మి డ్రైవ్ చేస్తున్నారు ఆ లెవెల్ క్రాసింగ్ కొంచెం బెండ్‌లో ఉండి చెట్లచాటునుంచి వస్తున్న ఖాళీ యింజను కనపడలేదు. ఆ యింజన్ రంయిమని వచ్చి పార్వతి కారు వెనక భాగాన్ని లక్ష్మి కారు ముందు భాగాన్ని తుక్కుచేసి అప్పుడాగింది.

పార్వతి, శంకరరావు ముందు కూర్చున్నారు వెనకాతల సీట్లో బాబు పడుకొన్నాడు ఇంజను గుద్దుకోగానే వెనక సీట్లోంచి ఎగిరి కిటికీ అద్దాల గుండా బయటపడ్డాడు. శంకరరావు పార్వతికి దెబ్బలు తగిలి స్పృహతప్పి పడిపోయారు.

డ్రైవరు సీట్లో ఉన్న లక్ష్మి చితికిపోయింది రంగస్వామికి ప్రాణం పోకపోయినా ఎముకలు చాలా విరిగాయి.

శంకరరావుకి, ఆస్పత్రిలో ఒక గంట తరువాత తెలివి వచ్చింది తెలివి రాగానే "నా సన్‌కి ఏమైంది నా వైఫ్ కెల్లాఉంది? నా ఫ్రెండ్స్ మాటేమిటి?" అని గొడవ చెయ్యటం మొదలుపెట్టాడు.

డాక్టర్లు "నీకు నీ వైఫ్‌కి పెద్దగా దెబ్బలు తగల్లేదు రెండు మూడు రోజుల్లో యూ కెన్ గో హోమ్" అన్నారు.

"నా కొడుక్కేమైంది ? చెప్పండి నామంచి దాచకండి" అంటూ ఏడుస్తూ అడిగాడు అందులో వయస్సున్న డాక్టరు శంకరరావు భుజం మీద చెయ్యివేసి "నీ కొడుక్కి స్కల్ కొంచెం పగిలింది న్యూస్ ఫ్లాష్ చేసాం. మిలిటరీ హెలికాప్టర్ కాన్‌బెర్రానుంచి బయల్దేరింది. ఇంకో పావుగంటకి అందులో నీ సన్‌ని కాన్‌బెర్రా పంపుతాం. చిన్నవాడుకదా రెండు రోజుల్లో కోలుకుంటాడు భయపడకు" అన్నాడు

"నాకు చూపించండి నా కొడుకుని" శంకరరావు ప్రాధేయపడ్డాడు.

"రెండు రోజుల్లో చూపిస్తాం. నీ ఫ్రెండ్స్‌కి అయినవాళ్ళవరైనా ఉన్నారా ? ఏ ఊళ్ళో ఉన్నారు ?" అని అడిగాడు.

శంకరరావు వనజ ఎడ్రస్సిచ్చాడు. డాక్టరు శంకరరావుకి మత్తుమందిచ్చాడు మెల్‌బోర్న్‌కి న్యూస్ ఫ్లాష్ చేసారు. పోలీసులు వెళ్లి ఆ న్యూస్ ఇయాన్, బెట్టీలకు చెప్పారు యాక్సిడెంట్ అయిందనే చెప్పాడు కాని, తల్లి చనిపోయిందని కాని తండ్రికి బాగా దెబ్బలు తగిలాయని కాని, ఇయాన్, వనజకి చెప్పలేదు. మూడోనాటికి అందరు యాక్సిడెంట్ జరిగిన ఊరుకి చేరుకొన్నారు

అప్పటికి శంకరరావు పార్వతి లేచి తిరగగలుగుతున్నారు. బాబు కులాసాగా ఉన్నట్టు వార్తలు వచ్చాయి మరో రెండు రోజుల్లో బాబుని తల్లి దగ్గరకు జేరుస్తామన్నారు పార్వతికి శంకరరావుకి లక్ష్మి, రంగస్వాములు కులాసాగా ఉన్నారని చెప్పారు గాని హాస్పిటల్‌లో ఏ రూములో ఉన్నారో చెప్పలేదు.

వనజ, బాబ్, ఇయాన్, బెట్టీ వచ్చి శంకరరావుని, పార్వతిని చూసారు.

"రంగస్వామిగారు చెప్తున్నా వినకుండా డ్రైవ్ చేసినందుకు నాకు బాగా శాస్తి జరిగింది. బాబుకి నావల్ల ఎంత ప్రమాదం జరిగిందో చూసారా! వాడికేమైనా అయితే బతకగలనా దేవుడు దయామయుడు" అంది పార్వతి

శంకరరావు మాట్లాడలేదు ఇంతలో పెద్ద డాక్టరు వచ్చి "మీరంతా నేను చెప్పబోయే విషయం మనస్సు రాయి చేసుకొని వినాలి. మీ ఫ్రెండ్ వైఫ్ ఆన్ ది స్పాట్ చనిపోయింది" అన్నాడు.

వనజ అది వింటూ అప్రతిభురాలైంది పార్వతి "నిజమా !" అని నోరు తెరిచింది. ఆపైన వనజను చూసి దుఃఖం ఆపుకోలేక దగ్గరకు వెళ్లి కౌగలించుకొంది అల్లా చెయ్యటం వల్ల మానుతున్న గాయాలు నొప్పిపెట్టాయి. వనజ, పార్వతి కౌగిలిలో ఇమిడి "నాకు నమ్మాలని లేదు పారూ! నమ్మాలని లేదు" అంటూ క్షీణస్వరంతో రోదించింది. పార్వతి దుఃఖం ఆపుకోలేకపోయింది.

"మీ ఫ్రెండ్ రంగస్వామి కొంచెం బాగానే కోలుకొన్నాడు ఆయనకి మీరీ న్యూస్ నెమ్మదిగా బ్రేక్ చెయ్యాలి ఆయన అనుమతిస్తే ఆమె దేహం మీకు అప్పగిస్తాం. ఇటువంటి వార్తలు అందచెయ్యాల్సి రావటం నాకు విచారంగా ఉంది క్షమించండి" అంటూ పెద్ద డాక్టరు సెలవు తీసుకొన్నాడు.

అందరు రంగస్వామిని చూడటానికి వెళ్లారు. అతనికి లక్ష్మి మరణవార్త చెప్పాక అతన్ని ఓదార్చటం ఎవరితరంకాలేదు. కాస్సేపు ఏడిస్తేగాని ఆ బాధ తగ్గదని అనిపించి అందరు రంగస్వామిని ఏడవనిచ్చారు. లక్ష్మి అంతిమయాత్రకి సన్నాహాలు చెయ్యాల్సివచ్చింది.

"నేను, రంగస్వామి అనుమతిస్తే సిస్టర్ లక్ష్మి బాడీని అప్పచెప్పుకొంటాను. ఎలెక్ట్రిక్ క్రెమటోరియం మెల్‌బోర్న్‌లో వుంది అక్కడకి తీసుకువెళ్లి మీ ఆచారం ప్రకారం దహనం చేయిస్తాను" అన్నాడు ఇయాను

"మీరే నాకు బంధువులు మీకు తోచినట్టు చెయ్యండి. భార్య తలకి కొరివి పెట్టడానికికూడా

చింతాక్రాంతుడు

— దోనేపూడి రాజారావు

నాలోని సూర్యుడు
నమ్మారుకోనీడు
నిద్రపోనీడు
అధ:పాతాళానికి తొక్కేసినా
వచ్చి చేపట్టి లేపుతాడు
పట్టి తీసుకుపోతాడు
ఒకటే చీకటి
కన్ను పొడుచుకున్నా కానరాదు.
ఐనా మొండివాడు
ముందుకురుకుతాడు
కాలు జారుతుంది
నడుము విరుగుతుంది
అయినా ఆగిపోడు
అంత చీకట్లోనూ.

ఆ ఆశ ఏమిటోమరి
ఆ నమ్మకం ఏమిటోమరి.
అడుగడుక్కి ఆ చీకటి
అతన్ని మూరెడు వంచుతూనేవుంది
అతను బారెడు పెరుగుతూనే వున్నాడు
చివరకు చీకటి దాటాడు
వెన్నెల చూశాడు.
అయినా ఏం లాభం ?
అంతో నిద్రిస్తుంటే
తానొక్కడు మాత్రం మేల్కొని
ఏం సుఖపడుతాడు ?
ఏం ఎవ్వతాడు ?
అందుకే కవి
నిత్యం చింతాక్రాంతుడు.

శక్తి లేకుండా పడివున్నాను'' అన్నాడు రంగస్వామి ముఖంమీద గుడ్డ వేసుకొని ఏడుస్తూ.

అందరు తిరిగి లౌంజ్ దగ్గరకు వచ్చారు. ''మీరు మీతో బాడీని తీసుకువెళ్తే, అక్కడ ఏర్పాట్లు చేసుకోవాలికదా అంతవరకు బాడీ నెక్కడ వుంచుతారు ?'' అని అడిగాడు శంకరరావు

''మా ఇంటికి తీసుకువెళ్తాం. ఏర్పాట్లు చేసాక బాబ్ చేత ఏవైనా ఫార్మాలిటీస్ వుంటే చేయిస్తాం అల్లుడ కూడా మీ ఆచారం ప్రకారం చెయ్యవచ్చుకదా!'' అన్నాడు ఇయాన్ శంకరరావుకి ఇయాన్ పట్ల చాలా గౌరవం కలిగింది.

''మీ ఫామిలీతో స్నేహం కలగటం నాకు గర్వకారణం'' అన్నాడు శంకరరావు.

''ఎందుకల్లా అంటున్నావు?'' అని అడిగాడు ఇయాన్.

''మా ఇండియన్సు ఉత్త కబుర్లు చెప్తారు చేతల్లో అంతా ఉట్టిదే ఏమీ చెయ్యరు మా ఆంటీ మా చుట్టాలింట్లో అద్దెకుంటూ హాస్పిటల్‌లో పోయింది మా చుట్టాలు ఆ బాడీని యింటికి తీసుకురారాదని తీసుకువస్తే యిల్లు అపవిత్రం అవుతుందని పేచీపెట్టారు. మా కజిన్స్ అసలే దుఃఖంతో వున్నవాళ్లు ఈ చుట్టాల మోటు ప్రవర్తనకి అప్రతిభులయ్యారు చావప్పుడు మనిషికి మనిషి సహాయం కావాలి! సరిగ్గా ఆ సమయంలో బయటికివస్తే ఎల్లాంటి సహాయం చెయ్యాల్సివస్తుందో అని చుట్టుపక్కలవారు బయటికిరారు నువ్వు బాబ్ చేత లక్ష్మిని దహనం చేయిస్తానన్నావు. ఇండియాలో తండ్రి బతికుండగా కొడుకు చెయ్యడు. అనాధ ప్రేత సంస్కారం కోటి యజ్ఞఫలం అని ఒక నోటితో చెప్తూనే అల్లాంటి అవసరంవస్తే అందరు జారుకొంటారు. చావు విషయంలో మేము చాలా ఇన్‌హ్యూమన్‌గా బిహేవ్ చేస్తాం'' అన్నాడు శంకరరావు.

ఎవరు జవాబు చెప్పలేదు కాస్సేపయ్యాక ''మేము వనజని తీసుకొని వెళ్తాం. మీరు వెంట్రడోజుల్లో మెల్‌బోర్న్ వస్తారుకదా!'' అంటూ ఇయాన్ లేచాడు.

* * *

నెలరోజుల తరువాత వనజ రంగస్వామిచేత వాళ్లింట్లో సూప్ తాగిస్తోంది శంకరరావు, పార్వతి, బాబు పక్కనే కూర్చున్నారు బాబు కుర్రవాడు అవటంచేత చాలా త్వరగా గాయాలు మాని మామూలయ్యాడు. రంగస్వామికి వయస్సుండడంచేత, భార్యావియోగ దుఃఖంచేత క్రమేపి కోలుకొంటున్నాడు.

ఆ సమయంలో డోర్ బెల్ మోగింది ''మే ఐ కమిన్'' అంటూ ఓ ఆగంతకుడు లోపలికి రాబోయాడు

''ఏ పనిమీద వచ్చావో తెల్సుకోవచ్చా'' అని అడిగాడు తలుపు తీసిన శంకరరావు.

''ఈమధ్య పెద్ద యాక్సిడెంట్‌లో ఇన్‌వాల్వ్ అయిన రంగస్వామిని, శంకరరావుని చూద్దామని వచ్చాను ''

''యూ నో దెమ్ ?''

''లేదు ప్రభువు పంపించాడు ఒక క్షణం వుండి వెళ్లిపోతాను ''

''కమిన్ ప్లీజ్'' అంటూ శంకరరావు దారి కడ్డు తొలిగాడు.

అతను కూర్చుని 'మీరు విగ్రహారాధకులు అనుకొంటాను. అయనను కాక మీరు యితర దేవుళ్లని పూజించినందుకు యెహోవాకి మీమీద కోపం వచ్చింది ఆయనకు మాత్సర్యం ఎక్కువ'' అన్నాడు.

ఎవరూ మాట్లాడలేదు

''ఏసుక్రీస్తును నమ్మి నడుచుకొన్నవారికి ఏ ఆపదా రాదు.'' శంకరరావు ఊరుకోలేక పోయాడు

''ఇక్కడ క్రైస్తవులకి యాక్సిడెంట్స్, యుద్ధాలు, హత్యలు మొదలైనవాటి నుంచి ప్రమాదం రాదన్నమాట.''

''మీరు అవహాస్యం చేస్తున్నారు అది మంచిదికాదు మనస్ఫూర్తిగా నమ్మినవారికి రాదు ''

''అయితే క్రైస్తవ దేశాల్లో ప్రభువుని మనస్ఫూర్తిగా నమ్మేవారి సంఖ్య చాలా తక్కువై ఉండాలి!''

''కొంతమంది నువ్వు చెప్పిన విధంగా ఉన్నా నాలాంటివాళ్లు కూడా మా దేశంలో ఉన్నారు. మేము ప్రభువు కీర్తిని దేశదేశాల్లో చాటుతాం.''

''ఆ విషయంలో పాపం ఆయన మీమీద ఆధారపడ్డాడనుకొంటాను'' దానికి సమాధానం చెప్పకుండా ఆ ఆగంతకుడు ''మేము ప్రభువు పేరిట బీదదేశాల్లోని పేదప్రజలకు సహాయం చేస్తాం.''

''హిందువులకి, మహ్మదీయులకి కూడా సహాయం చేస్తారా ?''

''ప్రభువుని నమ్మనివారికి సహాయం చెయ్యం.''

''మీ ప్రభువు దీనదయాళుడు కదా! ఆయనతన్ని నమ్మినవారైనాసరే, నమ్మనివారైనా సరే దీనులని ఆదరించేవాడుకదా! మీరు ఆయన్ని మనస్ఫూర్తిగా నమ్మితే ఆయనలాగానే మత ప్రసక్తి లేకుండా అవసరమున్నచోట సహాయం చెయ్యరాదా ? మీకు మత ప్రచారం అంత ముఖ్యం ఎందుకైంది ?''

''క్రైస్తవమతాన్ని మించిన మతం మరొకటి లేదని మా నమ్మకం. ప్రభువు తన గొర్రెల్ని తోడేళ్లనుంచి రక్షిస్తాడు ''

''ఐర్లెండ్‌లో ప్రొటెస్టెంట్లు, కాథలిక్కులు వీధిలో యుద్ధాలు చేసి ఒకళ్ల నొకళ్లు చంపు కొంటున్నారుకదా! ఇందులో దేవుడి గొర్రె లెవరు? తోడేళ్లెవరు ? ఇందులో ఎవరు ఏ తప్పు చేస్తున్నారు ? ఎవర్ని మీ దేవుడు కాపాడుతున్నాడు? ఎవర్ని నాశనం చేస్తున్నాడు ?''

''ప్రభువు గురించి ఎవరైనా చెప్తున్నప్పుడు వినకుండా మూర్ఖంగా వాదించేవారికి నరకప్రాప్తి తప్పదు. క్రైస్తవ మతావలంబనే స్వర్గానికి దారి.''

''అయితే క్రీస్తు, క్రైస్తవుడా? ఆయన తాత ముత్తాతలు క్రైస్తవులా ?''

''ఈ పిచ్చి ప్రశ్న అడిగినవాళ్లలో నువ్వు మొదటివాడవు కావు ప్రభువు గురించి తెలియక ప్రార్థించనివాళ్లు నరకానికి పోరు ! నాలాంటివాళ్లు ప్రభువు గురించి తెలియజెప్పినా వినకుండా పాత దేవుళ్లని నమ్మేవారు నరకానికి పోతారు.''

''ఒక్క మాట మీరు అన్ని దేశాలకి పని కట్టుకొని వెళ్లి మీ ప్రభువు గురించి ప్రచారం చెయ్యకపోతే ఆయన గురించి వాళ్లకి తెలియదు కదా ! తెలియదుకనక స్వర్గానికి పోతారు. అల్లాంటి వాళ్లకి మీరు పనిగట్టుకు ప్రభువుగురించి చెప్పి నరకానికి పంపడంలో మీ ఉద్దేశమేమిటి ? మీకు సాడిస్టిక్ ప్లెజర్ ఉండి ఉంటుంది. దేవుడి పేర్న బెదిరించడంలోనే అది తెలుస్తోంది'' అంది వనజ

''చెప్తుంటే వినకుండా వాదిస్తున్నారు. అయిన నాశనం చాలదు. ఇంకా నాశనం అయి పోతారు.''

రంగస్వామి అది వింటూనే ఉగ్రుడైపోయాడు. ''గెట్ అవుట్ ! మా యింటికి, మా దుఃఖ సమయంలో వచ్చి చెత్త వాగే అధికారం నీకే ప్రభువిచ్చాడు. నరకమనేది ఉంటే నీ దేవుడు నిన్ను అందులో పడేస్తాడు'' అని అరిచాడు.


శంకరరావు లేచి ఆ ఆగంతకుడిని తలుపు వైపుకి నడిపించాడు

''దేవుడిముందు జడ్జ్‌మెంట్‌కి నిలబడిన రోజున ఓ ధయామయా ! నా బాధ్యత నేను నిర్వర్తించాను. వాళ్లు మూర్ఖులై వినలేదు. నన్ను కరుణించి వాళ్లని శిక్షించు అని చెప్తాను'' అన్నాడతను గుమ్మంవైపు కదులుతూ.

పార్వతి కా రోజు జరిగిన సంఘటన కనువిప్పు కలిగించింది. తను వెంకటేశ్వరస్వామి కెంత భయపడుతుందో కొంతమంది క్రైస్తవులు వాళ్ల దేవుడికి అల్లాగే భయపడ్తారు ఇద్దరు దేవుళ్లుండ టానికి వీలుందా ? ప్రతీ దేవుడు తన మందలోని గొర్రెలు మరో గొర్రెలకాపరి దగ్గరకు వెళ్లకుండా, జాగ్రత్తపడి భయభక్తులు తన ఏజెంట్ల ద్వారా ప్రచారం చేస్తాడా ? అంటూ మొట్టమొదటిసారిగా ఆలోచించింది.

ప్రమాదం జరిగాక శంకరరావు, పార్వతి తిరిగి వెళ్లిపోడానికే నిశ్చయించుకొన్నారు.

[ఇంకా వుంది]



'మావారి మంచితనం'లో వాణిశ్రీ, రామారావు

జితేంద్ర ఒత్తిడి; దాసరి ఆమోదం

"స్వర్గ్...నరక్" చిత్రం తాలూకు మొదటి షెడ్యూలు పూర్తయిన రోజులలోనే... హిందీ నటుడు శ్రీ జితేంద్ర, శ్రీ దాసరి అంగీకారాన్ని (తను తీసే హిందీ చిత్రానికి) అడుగుతూవచ్చారు.

"కటకటాల రుద్రయ్య" చిత్రాన్ని... హిందీలో నిర్మించే రైట్సు తను కొని, దాసరిగారినే దర్శకుడుగా ఎంపిక చేశారు

తెలుగు చిత్రాల షూటింగులకు ప్రిఫరెన్స్ యివ్వాలి... కొంత టైం కావాలి అని శ్రీ దాసరి చెప్పడం... మీరు ఎప్పుడిస్తే, అప్పుడే తీస్తానని జితేంద్ర అనడం యీ కలంకి తెలుసు. దాసరి స్టార్ డైరెక్టరే కాదు... సెంటిమెంట్స్ వున్న వ్యక్తి కూడా.

దాసరి హీరోగా "పెద్దిల్లు-చిన్నిల్లు" ప్రారంభం

దర్శక, కథకుడిగా విశేష ప్రజాదరణ బడసిన శ్రీ దాసరి నారాయణరావు శ్రీ లక్ష్మీనరసింహా ఇంటర్నేషనల్ పతాకం క్రింద శ్రీ యం. కె. మావుళ్లయ్య నిర్మిస్తున్న "పెద్దిల్లు-చిన్నిల్లు" వర్ణ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. సినీ లోకంలో అంతమంది ఆర్టిస్టులుండగా, దర్శకుడే నాయకుడుగా నటించడమేమిటి? అనే వ్యాఖ్య అక్కడక్కడా వినిపించింది. ఈ విషయంగా శ్రీ దాసరిగార్ని అడిగితే చాలా సమంజసమైన సమాధానం ఇచ్చారు. "ఇప్పుడు ఈ చిత్రంలో నటిస్తున్న నాయకుడి పాత్రను మనకున్న క్యారెక్టర్ ఆర్టిస్టులు ఎవరో ఒకరు వెయ్యొచ్చు. కానీ దాదాపుగా అందరూ అలాంటి పాత్రలన్నీ ఆల్ రెడీ వేసేసారు. అందుకే చిత్రంలోని హీరో పాత్రను నేనే వేయడానికి నిర్ణయించాను."

జైపూర్ పాలెస్ అనేసరికి మీ ఆలోచనలు ఎక్కడికో వెళ్లడం సహజం. మద్రాసులో కూడా ఓ జైపూర్ పాలెస్ వుంది. అక్కడే డిశంబర్ 9వ తేదీ "పెద్దిల్లు-చిన్నిల్లు" చిత్రం ప్రారంభమైంది. శ్రీ కె. బాలచందర్ క్లాప్, చి॥ హరిహరప్రభు స్విచ్ ఆన్‌లతో ప్రారంభమైన షూటింగ్ 10 రోజులు వరుసగా జరుగుతుంది. జనవరి 15కి చిత్రం పూర్తవుతుంది. ఈ చిత్రంలో శ్రీ దాసరికి జంటగా ప్రభ, దీప నటిస్తున్నారు. మోహన్‌బాబు, కె. వి. చలం, తదితర పాత్రలను పోషిస్తున్నారు.

"నేను కాలేజీలో చదువుకునే రోజుల్లో "కాంట్రాక్టర్ కనకయ్య" అనే నాటకాన్ని వ్రాశాను. ఆ నాటకం ఇన్‌స్పిరేషనే ఈ "పెద్దిల్లు-చిన్నిల్లు" చిత్రం" అన్నారు శ్రీ దాసరి. "థీమ్" ఏమిటి అని కొందరు పాత్రికేయ మిత్రులడిగినందుకు, "మొదటి భార్య సమ్మతంతోనే రెండవ పెళ్లి చేసుకున్నప్పటికీ, పెద్ద భార్యకు ఎలాంటి అభ్యంతరం లేనప్పటికీ, ప్రతి మనిషికి ఒక ఇల్లు - ఒక ఇల్లాలే తగును, రెండు కాపురాలు చేయడంలో సుఖంకన్నా, కష్టమే ఎక్కువ అనే సత్యాన్ని ఈ చిత్రం ద్వారా చెప్పడానికి ప్రయత్నిస్తున్నాము" అన్నారు చిత్ర నాయకుడు శ్రీ దాసరి.

శ్రీ కె. యస్. మణి (ఫోటోగ్రఫీ), శ్రీ సత్యం (సంగీతం), శ్రీ భాస్కరరాజు (కళ), శ్రీ బాబు (కూర్పు), శ్రీ యస్. ఆర్. రేలంగి (కో-డైరెక్షన్ను) శ్రీ హరిశ్చంద్రరావు (సహకార దర్శకత్వమును), శ్రీ అన్నారావు (ప్రొడక్షన్ వ్యవహారాలను) "పెద్దిల్లు - చిన్నిల్లు" వర్ణ చిత్రానికి తెర వెనుక శిల్పకారులు.

రామకృష్ణ హీరోగా రామదండు

ప్లీజింగ్ పర్సనాలిటీ వున్న రామకృష్ణకు ఈ మధ్యకాలం కొంత డిస్‌ప్లెజర్‌నే యిచ్చిందని చెప్పాలి. విత్ ఆల్ ది క్వాలిఫికేషన్స్, ఆయనకు సరైన అవకాశాలు రాలేదు. "శభాష్ గోపి" చిత్రాన్ని నిర్మించిన జి. వి. ఆర్. పిక్చర్స్ తమ ద్వితీయ కానుకగా అందిస్తున్న "రామదండు" చిత్రంలో హీరో రామకృష్ణకు హీరో పాత్ర నిచ్చారు. సరైన కాలంలో సరైన నిర్ణయం తీసుకోవడంలో తమకు తామే సరి అని పై సంఘటనతో మరోసారి ఋజువుచేశారు హీరో కృష్ణ, అతని సోదరద్వయం. శ్రీ జి. రాఘవయ్య చౌదరి నిర్మించే ఈ చిత్రానికి మానికొండ మధుసూదన్ దర్శకత్వం వహిస్తారు. శ్రీ కృష్ణ కుమారుడు కూడా ఒక ముఖ్య పాత్రను పోషించే ఈ చిత్రం డిశంబర్ 25 నుండి ప్రారంభమౌతుంది.



గోపి కథకు యోగి దర్శకత్వం

''గోపి ఓ రసవత్తరమైన కథను వ్రాశాడండీ. అతిశయం అనుకుంటే అనుకున్నారుగానీ తెలివిగల వచ్చినోడు ఎంత బాగ వ్రాశాడో చెప్పలేను. కథను వింటుంటే ఎంత పెద్ద బుర్ర మనాడిది అని పొంగిపోయాను'' అంది కారెక్టర్ ఆర్టిస్టు నిర్మల.

ఈ వార్త విన్న వారంరోజులకి యోగీ కన్పించి, ''గోపి కథను సినిమాగా తీస్తున్నాం బ్రదర్. ''రా! రా! కృష్ణయ్యా'' అని పేరు పెట్టాము అని చెప్పారు. మీకన్నా ముందే నాకీ విషయం తెల్సు. నిర్మలగారు చెప్పారు కథను గూర్చి. మరి మీ బ్యానరు, తతిమ్మా విషయాలేంటి అనడిగాను యోగీని.

''బ్యానరు పేరు సుప్రభాత ఆర్ట్ ప్రొడక్షన్స్. శ్రీయుతులు కొత్త సాంబశివరావు, అనుమోల బాలాజీచంద్రశేఖర్ నిర్మాతలు. శ్రీ పొట్టి నరసింహారావు నిర్వహణ. చంద్రమోహన్, మాధవి, జగ్గయ్య, గుమ్మడి, శరత్ బాబు, ఈశ్వరరావు, రమాప్రభ, నిర్మల, పొట్టిప్రసాద్, రమణమూర్తి, పూసల ముఖ్య తారాగణం. కథ, మాటలు, పాటలు గోపి. సంగీతం బాలసుబ్రహ్మణ్యం. కెమెరా వి. ఎస్. ఆర్. స్వామి. కూర్పు వెంకటరత్నం. డిశంబర్ 9 న రికార్డింగ్. మార్చి నుంచి ఏప్రిల్ 5 వరకు షూటింగ్ (ఒకే షెడ్యూల్)'' అంటూ పూర్తి వివరాలను తెలియచేశారు యోగి.

ఆత్రేయ తర్వాత ఆవేదనను వ్రాయాలంటే ''గోపి'' వ్రాయగలడు అనే గుడ్‌విల్ సంపాదించుకున్నాడు గోపి ఎప్పుడో. కొన్నేండ్ల గోపి పరిశ్రమకు ఒక పరిపూర్ణ స్వరూపమే ఈ ''రా...రా... కృష్ణయ్య'' సబ్జెక్టు.

మోహన్‌బాబుకు నటరత్న అభినందన

''ఈ రోజే (నవంబర్ 30) ''డ్రైవర్ రాముడు'' అవుట్‌డోర్ షూటింగ్‌లో పాల్గొని మద్రాసొచ్చాను. ''అరకులోయ''లో షూటింగ్ చాలా బాగా జరిగింది'' అన్నారు టిపికల్ విలన్ మోహన్‌బాబు. ''మీతోబాటు శ్రీ రామారావు కూడా షూటింగ్‌లో పాల్గొన్నారా'' అనడిగాను. ''పాల్గొనడ మేమిటండీ! కొండంత అభిమానంతో 'రా బ్రదర్! బాగా చేస్తున్నారు బ్రదర్. ఇలా చేస్తే ఇంకా బాగుంటుంది బ్రదర్' అంటూ ఎంతో చనువుగా నన్ను ఆదరించారు, ఆశీర్వదించారు. అంతేకాదు. అరకులోయ దగ్గర బొర్రాకో వాలీ అనే లోయ ఒకటుంది. అక్కడ సృష్టితో బాటు వెలసిందట ఒక శివలింగం. మహిమగల ఆ ప్రాంతానికి వెళ్ళడానికి మన ప్రభుత్వం కనీసం రోడ్డుకూడా వేయలేదు. రామారావుగారే 6 కిలోమీటర్ల రోడ్డు వేయించి షూటింగ్ చేశారక్కడ'' అన్నారు మోహన్‌బాబు.

మోహన్‌బాబుగారు ఇదివరకు ''సింహబలుడు'' చిత్రంలో రామారావుగారికి ప్రతినాయకుడిగా నటించారు.



'పెద్దిల్లు—చిన్నిల్లు'లో దాసరి, ప్రభ, దీప

''ప్రియబాంధవి''కి దర్శకుడు మార్పు?

శ్రీ కె. శ్రీపతిరావు నిర్మిస్తున్న ''ప్రియబాంధవి'' వర్ణ చిత్రానికి కథకుడు... దర్శకుడు శ్రీ పి. ఏ. పద్మనాభరావు అని, తొలి షెడ్యూలు గూడూరులో జరిగిందని... పాఠకులకు తెలుసు.

ఆ చిత్రానికి చెందిన మలి షెడ్యూలు శ్రీశైలంలో జరుగుతుందని పాఠకులకు తెలుసు.

మలి షెడ్యూలు ఎప్పుడు ప్రారంభమై... ఎప్పుడు పూర్తవుతుందని, నిర్మాత శ్రీపతిరావు గారిని అడిగాను. ''కొన్ని ఆలస్యం అవుతుంది. అనుకోకుండా దర్శకుడు కథ వరకు మాకు యిచ్చి... దర్శక స్థానాన్నుంచి తప్పుకున్నారు. ఒక నెల ఆలస్యం కావచ్చు'' అన్నారు.

నిర్మాత పై నిజాన్ని చెప్పినప్పుడు, ప్రక్కనే వున్న దర్శకుడు శ్రీ పద్మనాభరావు ''పరస్పర అంగీకారంతో యీ మార్పు జరుగుతూంది. నిర్మాతకు.. నాకు ఎలాంటి భేదాభిప్రాయం లేదు. సంతోషంగా తప్పుకుంటున్నాను'' అని వివరించారు.

''ప్రియబాంధవి'' వర్ణ చిత్రానికి ఒక అగ్రశ్రేణి దర్శకుడిని నియమించదలచినట్టు, నిర్మాణ నిర్వాహకుడు శ్రీ వెంకటేశ్వరరావు తెలిపారు. శ్రీపతి ఫిలింస్ పతాకంపై ''ప్రియబాంధవి'' చిత్ర నిర్మాణం కొనసాగుతుందని, ఆయన తెలిపారు.

''ప్రియబాంధవి'' చిత్రానికిగాను...నవంబరు చివరి రోజులలో నాలుగు పాటలను, శ్రీ పెండ్యాల రికార్డ్ చేశారు. ఆ పాటలను శ్రీశైలంలో చిత్రీకరించడానికి, నిర్మాత నిర్ణయించారు.

శ్రీమతి శారద... రంగనాథ్ ప్రధాన పాత్రలను పోషిస్తున్న ''ప్రియబాంధవి'' వర్ణ చిత్రానికి శ్రీశ్రీ రచనను, గోపాల్‌రెడ్డి ఛాయాగ్రహణాన్ని, వరదారెడ్డి శిల్పాన్ని, వెంకటేశ్వర్లు నిర్మాణతను నిర్వహిస్తున్నారు.

నిర్మాతలకు జయమాలిని మాటి ప్రశ్న?

''జగన్మోహిని'' తర్వాత జయమాలిని రెమ్యునరేషన్ యమాస్పీడ్‌గా పెరిగిపోయినట్టు వార్త. నాల్గునిమిషాల నాట్యంలో పాల్గొని, జయమాలిని తీసుకునే మొత్తం, సినిమా అంతా నటించే హీరో, హీరోయిన్ల రెమ్యునరేషన్‌తో సగం వుంటున్నదట. నిర్మాతలు ఏమిటిది అని అడిగితే ''ఎందుకుసార్. నాకు డబ్బులివ్వడానికి తమాయిస్తారు. మా చిత్రంలో జయమాలిని డాన్స్ వుంది అని చెప్పి మరీ బిజినెస్ చేసుకుంటూ, ఎందుకిలా కష్టపడతారు'' అని అడిగిందట ఓ నిర్మాతను. జయమాలిని అన్నట్టు ఆమె డాన్స్ వుంది అని చెప్పడంవరకు రైట్. కానీ ఛాన్సు దొరికిందాగదా అని ... !

'రామబాణం'లో కృష్ణంరాజు, శోభన్‌బాబు







సినిమా

హైదరాబాద్‌లో చూసిన నిజం !

అభిమానం హద్దులుదాటితే ఏర్పడే పరిణామం ఎలావుంటుందో తెలుసా? ఇటీవల హైదరాబాదులో కళ్ళారా చూశాను, అభిమానుల పైశాచిక చేష్టలను.

ప్రేక్షకులచేత కీర్తింపబడుతున్న సినిమా నాయకుల ముఖాలు పేడముద్దలతో మలినం గావడం ... అభిమానాన్ని సూచిస్తుందో లేక దురభిమానాన్ని సూచిస్తుందో ?



'పట్నం పిల్ల'లో శ్రీదేవి

వెన్నముద్దలాంటి కథ

జగపతి అధినేత శ్రీ వి. బి. రాజేంద్రప్రసాద్ జనవరి 7 న ప్రారంభించనున్న "ముద్దుల కొడుకు" వర్ణ చిత్రానికి సమకూర్చిన కథను విపులంగా వివరించారు.

అన్నీ వున్న కథ అనిపించింది. "హ్యూమన్ డ్రామా"కు ప్రాధాన్యతవున్న కథ అనిపించింది.

"ముద్దులకొడుకు" వర్ణ చిత్రంలో అక్కినేనిగారి సరసన జయసుధ, శ్రీదేవి నటిస్తున్న విషయం పాఠకులకు తెలుసు.

కథ ప్రకారం ఒకరు జీవిత భాగస్వామిని కాగా ... మరొకరు జీవనజ్యోతి అవుతారు. ఒకరుగా జయసుధ, మరొకరుగా శ్రీదేవి నటిస్తున్నారు.

ఇది విన్నారా?

★ శ్రీమతి షావుకారు జానకిగారి అల్లుడు శ్రీ శ్రీనాథరావు బ్లెడ్ కొలెస్ట్రాల్‌వల్ల ఇటీవల లండన్‌లో మరణించారు. "పిల్లలందరికీ పెళ్లిళ్లు చేసేసాము. ఇకమీదనైనా సినిమా ఫీల్డ్‌నుంచి రిటైర్ అవుదాము అనుకుంటుండగా నా అల్లుడి మరణవార్త నన్ను తీరని బాధకు గురిచేసింది. 30 సంవత్సరాలైనా నిండని ఆ మంచి మనిషికి అప్పుడే 100 ఏండ్లు నిండాయి. నా కూతురు కృష్ణసత్య కోసం కాకపోయినా, నా మనవడు సంజయ్ కోసమైనా నేను నటించక తప్పదు అనిపిస్తుంది నాకు" అంది షావుకారు జానకి.

★ "స్టార్ ఆఫ్ కొచ్చిన్" అనే చిట్ కంపెనీతో గాయకుడు శ్రీ జేసుదాస్‌కు, నటి శ్రీమతి శ్రీవిద్యకు సంబంధం వుందని, తద్వారా వాళ్లిద్దరూ కొన్ని లక్షలు సంపాదించారని ఒక పత్రిక వ్రాసింది. దానిమీద "పరువునష్టందావా" వేశారట జేసుదాస్. మరి శ్రీవిద్య ఏంచేసింది ! ఏమీ చెయ్యలేదు. చెయ్యవనికూడా చెప్పేసింది. ఆ గొడవలన్నీ ఆ చిట్ కంపెనీయే చూసుకుంటుంది అనేసింది. గొప్ప సమయస్ఫూర్తి.

★ "హేమమాలినికి గ్లామర్ వుండడం వాస్తవం, ఆమె ఒక టాప్ గ్లామర్ స్టార్ కావడం నిజం కావొచ్చు కానీ ఆమె చక్కటి డాన్సర్ అంటే నేను ఒప్పుకోను. ఆమె నాట్యంలో గ్లామర్ కన్పిస్తుందేగానీ, నాణ్యం కన్పించదు" అంటూంది శ్రీవిద్య. ఇది ఎత్తిపొడుపా ? లేక విసుర్నా ?



'లక్ష్మీ పూజ'లో

జయమాలిని

విశేషవార్తలు

★ కన్నడ చిత్రం "బలాత్కార" ఆధారంగా నవభారత్ బాబూరావుగారు నిర్మించిన "ఆడదంటే అలుసా" చిత్రం ఇప్పటికి రెండుసార్లు సెన్సార్ అయినట్టు, మొన్ననే "ఏ" సర్టిఫికేటు ఇచ్చినట్టు, జనవరిలో చిత్రాన్ని విడుదల చేయదలచినట్టు ఇటీవల పత్రికాగోష్ఠిలో వెల్లడించారు శ్రీ బాబూరావు.

★ "జగన్మోహిని"గా జనానికి మరింత దగ్గరైన జయమాలిని హీరోయిన్‌గా శ్రీ బి. విఠలాచార్య "గంధర్వకన్య" అనే వర్ణచిత్రాన్ని డిశంబర్ 1వ తేదీ సాంగ్ రికార్డింగ్‌తో ప్రారంభించారు. జనవరి 18 నుండి రెగ్యులర్‌గా షూటింగ్ జరిగే ఈ చిత్రంలో నరసింహరాజు, ప్రభ, సారధి, త్యాగరాజు ముఖ్య పాత్రధారులు. కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాణం, దర్శకత్వం శ్రీ బి. విఠలాచార్య.

★ "చందన" చిత్ర నిర్మాత శ్రీ గిరిబాబు "వజ్రాల జలపాతం" అనే కరాటే ప్రధానంగా గల చిత్రాన్ని నవంబర్‌లో బెంగుళూరులో ప్రారంభించారు. "రాంప్రకాష్" అనే వ్యక్తి కరాటే హీరోగా నటిస్తున్నట్టు, జయంతి ఒక ముఖ్య పాత్రను పోషిస్తున్నట్టు, తనే స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహిస్తున్నట్టు శ్రీ గిరిబాబు తెలిపారు.

– శ్రీనివాస్

జి. వి. జి. పేజీ



'ఏడడుగుల అనుబంధం'లో జయసుధ, కృష్ణకుమారి

పంచభూతాలలో కొత్త తారలు

"విజయకళ, అరుణ, గోపీకృష్ణ అనే నూతన నటీనటులను పరిచయం చేస్తున్నాం," అన్నారు ఎం. పీతాంబరం నిర్మించే "పంచభూతాలు" చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్న పి. చంద్రశేఖరరెడ్డి. "మద్రాసుకు సమీపంగా వున్న మంజాంకర్ణి గ్రామంలో జ్యోతిలక్ష్మి నృత్యం, జనవరి 6–7 తేదీల్లో చంద్రమోహన్, లతతో రెండు యుగళ గానాలు, 8, 9, 10 తేదీల్లో పతాక సన్నివేశాల చిత్రీకరణతో చిత్రం పూర్తవుతుంది," అని కూడా తెలియజేశారు. శరత్‌బాబు, రావుగోపాలరావు, త్యాగరాజు, సారథి, పొట్టిప్రసాద్, కె. కె. శర్మ, భీమరాజు, సి. హెచ్. కృష్ణమూర్తి, సత్యప్రియ, అనిత, లక్ష్మి ఇతర పాత్రధారులు. మోదుకూరి జాన్సన్ రచయిత. ఇళయరాజా సంగీత దర్శకత్వంలో ఆత్రేయ, కొసరాజు, జాలాది గీతాలు రాశారు. ఎం. సి. శేఖర్ ఛాయాగ్రాహకుడు. మన్నె రాధాకృష్ణ సహకార దర్శకుడు.

హేమ గృహంలో శ్రీదేవి

"మిస్ హేమమాలినిని కాస్తలో మిస్ అయ్యాను," అంది శ్రీదేవి. "పదహారేళ్ళ వయసు" హిందీ చిత్రంలో నటించడానికి ఆమధ్య శ్రీదేవి బొంబాయికి వెళ్ళినప్పుడు హేమ తల్లి జయాచక్రవర్తి తమ ఇంటికి ఆహ్వానించిందట. "నే వెళ్ళేలోగా హేమ షూటింగ్‌కు వెళ్ళిపోయారు. ఆ తర్వాత నేను వచ్చానో లేదో తెలుసుకోడానికి ఆమె స్టూడియోనించి ఫోన్ చేశారు. అప్పుడు నేను దాదాపు పావుగంటసేపు ఆమెతో ఫోన్‌లో మాట్లాడాను," అంది శ్రీదేవి "పట్నంపిల్ల" సెట్‌లో.



'మరో సీత కథ'లో కె. విజయ, గిరిజ

ముత్తయిదువలో విజయ విపరీతధోరణి

డాక్టర్ ఆనంద్ (రంగనాథ్)కి మనసిచ్చి పుచ్చుకున్న విజయ (జయలక్ష్మి) విధివశాత్తు సత్యం (బాలయ్య) భార్య అయింది ఆమె ఒంట్లో బాగుండకపోతే ట్రీట్‌మెంట్‌కోసం ఆనంద్‌ను పంపించాడు సత్యం.

"ఒంట్లో ఎలావుంది, విజయా ?" అంటూ వచ్చిన ఆనంద్‌ను విజయ గట్టిగా పట్టుకుంది. "ఆనంద్! యింతకాలం నా మనసొకటి – బ్రతుకొకటిగా గడిపాను. ఇకపైన ఆత్మవంచన చేసుకోలేను. మన ప్రేమను మరచిపోలేను," అంది.

ఆమె చేతిని విడిపించుకుంటూ, "విజయా! ప్రేమకు జీవం త్యాగమేగాని, స్వార్థంకాదు. నువ్విప్పుడొకరి ఇల్లాలివి," అన్నాడు ఆనంద్.

"అదెలా జరిగిందో మీకు తెలుసుగా ?"

"ఎలా జరిగినా పెళ్లి పెళ్ళే. కట్టుబాటు తప్పితే నగుబాటు తప్పదు. సంఘమేకాదు; చట్టం కూడా సమ్మతించదు."

"అలాగయితే ఆయనకు విడాకులు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. నీ అభ్యంతరం ఏమిటి ?"

"సారీ, విజయా! ఇష్టంలేకపోతే, మీ భార్యాభర్తల సంబంధాన్ని విడాకులిచ్చి విడదీసుకోవచ్చు. కాని, సత్యంగారితో నాకున్న అనుబంధం, ఆప్యాయత తెంచుకుంటే తెగిపోయేది కాదు. ఆయన దేవుడులాంటి మనిషి. అది నువ్వు అర్థంచేసుకోగలిగితే – అనుబంధంకన్నా ఆరాధన ఎంత గొప్పదో తెలుసుకోగలుగుతావు," అంటూ వెళ్లిపోయాడు ఆనంద్.

రవిగా హీరో కృష్ణ విశిష్టమైన పాత్రను ధరించే ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ "ముత్తయిదువ" వర్ణ చిత్రంలోని పతాక సన్నివేశాలు డిసెంబర్ 6 నించి 16 వరకు ప్రసాద్ స్టూడియోలో చిత్రీకరించారు. జయచిత్ర, నాగభూషణం, కాంతారావు, పద్మనాభం, త్యాగరాజు, రామ్మోహన్, జయమాలిని, రమాప్రభలతోపాటు మరో ముఖ్యభూమికలో చంద్రమోహన్ కనిపిస్తారని నిర్మాత జి. వెంకటరత్నం తెలియజేశారు. అప్పలాచార్య సంభాషణలకర్త. మహదేవన్ సంగీత దర్శకుడు. పి. బ్రహ్మానందరావు సహదర్శకుడు. విశ్వనాథ్‌రాయ్, చలం, కందస్వామి ఛాయ, శిల్పం, కూర్పులను నిర్వహించారు. కృష్ణమోహన్ సహకార దర్శకుడు. స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : ఎ. సి. త్రిలోక్‌చందర్; ఎం. ఎ.

"కమలమ్మ కమతం"లో ఆచారి అభయహస్తం

ప్రెసిడెంటు (గిరిబాబు), మునసబు (వంకాయల) గెస్ట్‌హౌస్‌లో కూర్చొనిఉన్నారు. ఆచారి (అల్లు రామలింగయ్య) వడివడి అడుగులతో రొప్పుతూ రొజుతూ వచ్చి, "చిలక దార్లో పడింది," అంటూ నృత్య ప్రదర్శన చేయబోయి – వృద్ధాప్యం అడ్డుపడడంతో ఆ ప్రయత్నాన్ని విరమించాడు. "మన చిలకేనండి... అరకురాణి... చండీరాణి... కమలమ్మ దారిలో పడిపోయింది."

"నీ దారిలోనా ?" మునసబు అడిగాడు.

"అలా వేరుచేసి మాట్లాడవద్దు. మన దారిలోనే. మన కిళ్లీకొట్టు గోవిందు దగ్గరనుండి ఒళ్ళు మరిగిపోయే పుస్తకాలు తెప్పించుకొని చదువుతోంది. సెక్స్ పుస్తకాలండి. కామం ప్రకోపించే పుస్తకాలు," అంటూ ఆచారి విరహంలో మెలికలు తిరిగిపోయాడు.

"ఆచార్లూ! మంత్రాలు చదవకు. సరిగ్గా చెప్పు!" చిరాకుపడ్డాడు ప్రెసిడెంటు.

"సరే–మానేశాను ఆ పుస్తకాలు చదివిందీ అంటే–పగ్గాలుపట్టి లాగినా ఆగదండీ కమలమ్మ. ఆ రాముడుగాడ్ని ఎలాగోలా అక్కడ్నించి తప్పించాలి. మనం కొంపలో అడుగుపెట్టి, అన్నగార్ని వెళ్లగొట్టాం. పిల్లాడు స్కూల్లో చేరాడు. ఈ రాముడుగాడినికూడా వెళ్లగొట్టామా– చిలక ఒంటరిదైపోతుంది. గోరింక కోసం పడిచస్తుంది," జోస్యం చెప్పాడు ఆచారి.

"ఆలోచన బాగానే ఉంది. ఎలా వీలుపడుద్దా అని..." ప్రెసిడెంటు సందేహం.


"నేను బతికేఉన్నాను కదటండీ? అమలు జరుపుతాను చూడండి," అంటూ ఆచారి అభయహస్తమిచ్చాడు.

ప్రత్యగాత్మ దర్శకత్వంలో అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించిన ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "కమలమ్మ కమతం" అతిత్వరలో విడుదల అవుతుంది. కృష్ణంరాజు, జయభాస్కర్, దాశరథి, జయంతి, పల్లవి, విజయలలిత, నిర్మల నటించారు. సి. ఎస్. రావ్ రచయిత. తాతినేని చలపతిరావు సంగీత దర్శకుడు. నిర్వహణ: ఎ. పూర్ణచంద్రరావు.




'ఇద్దరూ అసాధ్యులే'లో నాగభూషణం, హెలెన్.

వారణాసి విద్యాలయాలు



సంస్కృత విశ్వవిద్యాలయం

★



సరస్వతీ భవన్ గ్రంధాలయం

వారణాసి, కాశీ, బెనారెస్ అనే పేర్లతో పిలువబడే ఈ మహానగరం అనాదినుంచి ఆధ్యాత్మికంగానే కాక చారిత్రకంగా, విద్యావిషయకంగా కూడా ప్రసిద్ధిచెందింది కాశీ పండితులు అని మనం తరచు వింటూవుంటాం దేవాలయాలే కాకుండా విద్యాలయాలకు కూడా ఇది కేంద్రం

నగరం ఉత్తర దక్షిణాలుగా ఆరు మైళ్ళు, తూర్పు పడమరలు ఐదు మైళ్ళు ఆక్రమించి దాదాపు 6 లక్షల జనాభా కలిగివుంది. ఉత్తరాన ప్రఖ్యాత బౌద్ధ క్షేత్రం సారనాథ, దక్షిణాన మదనమోహనమాలవ్యాగారు స్థాపించిన కాశీ హిందూ విశ్వవిద్యాలయం వున్నవి

కాశీ హిందూ విశ్వవిద్యాలయాన్ని శ్రీ మాలవ్యాగారు స్థాపించారు ఈ విద్యానగర్ ఇండియాలో కెల్ల పెద్దదైన "రెసిడెన్షియల్ యూనివర్సిటీ" పదహారు వందల ఎకరాల వైశాల్యం కలిగి చుట్టూ దృఢమైన గోడతో ఒక రాచనగరులా వుంటుంది కేంద్ర స్థానంలో బిర్లాచే నిర్మించబడిన విశ్వనాథాలయం వుంది మూడు వందలమంది ఆంధ్ర విద్యార్థులు, ఎనభైమందికి పైగా ఆంధ్ర అధ్యాపక బృందం ఇక్కడ వున్నారు తెలుగు భాషకు ఇక్కడ ప్రత్యేక స్థానం వుంది దీనికోసం డాక్టర్ బయ్యా సూర్యనారాయణశర్మగారు ఎంతో కృషి చేశారు విశ్వవిద్యాలయం వివరంగా చూడాలంటే రెండు రోజులన్నా ఇక్కడ వుండాలి

ఏడడుగుల అనుబంధంలో

లక్ష్మి ఆక్రోశం

రామేశ్వరప్రసాద్ (ప్రభాకరరెడ్డి) పడక కుర్చీలో కాళ్ళుచాచుకుని చేరగిలపడి హుక్కా పీలుస్తున్నాడు పక్కనే ఆయన భార్య రాజేశ్వరీదేవి (కృష్ణకుమారి) వుంది ఇంతలో రంగనాథం (మిక్కిలినేని) కారులో వచ్చాడు "రండి బావగారూ, రండి కూచోండి," అని ఆహ్వానించాడు ప్రసాద్ రంగనాథం కొంచెం ముభావంగా అటు ఇటు చూస్తూ, "అల్లుడేడీ ? కనిపించడేం ?" అన్నాడు ప్రసాద్ ముందు తటపటాయించినా వెంటనే తమాయించుకొని, 'అల్లుడేం ఆడపిల్లటండీ ఇంట్లో కూచోడానికి ?" అన్నాడు లేని నవ్వు తెచ్చుకుని

ఇంతలో "నాన్నా !" అంటూ ఒంటిమీద నగలేమీ లేకుండా ఒట్టి నవ్వు ముఖంతో మెట్లు దిగి వస్తున్న కూతురు లక్ష్మి (జయసుధ) వంక రంగనాథం విభ్రాంతుడై చూస్తూ, "నీ మెళ్ళో నగలన్నీ ఏమయ్యాయ్ ?" అన్నాడు

"అదేమిటి నాన్నా ? నా నగలు పదిలంగా వున్నాయో లేవో చూడడానికే వచ్చినట్టు -- రాగానే అలా అడుగుతావేమిటి ?" అంది లక్ష్మి

జి. వి. జి. పేజీ

"నగలు చూడడానికికాదు లక్ష్మీ! నిన్నిక్కడి నుంచి తీసుకెడదామనే వచ్చాను డబ్బుకోసం పెళ్ళి చేసుకుని అతడు నిన్నిక్కడ వదిలేసి, ఇంట్లోంచి వెళ్ళిపోయాక ఇహ నువ్విక్కడెందుకమ్మా ? గడపలోకొచ్చిన సంబంధాన్ని కాదనలేకపోయాను ఘరానా సంబంధమని మోసపోయానుకాని, వీరి కపట నాటకాన్ని గ్రహించలేకపోయా," అన్నాడు రంగనాథం.

"నాన్నా ! వారు స్వార్థపరులేకావచ్చు కాని, కూతురింటికి వచ్చి, ఆమె దైవంగా భావించే భర్తనూ, మామగార్నీ దూషించే అనాగరికులూ, అహంకారపరులూ కారు వీరు గొప్పవారితో వియ్యమంది, నావారి గౌరవమర్యాదలు తెలుసుకోలేని వారికీ ఇంట్లో అడుగుపెట్టే అర్హతలేదు," అని లక్ష్మి అనేసరికి రంగనాథం నిర్ఘాంతపోయాడు. వెంటనే తేరుకుని, "నా దురుసుతనాన్ని క్షమించండి నా లక్ష్మి వివేకంతో నాకు కనువిప్పు కలిగించింది లక్ష్మీ ! నిన్ను మెచ్చుకోవాలి .. నేనెంతో ఆనందంతో వెడుతున్నా దైవం కరుణిస్తే, మళ్ళీ పండక్కి నిన్నూ, నీ భర్తనూ ముచ్చటగా తీసుకెడతా .. వస్తా !" అంటూ నిష్క్రమించాడు

దీపక్ దర్శకత్వంలో కాళంగి వెంకటేశ్వరరావు సమర్పించే బాబూ ఇంటర్నేషనల్‌వారి "ఏడడుగుల అనుబంధం" చిత్రానికి కె. ఎస్. రామకృష్ణ నిర్మాత సత్యదపట్న సూరి మాటలు రాశారు చక్రవర్తి సంగీత దర్శకుడు దేవరాజ్ ఛాయాగ్రాహకుడు విడుదలకు సిద్ధంగావున్న చిత్రమిది

సొమ్మొకడిది – సోకొకడిది

"కమలహాసన్ తొలిసారిగా ద్విపాత్రాభినయం చేస్తూ, తెలుగు సంభాషణలు తానే చెప్పడం; మద్రాసు హార్బర్ వద్ద ఓడల మీద పతాక సన్నివేశాల చిత్రీకరణ, రచయిత సి ఎస్. రావ్, పాత్రికేయులు రావి కొండలరావు, కూచి గోపాల కృష్ణ నటించడం – మా చిత్రంలో విశేషాలు," అని తెలియజేశారు ఎస్. బి. ఎస్. ఫిల్మ్స్ పతాకంలో బి రాధామనోహరి నిర్మించిన "సొమ్మొకడిది–సోకొకడిది" వర్ణ చిత్రం దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు జయసుధ, రోజారమణి, జయ, పండరీబాయి, ప్రభాకరరెడ్డి, కాంతారావు, సారధి ఇతర పాత్రధారులు. జంధ్యాల మాటలు, వేటూరి పాటలు రాశారు. రాజన్ నాగేంద్ర సంగీత దర్శకులు "ఈ చిత్రంలో ఆర్టిస్టులకు మేకప్ లేకపోవడం మరో విశేషం" అన్నారు ఛాయాగ్రాహకుడు బాలు మహేంద్ర.

కాశీ విద్యాపీఠాన్ని జాతీయ మహావిద్యాలయం అని కూడా అంటారు. శ్రీ శివప్రసాద్‌గుప్త దీన్ని స్థాపించారు. ప్రముఖ తత్వవేత్త డాక్టర్ భగవాన్‌దాస్ దీనికి తొలి ప్రిన్సిపాల్. ఆచార్య నరేంద్రదావు, శ్రీ శ్రీప్రకాశ, డాక్టర్ సంపూర్ణానంద్ దీనిలో పని చేసినవారే జాతీయోద్యమంలో పాల్గొన్న మహామహులు ఎందరో ఇక్కడే తయారై వెళ్లారు. కీ॥ శే॥ లాల్‌బహద్దూర్‌శాస్త్రి, శాస్త్రి పట్టా పుచ్చుకున్న విద్యాపీఠం ఇదే. వారణాసి కంటోన్మెంట్ స్టేషన్ నుంచి హిందూ యూనివర్సిటీకి వెళ్లే మార్గంలో వుంది ఇదే మార్గంలో శ్రీ శివప్రసాద్‌గుప్తచే నిర్మించబడిన భారతమాత మందిర్ వున్నది. ఇందులో భారతదేశ స్వరూపం నిమ్నోన్నతాలతో చిత్రించబడివుంది.

సంస్కృత విశ్వవిద్యాలయాన్ని డా॥ సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయం అని కూడా అంటారు ఇది నగర మధ్యభాగంలో వుంది ఇక్కడ గురుకుల సంప్రదాయంలో విద్యాబోధన జరుగుతుంది. వేద, ఇతిహాస, పురాణ, జ్యోతిష, మీమాంస, న్యాయ, వేదాంత శాస్త్రాల అధ్యయనంతోబాటు రాజకీయ, ఆర్థిక, సామాన్య, సాంఘిక, వైద్య శాస్త్రాలు కూడా నేర్పబడతాయి. సంస్కృత, పాళీ, ప్రాకృత, టిబెట్టియన్, చైనీస్, ఫ్రెంచి, జర్మన్, ఆంగ్లం, హిందీ భాషల అధ్యయనానికి గూడా యిక్కడ వీలు కల్పించారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు దేశ విదేశాల్నించి ప్రతి ఏటా పదివేలమందిదాకా పరీక్షలకు హాజరవుతూవుంటారు అనుబంధ కళాశాలలు, పాఠశాలలు ఎన్నో వున్నాయి

ఈ ఆవరణలోనే సరస్వతీ భవన్ గ్రంధాలయం వుంది అనేక వ్రాతప్రతులు ఒకటిన్నరలక్షకు పైగా అరుదైన గ్రంథాలెన్నో వున్నాయి.

ఈ భవనం వెనుక భాగంలో ఏకశిలాస్థంభం, గాంధి, టాగూర్, శిల్పాలు చూడతగ్గవి. నూతన శిల్పాలెన్నో ఇంకా ఈ ఆవరణలో వున్నాయి.

భారత కళాభవన్ లేక నాగరీ ప్రచారిణీ సభ నగరం మధ్యలో జనరల్ పోస్టాఫీసుకు ఎదురుగా వుంది హిందీ సాహిత్య గ్రంధాల ప్రచురణలో అగ్రస్థానం వహించిన సంస్థ. 1920లో స్థాపించారు వేయి పడగలు గ్రంధాన్ని అనువదించి నందుకుగాను మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు సన్మానం జరిపింది ఈ సంస్థవారే. ఈ భవనంలోనే ఒక ప్రదర్శనశాల కూడా వుంది.

టూరిస్టులు ముఖ్యంగా చూడాల్సిన ప్రదేశాల్లో ''తులసీమానస మందిర్''. ఇందులో పురాణ కధల్లోవి కొన్ని సన్నివేశాలను విగ్రహాలతో అలంకరించారు. విద్యుత్‌మోటార్లు, టేప్‌రికార్డుల ఏర్పాటుతో విగ్రహాలు పాడుతూ, నడచివెళ్తున్నట్లుగా చక్కగా ఏర్పాటు చేశారు. 1590 జయపూర్ మహరాజా నిర్మించిన నక్షత్రశాల, సుప్రసిద్ధ విశ్వనాథాలయం, అన్నపూర్ణ, విశాలాక్షి, దుర్గ, కాలభైరవ, గౌడీబాయి, తులసీదాస నిర్మిత సంకటమోచన ఆంజనేయ ఆలయం ఆస్తిక మహాశయులు దర్శించతగ్గవి. గంగకు ఆవలితీరాన వ్యాస కాశీ, కాశీరాజు కోట దర్శనీయాలు.

సారనాధ.

కాశీనుంచి సిటీబస్సులో సారనాధ చేరవచ్చు. ఇక్కడ బౌద్ధ స్థూపాలు, మూలగంధకూటి విహారం, జింకల పార్కు, మ్యూజియం దర్శనీయాలు ప్రఖ్యాతిగన్న అశోక స్థంభం, దీనిమీద సింహాలు, అశోకచక్రం ఇక్కడివే. పాళీ భాష అధ్యయన సంస్థ ఇక్కడ వుంది. కాశీనగరం వివరంగా దర్శించాలంటే వారం రోజులైనా ఇక్కడ మకాం వేయాలి.


మాటలు బొమ్మలు :

ఏలేశ్వరపు నరసింహారావు ★



శ్రీ హిందూవిశ్వవిద్యాలయం, ముఖద్వారం

★



శ్రీ కాశీ విద్యాపీఠం

గోపీకృష్ణా ఇంటర్నేషనల్ వారిచిత్రం

ఈరంకిశర్మ దర్శకత్వంలో చేగొండి హరిబాబు సమర్పించే తాజా చిత్రం హైదరాబాద్‌లోని కొన్ని భవనాలలో చిత్రీకరింపబడినట్లు తెలియ జేశారు నిర్మాత వలసాని గోపి నారాయణరావు, మాధవి, చిరంజీవి, వంకాయలు, హేమసుందర్, పల్లవి, హంస, మల్లాది విజయలక్ష్మి, జానకి, పి ఎల్ నారాయణ తారాగణం. సి.ఎన్. రావ్ రచన, విశ్వనాధం సంగీతం, రఘునాధరెడ్డి ఛాయ తెర వెనుక హంగులు ''ఈ చిత్రానికి 'కుక్కకాటుకి చెప్పుదెబ్బ' అన్న పేరు కరెక్ట్‌గా సూటవుతుంది,'' అన్నారు డైరెక్టర్ ఈరంకి శర్మ.

సులక్షణాపండిట్

అవలక్షణమైన జవాబు

''నాకు ఏమాత్రం తీరుబడిదొరికినా దినపత్రికలను చదువుతాను,'' అన్న హిందీ తార సులక్షణాపండిట్‌ను ఒక పాత్రికేయుడు ''అయితే, రాజ్‌నారాయణ్ గురించి మీ అభిప్రాయం ఏమిటి ?'' అని అడిగితే, ''ఇంతవరకు ఆయన పిక్చర్లలో నేను నటించలేదు. ఆయన గురించి ఏం చెప్పగలను ?'' అందట. ✿

(గత సంచిక తరువాయి)



[ఇంకా వుంది]

కళ్ళకు కాటుక రేఖ ముఖాన మెరిసే కుంకుమ బొట్టు,
సిగలో ముద్దబంతి పూలు పళ్ళంతా పయ్యారి విమల్
పరికిణీ, ఓణీ. వచ్చింది సంక్రాంతి శోభ

సంక్రాంతికి విమల్ వారి కానుక



విమల్ పరికిణి కోఆర్డినేట్స్ ప్రతి విమల్ రిటైల్ షాపుల్లోను, ఇతర ప్రసిద్ధిగాంచిన బట్టల దుకాణాలలోను లభించును.

ప్రశ్నావళి!

కె. రామలక్ష్మి

వి. ఎస్. — జనగామ

ప్రజలు ఈ కలియుగంలో ప్లాస్టిక్ పూవుల వలె మారడానికి కారణం ఏమిటి?

★ జీవన వేగం.

నారిలేని యిల్లు ఎటువంటిది?

★ నారిలేని విల్లు లాంటిదే!

జగదీశ్ — కర్నూలు

ఓల్డు యీజ్ గోల్డు అన్నారు. మరి అందరూ కొత్తవాటి కొరకే పరుగులు తీస్తారెందుకని?

★ కొత్త నోవల్టీ కనుక.

వి. ఎస్. ఎస్. — మద్రాసు

ప్రతిసారీ చూస్తున్నాము. మీరు లేఖలో ఆడవారి ప్రసక్తి వచ్చినపుడు జవాబులో ఆడువారికే మద్దతు యిస్తున్నారు. మీరేమైనా స్త్రీజనోద్ధరణ కార్యక్రమం చేపట్టారా?

★ లేదే ఎందుకొచ్చిందా అనుమానం-మీతో పాటు నేనూ స్త్రీ, రాయివిసర లేదనా?

పి హెచ్. సి. ఆర్. — అనకాపల్లి

రామలక్ష్మిగారూ, మగవాడు దిగజారుతూ ఆడది కానవసరం లేదు......

★ బాగా చెప్పారు! దిగజారినంత మాత్రాన ఆడది కాగలడా ఏమిటి?!

డి ఎల్. — కావలి

ఎందుకండీ మీరంటే చాలా మందికి కోపం? ఉన్నమాట అంటారని అందరూ ఆమెనలా అనుకుంటారని నేను వాదిస్తాను

★ అనవసర కంఠశోష దేనికి లక్ష్మీ? చాలా మందికి కోపం వచ్చినా, నన్ను అహంకారి అన్నా-ఏం మిగిలింది? తిట్లే దీవనగా పెరుగుతున్నాను!

వి. ఆర్. ఆర్. - కలకత్తా

మానవునికి మంచిగాని చెడుగాని ఎలా కల్గుతుంది?

★ చేతలవల్ల; మాటలవల్ల.

వి. ఆర్. ఆర్. — కలకత్తా

భార్యపోతే మగవాడు పెళ్ళికొడుకవుతాడు. అదే అవకాశం స్త్రీకి ఎందుకు లేదు?

★ ఎందుకుండదు వుంటుంది కాని స్త్రీ వితంతువైనా పిల్లల తల్లి అయితే-వారికే జీవితాన్ని అంకితం చేయాలనుకుంటుంది-బాధ్యతలు ఆమె మోస్తుంది కనుకనే-భార్య అవుతోంది! పిల్లల తండ్రినైనా కన్నెపిల్ల చేపట్టి-ఆ సంసారాన్ని ఆదుకుంటుంది. కాని పిల్లల తల్లిని ఆదుకుని అండగా నిలబడ్డానికి ముందుకు వచ్చే మగవాళ్లు తక్కువకదా?

టి. ఏ. ఆర్. ఎమ్. - గుడివాడ

అటునమ్ముకున్న ఆదర్శాలను ఆచరించలేక ఇటు కన్నవాళ్ళను కాదనలేక మధ్య నలిగే యువతరానికి మీరిచ్చే సలహా?

★ ఆదర్శాలు కొన్నేళ్ళు గూట్లో పెట్టి-చదువు ముగించాలి. ఆ చదువు-వృత్తికి పనికొచ్చేదిగా ఎన్నుకోవాలి "మా నాన్న ఇంజనీరు నేను అంతే" అనుకోకుండా వుండాలి చదువు ముగించి సంపాదన ప్రారంభించేదాకా పెళ్ళి మాట తలపెట్టకూడదు-పెళ్ళి ఆర్థిక బాధ్యత కనుక. అప్పుడు మీ ఆదర్శాలను విడిచి బయటికి తీస్తే-నెమ్మదిగానేనా అందుకొనే-అవకాశాలు లభిస్తాయి. ఇటు తల్లి తండ్రులని, అటు ఆదర్శాలని కష్టపెట్టామన్న బాధ వుండదు.

జె. ఎఫ్. - ఒంగోలు

కె.రా. గారూ అన్నివిధాల స్త్రీకి న్యాయం చేకూర్చే మీకు మీ యింట్లో న్యాయం జరుగుతూందా!

★ నిస్సందేహం పాప్నిస్! ఇంటగెలిచి రచ్చకెక్కిన దాన్ని నేను.

జె. బి. ఆర్. - మొలగవల్లి

వీపుమీద గాయాన్ని చూసేందుకు రెండద్దాలు కావాలి. మనసులో గాయాన్ని చూసేందుకు?

★ అద్దమే కాదు. కళ్ళు కూడా అక్కర లేదు.

పి. జె. ఆర్. - ఖర్గపూరు

ఏమండోయ్ కె.రా. గారూ, మీకు వంట వార్పు ఏదైనా వచ్చునా?

★ రాదు! అయితే వండి పెడితే సరదాగా ఆప్యాయంగా వడ్డించగలను. అదీ నేర్పేకదా!

పి ఎన్. ఆర్. - పాతపట్నం.

కె.రా. గారూ ఈ మధ్య నాకు కలలో మీరు ఉరికంబం ఎక్కినట్లు కనిపించారు. ఏం తప్పు చేశారు తల్లీ?

★ అదేనేనూ ఆలోచిస్తున్నాను రావుగారూ! ప్రస్తుతం ఎన్నికల్లో నిలబడాలని చూడలేదు. పోనీ పరువు తీయడానికి కొడుకైనా లేడు-ఎందుకబ్బా యీ రావుగారికిలాంటి కలవచ్చిందని... ఓ మానసిక శాస్త్రవేత్తని చిలక జోస్యంలాగా ప్రశ్నవేశా- ఆలోసజెషన్ కాబోలు! తను చేసిన దాన్ని పరాయివాళ్ళ మీదని నెట్టేలాగా మనస్సుని తర్ఫీదు చేసి వుంటాడు మహానుభావుడు! అన్నారా చిలకగారు! కాస్త జాగ్రత్త పడండి-ఎవరినేనా చంపి పుణ్యం కట్టుకున్నా ఉరికంబం ఎక్కకుండా చూసుకోండి!

ఎస్. ఎ కె. - శ్రీరంగాపురం.


అవ్వగారూ అఖిలాంధ్ర ప్రజలు ఏకగ్రీవంగా కోరుకునేదేమిటో చెప్పకలరా?

★ ఇది బామ్మగారి పేజీ ప్రశ్న కాబోలు! ఏముంటుంది నాగేశ్వరరావింకా అద్భుతమైన స్టెప్సుతో ముగ్గురు హీరోయినులతో నటించాలనో, ఎన్.టి.ఆర్. మహాభారతం తీస్తూ పంచపాత్రధారణకు మించి ధరించి అభిమానులను తర్పణ చేయాలనో-తెలుగు తెర హీరోలంతా కలిసి ఒకే సినిమాలో నటించాలనో-వుంటుంది. మనవాళ్ళకి అంతకు మించిన నేషనల్ స్పిరిట్‌గాని రాష్ట్రీయ స్పిరిట్‌గాని వుంటుందంటారా!

హెచ్. ఎస్. టి. — సికింద్రాబాదు.

మానవుని బుద్ధి ఎందుకు చంచలం అయింది?

★ కోతి నుంచి పెరిగిన మెదడు కనుకనేమో చిట్టితల్లీ.




బి. వి. ఆర్. — హైదరాబాదు
నా సర్వస్వం నాకేమి. ఎలా వుంది?
★ బాగుంది. లేనిదాన్ని పోగొట్టుకోవడం ఎవరి తరం కాదు!

ఆర్. టీవ్. — నందిగామ
అక్కయ్యా మనసే మనిషికి ప్రమాదమా?
★ మనసు లేని మనిషి వుండడు చిట్టి తల్లీ, అంచేత ప్రమాదమైనా తప్పదు.

బి. జి. టీవ్స్. — హైదరాబాదు.
ఎం. జి. ఆర్. ముఖ్యమంత్రిగా వుంటూ సినిమాలలో ఇంకా నటిస్తానంటారెందుకు?
★ జీతం చాలదని! ట!

బ్లాక్



అలహరి రంగసూరి

“అయితే! ఒక రూపాయి యివ్వండి.”

“ఎందుకు?” — ఆలోచనగా చూసింది.

“చెబుతానుగా! యివ్వండి!”

“చెబితేగాని యివ్వను.”

“ఎందుకో చెబితే మీరు రూపాయి యివ్వకపోవచ్చు”—అమాయకంగా నవ్వాడు.

“ఎందుకో చెప్పక పోయినా యివ్వనుగా”

“మీకు నమ్మకం వున్నా లేకపోయినా నాకు మాత్రం వుంది. ఆ ఆశతోనే ప్రతీ నెలా లాటరీ టిక్కెట్లు కొంటుంటాను. ఇంతవరకు ఫలించలేదనుకోండి. కాని ఎందుకనో యీసారి బంపర్ ప్రైజ్ 12 లక్షలు నేనే కొట్టేస్తాననిపిస్తుంది. ఈ జీతం విగా మొదటి సంపాదన కదూ!

“ఈ జీతం విగా మొదటి సంపాదనను కుంటాను.”

“అవును” —డబ్బు లెక్క పెట్టు కుంటుంది మనీత. అనిర్వచనీయమైన ఆనందం తొంగిచూస్తుండగా గర్వంగా సురేష్‌ను చూసింది.

—అతని కళ్ళల్లోకి సూటిగా చూసి తనూ నవ్వింది.

“మీరు చాలా గట్టివారే! సరేచెబుతాను. ముందీ మాట చెప్పండి మీకు అదృష్టం మీద నమ్మకం వుందా?”

లేదని తలూపింది.

అదృష్టం కలిసి వచ్చే సందర్భాలు కూడా యిలాంటివే! అందుకే మీతో జాయింట్ టిక్కెట్టు కొనాలనివుంది. ఏదీ దయచేసి ఒక రూపాయి యివ్వండి నారూపాయితో కూడ కలిపి ఒక టిక్కెట్టు కొంటాను. మన పంట పండిందో చెరో ఆరులక్షలు...”

“చూడండి! సురేష్! మీ అమాయకత్వానికి నాకు జాలిగావుంది నా అదృష్టం మీద నాకు నమ్మకం లేదు నేను పరమ దరిద్రురాలిను. నేను పుట్టిన తరువాతనే మా ఆస్తంతా కర్పూరంలా కరిగిపోయిందట. లాటరీ ఎలగూరాదు. అప్పుడు నన్ను మీరు తిట్టుకుంటారు.”

“ఎంతమాట, తిట్టుకోవటమా! అది యీ జన్మలో జరగని పని. అదృష్టం అనేది ఎప్పుడో ఒకప్పుడు వెతుక్కుంటూ వస్తుంది. అది మన నీడనే దాగుడు మూతలు ఆడుతూ వుంటుంది. దాన్ని వల వన్ని మనం పట్టుకోవాలి అందుకు నిరంతరం ప్రయత్నిస్తూ వుండాలి ఒకవేళ రాలేదనుకోండి తిట్టుకోవాల్సిన పనేముంది. మళ్ళీ ప్రయత్నిస్తాం. అంతే” తేలికగా నవ్వాడు.

“సరే! తీసుకోండి!” రూపాయి యిచ్చేసి తలా ప్రత్యేకంగా గబగబా నడుచుకుంటూ బయటపడింది

తనకీరోజు చాలా పవిత్రమయింది. తన తొలి సంపాదన అందుకున్నరోజు. రోజంతా తను చంద్రమండలం వెళ్ళినంత గొప్పగా ఫీలయింది. కాని సురేష్ అదృష్టం గురించి మాట్లాడిన తరువాత తన్నెవరో అమాంతం పాతాళానికి తొక్కేసినట్లని పించింది. ఆలోచనల సుడిగుండాల నుంచి గతస్మృతులు ముసురుకొస్తున్నాయి.

తను పుట్టిన సంవత్సరమే తన తండ్రికి వ్యాపారంలో లక్షలక్షలు నష్టం వచ్చింది. తను పుట్టిన తరువాతనే ఆస్తంతా తెగనమ్మవలసి వచ్చింది. ఆ తరువాత కుటుంబమంతా చిన్నాభిన్నమయిపోయింది. దీనంతటికీ తన పుట్టుకే కారణమని యింట్లో అందరి అభిప్రాయం. తనెదురుగా వస్తే ఏ పని సక్రమంగా జరగదని వాళ్ళ నమ్మకం. తన బాల్యం సూటీ పోటీ మాటలతోనే గడచిపోయింది.

తనతోబాటే పనిచేస్తున్న సురేష్ తన అదృష్టం గురించి మాట్లాడుతూ వుంటే

ప్రపంచమంతా వింతగా తోచి, వికసించిన మనస్సుతో బస్సెక్కింది.

"సునీతా దేవీ !..."

బస్సు దిగి ఆఫీసు వైపుగా నడిచే కాళ్ళకు బ్రేకులు పడ్డాయి. వెను దిరిగి చూసింది

—సురేష్ నవ్వుతూ వచ్చాడు.

"అమ్మయ్యా! మీరు కలుస్తారో లేదో నని కంగారుపడి పోయాను. ఈ రోజు మీరు ఆఫీసుకి శెలవు పెట్టాలి."

ఎందుకన్నట్లుగా చూసింది.

"నేనో చిక్కు సమస్యలో యిరుక్కున్నాను. మీరు పరిష్కార మార్గం చూపించాలి."

"నేనా!"

"అవును ! మీరే!"

"ఆఫీసులో మాట్లాడుకుందాం."

"అక్కడ లాభంలేదు. అలా హోటల్లో కూర్చుని తీరిగ్గా మాట్లాడుకుందాం. ఎందుకలా సందేహిస్తున్నారు. నా మీద నమ్మకం లేదా?"— ఎంతో ఆత్మీయంగా అడిగాడు

"అదేంకాదు. నేను క్రొత్తగా ఆఫీసులో చేరి మూడు నెలలన్నా కాలేదు. మరి శెలవు యిస్తారో లేదో?"— సందేహంగా చూసింది.

"ఇస్తారండి. తప్పకుండా యిస్తారు. నేను హామీ యిస్తున్నానుగా. రండి. ప్లీజ్"

"సరే! పదండి."

ఇద్దరూ నెమ్మదిగా వెళ్ళి హోటల్లో మూలగా సీట్లు చూసుకుని కూర్చున్నారు.

సర్వరు వచ్చి నిలబడ్డాడు.

"ఏం తీసుకుంటారు?"— అడిగాడు సురేష్

"ఏమీ తీసుకోను. యిప్పుడే నాష్టాగా భోంచేసి వస్తున్నాను."

"నాకోసం మీరు తీసుకోవాలి" చిన్నగా రిక్వెస్టు చేసాడు.

"అయితే లిమ్కా తీసుకుంటాను."

"అంతేనా ?"

"అంతే !"

"సరే !...రెండు లిమ్కాలు పట్టా !" ఆర్డరిచ్చాడు సర్వరుకి.

"ఇంతకూ మీ సమస్యేమిటో చెప్పారు కాదూ !" సునీతే సంభాషణ ప్రారంభించింది.

సురేష్ కాసేపు ఏమీ మాట్లాడలేదు. ఏదో మాట్లాడాలని పెదవి విప్పి అంతలోనే ఊరుకుంటున్నాడు. సునీతను సూటిగా చూడలేక పోతున్నాడు.

"చెప్పండి! మీ సమస్యేమిటో ?" — మళ్ళీ అడిగింది.

"నా గురించి మీ అభిప్రాయం ?" అడిగాడు.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక
పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు,
గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్,
హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

"ఏమీలేదు!"

"లేదా!" తల త్రిప్పి శూన్యంలోకి చూస్తున్నాడు.

"మీ గురించి నన్ను అభిప్రాయం అడగటంలో మీ వుద్దేశ్యమేమిటో నాకు అర్థం కావటంలేదు" నిశితంగా అతని కళ్లల్లోకి చూసింది.

"అబ్బే ఏంలేదు. నేనో దురదృష్టవంతుడ్ని. నాకు నా అనేవారెవరూ లేరు. పుడుతూనే తలీ దండ్రులను పోగొట్టుకున్నాను. నన్ను కన్న మూడ రోజులకు హాస్పటల్నించి వస్తున్న మా టాక్సీ కి ఏక్సిడెంటయింది. నేనెంత అదృష్టవంతుడ్నో, అమ్మా నాన్నా, టాక్సీ డ్రైవరూ అంత దురదృష్టవంతులు. నేను తప్ప అంతా చనిపోయూరు..."

సర్వరు డ్రింక్సుతెచ్చి బల్లమీదుంచాడు.

"మీరు నవ్వుతూ గడిపే జీవితం వెనుక యింత విషాదం వుందా?"

సురేష్‌ను చూసి జాలిపడింది.

"నా జీవితమో విషాదమని నే నేనాడూ అనుకోలేదు. కేవలం జీవితనే అనుకున్నాను. అందుకే బ్రతక గలిగాను. ఎవరెవరు నన్ను పెంచారో, ఎలా పెరిగానో నాకు గుర్తు లేదు. కానీ వారాలు చేసుకుని చదువుకుని డిగ్రీ సంపాదించాను. ఇప్పుడో వుద్యోగస్తుడ నయ్యాను..."

"సో! సారీ..."

"ఎందుకూ! ఉద్యోగస్తుడ నయినందుకా?" నవ్వాడు.

"ఛా! కాదు...మీరిన్ని కష్టాలు పడినందుకు!!

"సరే! డ్రింక్సు తీసుకోండి."

లిమ్కా తన ముందుకు తోసాడు.

"ఇంత కాలం నే నివన్నీ కష్టాలనుకోలేదు సునీతా! అలా అనుకుని వుంటే నేను బ్రతక గల్గేవాడినే కాదు కష్టాలనే ముళ్ళు గ్రుచ్చుకున్నా, సుఖాలనే భోగాలు గొడుగు పట్టినా జీవితం జీవితమే! దాని ధ్యేయం, గమ్యం— ఎప్పుడూ సాగి పోవటమే! అని యిన్నాళ్ళూ అనుకున్నాను కాని యిప్పుడు నన్నో సమస్య పట్టి పీడిస్తుంది. నేను, నా సంపాదన, ఆఖరికి నా జీవితం ఎవరి కోసం"— ఆవేశంగా అడిగాడు.

"మీ కోసం..."

"అంటే?"

బ్యాడ్లక్

"అంటే... మీరు మీ జీవితం కోసం. మీ జీవితం మీ సంపాదన కోసం... మీ సంపాదన మీ సుఖం కోసం..."

"కేవలం నా ఒక్కడి కోసమే అనుకుంటే నా బ్రతుక్కి అర్థం లేదు."

"అయితే ఎవర్నయినా పెళ్ళి చేసుకోండి."

"తాడూ- బొంగరమూ లేని నన్నెవరు చేసుకుంటారు?"

ప్రయత్నించండి. తప్పకుండా దొరుకుతారు."

"మిమ్మల్ని యిప్పుడు యిలా తీసుకొచ్చి మాట్లాడటం ఆ ప్రయత్నంలోని భాగమని మీకు అనిపించటం లేదా సునీతా?"— దీనంగా అడిగాడు.

"వాట్ నాన్సెన్సు యూ ఆర్ టాకింగ్... నీవేదో సభ్యత కలవాడవని స్నేహితుడిగా తలచి నీవు ప్రాధేయపడితే యిలా వచ్చాను. అంతేగాని యిలా బిహేవ్ చేస్తావని తెలిసివుంటే అప్పుడు నీకు తగిన గుణపాఠం నేర్పి వుండేదాన్ని. స్టుపిడ్..."

లేచి గబగబా బయటకు వచ్చింది.

హడావుడిగా బిల్లు పే చేసి సురేష్ పరిగెత్తుకుంటూ వచ్చి సునీతను కలిసాడు.

"సారీ! సునీతా! క్షమించు. ఇంకా చెప్పాల్సింది చాలా వుంది. ప్లీజ్..."

"డోంట్ హంట్ మి... నలుగుర్ని పిలిచి అల్లరి చేస్తాను" బెదిరించింది.

"పోనీ పిలవండి... నే చెప్పాలనుకున్నది ఆ నలుగురు సమక్షంలోనే చెప్తాను."


ఆగి కళ్ళెరజేసి చూసింది.

"సునీతా! ప్లీజ్ నన్ను అపార్థం చేసుకోకు మీకు గుర్తుందా మీరు మొదటి జీతం తీసుకున్నరోజున మీ దగ్గర రూపాయి తీసుకున్నాను... అది..."


"నీవేమీ యివ్వనక్కర్లేదు..." ఈసడింపుగా చూసింది.

"అది రూపాయిగానే వుంటే యివ్వవలసిన అవసరం లేదు. కానీ అది మీ వాటాగా ఆరులక్షలయి కూర్చుంది. ఇదిగోండి 12 లక్షలరూపాయలకు చెక్కు. ఇందులో మీ వాటా ఆరులక్షలున్నాయి. నేను ఎన్నోసార్లు లాటరీ కట్టాను. అన్నిసార్లూ ఫేయ్యాను. ఎందుకో మిమ్మల్ని చూసినప్పట్నుంచీ మీతో జాయంటుగా లాటరీ కట్టాలనిపించింది. అనుకున్నట్టుగానే అదృష్టం కలిసివచ్చింది. యీ కలిసొచ్చిన అదృష్టంలో మీరు నా భాగస్వాములు. అలాగే నా జీవిత భాగస్వామినిగా పాలు పంచుకునేందుకు మీకేలాంటి అభ్యంతరమూ లేకపోతే యీ డబ్బు మొత్తం పన్నెండు లక్షలు మీ పేర బ్యాంకులో వేద్దామనుకున్నాను. బ్యాడ్లక్. నేను దురదృష్టవంతుణ్ణి సునీతా! పదండి. మీ వాటా ఆరు లక్షలు మీకు యిచ్చేస్తాను. మీ డబ్బు మీకు అందజేయటానికే మిమ్మల్ని యీ రోజు కలవు పెట్టమన్నాను."

సునీతకు మాట పెగలటంలేదు. అతన్నే చూస్తూ నిలబడి పోయింది.



అక్క



మురారి సుబ్బారావు

'అక్క' నాకన్నా ఆరేళ్ళ ముందు పుట్టి దాని జీవితం ఇలా ముక్కలవడం కళ్ళారా చూస్తూ చేతకాని వాడిలా గడపాల్సిన దుర్భరస్థితి, నాతోపాటు పంచుకున్న అక్క, మాణిక్యం. అదినిజంగా మాణిక్యమే.

'మాణిక్యం' అక్క నోరారా 'తమ్ముడూ' అని పిలిచేది, పిలవ గలిగేది నన్నొక్కణ్ణే! మిగతా వాళ్ళెవ్వరూ ఆ వరుసకు సరిపోరు. కాదు కాదు అలా పిలవడం వాళ్ళకవమానం.

అక్క మంచి చెడ్డలు చూడవలసిన వాణ్ని దానికేకష్టమొచ్చినా రక్తసంబంధం వున్న వాడిగా ఓదార్చ వలసిన వాణ్ని నేనే. కానీ ఇలా రక్తం చల్లబడినట్లు ఏమీ చేత గాక విస్సహాయింగా నిలబడమని భగవంతుడు నా నుదుట రసిన రాతలు .. భగవాన్... అవి రాతలు కావు రంపపు కోతలు.

అక్క మెళ్ళో తాళికట్టేడు బావ. అది తాళి కాదు పాశం... యమపాశం... అక్క ఎందుకిలా రోజు రోజుకీ పతనం అయిపో తోందో నాకర్థం గాదు.

అమ్మ మంచిది. చాలా మంచిది. అందుకే అయ్య అమ్మనొదిలేశాడు. అందుకు కారణం ఇప్పటికీ నాకు తెలీదు. అమ్మకి నేను పుట్టక ముందు ఇద్దరు అక్కలు నా తరువాత ఓ తమ్ముడు పుట్టేక అయ్య అమ్మనొదిలేసినా అమ్మ మమ్మల్ని చంపి తను చచ్చిపోలేదు. తను చచ్చేలా చాకిరీ చేసి మేం చావకుండా కాపాడింది.

అక్కలిద్దరూ పుష్పవతులయ్యారు. అప్పటికి అదేంటో నాకు తెలీదు. ఎవరెవరో మగాళ్ళు మా యింటి కొచ్చేవారు. ఏవేవో మాట్లాడేవారు ఏవీ అర్థమయ్యేవి కావు. ఒక్క పెద్దక్క పేరు తప్ప. వాళ్ళంతా వచ్చినప్పుడల్లా అమ్మ ఏడ్చేది. అక్క లిద్దరూ బిక్కచచ్చి పోయేవారు. చివరకు అమ్మ వాళ్ళడిగిన దానికి ఒప్పుకుందిట. వెయ్యి రూపాయిలు అమ్మకిచ్చివెళ్ళిపోయారు వాళ్ళు. 'రేపు నీకు కన్నెరికమే' అని అమ్మ అక్కతో చెప్పి బాధ పడినప్పుడు అర్థంగాక పోయినా నాకూ ఏడుపొచ్చింది. మర్నాడు

దగ్గు గప్‌చిప్



వచ్చేసింది
నమ్మకమైన మందు
కొత్త ప్యాక్‌లో

గ్లైకోడిన్ అలాంటి, యిలాంటి మామూలు దగ్గు మందుకాదు. భారత దేశంలో దగ్గు చికిత్సకోసం వాడే మందులలో దీనిది ప్రథమ స్థానం.

గ్లైకోడిన్ అన్ని రకాలైన దగ్గులనుంచీ శమనాన్నిస్తుంది.

- మెదడులో, దగ్గాలని అనిపించే కోరికను కలగనివ్వదు.
- ఛాతీలో, పట్టుకునేలాంటి అసౌకర్యాన్ని దూరంచేసి విశ్రాంతినిస్తుంది.
- గొంతులో, గరగరలాడటంనుంచి ఉపశమనం యిస్తుంది.
- ఊపిరితిత్తుల్లోని, కఫాన్ని బయటకు తెచ్చేస్తుంది.

బాధపెట్టి, అసౌకర్యపరిచే అన్ని రకాల దగ్గులనుంచి శమనానికి గ్లైకోడిన్‌ని విశ్వసించండి

Alembic

అలెంబిక్—డాక్టర్లకు వీరి మందులపై విశ్వాసం ఉంది.

గ్లైకోడిన్ దగ్గుల్ని తగ్గించడంలో భారతదేశంలో ముందడుగు.

everest/78/ACW/236-II

పెద్దక్క ఇంట్లో కనపళ్ళేదు. పెద్దక్కతో బాటే వాళిచ్చిన వెయ్యి రూపాయిలు అగ పళ్ళేదు. అక్క ఎక్కడికి వెళ్ళిందో నాకు తెలీదు. అమ్మ ఏడ్చి ఏడ్చి పోయింది. ఆ పైన ఏం జరిగిందో ఏమో చిన్నక్కని... అదే...

అక్క

మాణిక్యం అక్కని బసవయ్యకు సంవత్సరం పాటు ఉంచుకుందుకు ఇచ్చేసింది. బసవయ్యిచ్చిన వెయ్యి రూపాయిలు ఇదివరకు ఇచ్చినవాళ్ళ కిచ్చేసింది అప్పటికి నేను ఆరో క్లాసులో కొచ్చేను. అదే చివరి క్లాసు. ఇంతవరకూ ఎప్పుడూ బడికి వెళ లేదు.

నేను చదువుకోపోతే పోయె. అక్క జీవితాన్ని చదివాను అది ఎటువంటి అగ్ని గోళాల మధ్య వుందో నాకు తెలుసు... ప్చ్... ఎంత తెలిసినా నేను చేయగలిగింది ఏమీ లేదు. బావ నరకాసురుడు. అక్కతో నేను మాట్లాడగా చూస్తే ముందు దాన్ని చంపేస్తాడు. దాన్ని బాగుచెయ్యాలనుకున్నప్పుడు, అక్కతో మాట్లాడి బావ చేతిలో కీలుబొమ్మను చెయ్యదా? అమ్మో అక్క చచ్చిపోదూ?

ఇలా ఎందుకు జరుగుతోందసలు అక్క దగ్గరికి రాత్రిళ్ళు ఎవరెవరో వస్తారు. వాళ్ళకు పెళ్ళాలుండగా అక్క దగ్గరకెందుకు రావడం. పైగా బావ వెంట తీసుకు వస్తాడు వాళని. వచ్చిన ప్రతి వాడితో అక్క నవ్వుతూ సరదాగామాట్లాడుతుంది అది నా కిష్టం వుండదు. అక్క బావతో తప్ప ఎవ్వరితో మాట్లాడకూడదు. అయినా మాట్లాడుతుంది. అక్కకున్న అందమే ఇందుకు కారణమా... ఛీ.. బావ కసలు బుద్ధిలేదు.

"నువ్వు చేసేది లంజతనమైనా అది గౌరవమైన పనే తప్పేంలేదు. మొఖం ముడుచుకున్నావంటే ఎత్తి అడి పక్కలో తొంగో" తప్పతాగి బావ పేలుతున్న మాటలు కిళ్ళీకొట్లో కూర్చున్న నాకు వినిపిస్తూనే వున్నాయి. సోడా తాగడానికొచ్చినోళ్లు, సిగరెట్లు కొనేవోళ్లు ఆ మాట విని అక్కమీద, అక్క చేసే పని గురించి, అక్క అందంగురించి అసహ్యంగా చెప్పుకుంటున్నారు. అక్క చేసేపని మంచిది కాకపోవచ్చు. అయినా ఆ తిటన్నీ అక్కకేనా పరిమితం.

ఆ మాటలు వినలేక అక్కణ్ణుంచి బయట పడ్డాను, ఐదు పైసల బీడీలు కొనుక్కుని. నోట్లో బీడీ చివర చిర్రవి అగ్ని నా గుండెలా మండి పోతోంది. అక్క మంటల బతుకు ముందు ఇదెంత పెద్ద మంటకాదనినిశ్చయించుకుని వస్తున్నాను.

మాణిక్యం అక్కని బసవయ్య ఆరేడు నెల్లబాటుంచుకున్నాడు. బసవయ్య అక్కని రోజూ తిట్టేవాట్ట. గొడ్డుని బాదినట్టు బాదేవాట్ట. ఆరేడు నెల్లుంచు

తున్నాక బావ బసవయ్యకి ఏడొందలిచ్చి అక్కను తెచ్చుకున్నాడు. అక్కని పెళ్ళి చేసుకున్నాడు. బావ బలంగా వుండి ఎప్పుడూ ఎర్రరంగు లుంగీ పైన కాకీచొక్కా వేసుకొని మెడమీంచి ఆకుపచ్చరంగుతువ్వాలు దించుకొని జరదా కిళీ నములూ, బావ నడుస్తుంటే రౌడీల్ని తన్నడానికి ఎస్సీవోడు మారువేషం వేసుకున్నట్టుండేవాడు బావ వున్నాడు కాబట్టి అక్క ఇక సుఖపడుతుం దనుకున్నాను వాడూ బసవయ్యలాంటివాడె అయ్యాడు.

మాణిక్యం అక్కా నేనూ అప్పుడప్పుడు రామన్న ఒటేలకాడున్న బావి దగ్గర కలుసుకొనే వాళ్ళం. కష్టం, సుఖం మాటాడుకొనేవాళ్ళం. అక్క ఓపారంది. "బసవయ్య నయంరా. ఆ దొక్కడూ ఏమైనా చేసుకొనేవాడు మీ బావ కిరాత కుడు. రోజూ ఎవరెవర్నో తీసుకువస్తాడు. అళ్ళతోటి వుండమంటాడు ఇసిగిపోతు న్నాన్రా ఈ బతుకుతోటి. క్షణం సుఖం లేదు, నా దగ్గిర కొచ్చేవాళ కిస్తానుగాని."

ఇలాగే అక్క ఎప్పో చెప్పేది. నా చెయ్యి చేతిలోకి తీసుకొని మృదువుగా నిమురుతూ కష్టం, సుఖం చెప్పుకుంటూ వుంటే దేవత మాటాడతున్నట్టుండేది. ఆ బావి దగ్గరే ఎప్పుడూ కలుసుకొనేవాళ్ళం. ఇంకె వ్వరూ రారక్కడికి. ఆ బావిలో నీళ్ళు తాగ డానికి పనికిరావు. అక్కని నేన్తప్ప ఎవరూ అక్కా అన్నట్టే ఆ బావిని ఎవరూ బావి అనరు. నేననేవోణ్ణి "అక్కా నువ్వు నిబ్బ రంగా నిప్పి కట్టాలు పడింది సెప్పు కొస్తున్నావ్. కాని నాకేటనిపిస్తుందో తెలుసా. నిన్ను సంతోష పెట్టలేపోయినందుకు ఈ బావిలో దూకి సావాలనుంది. నువ్వు సెమించక్కా. ఏపీ చేతకాని గుండె ధైర్యం లేని ఎదవని."

"ఛ అలాగనకురా తమ్ముడూ. నువ్వనే వోడి ఒకడున్నాడనే నేనింకా బతికున్నాన్రా. కమ్మగా కబుర్లు సెప్పు. అంతే చాలు."

"అక్కా ఇయ్యాల సినిమాకెల్దాం ఇద్దరం. మేట్నీ టయానికి హాలుకాడ కొచ్చెయ్ టిక్కట్లు తీసుంచుతాను."

ఆరోజు, సినిమా కెళ్లిన రోజు నేను మరచిపోలేను. సగం సినిమా అయింది. ఇంతలో గేటుకాడ బావ అక్కపేరు పెట్టి పిలుస్తూ బూతులు తిడతున్నాడు. బయటి కెళ్తున్న అక్కతోబాటు నేనూ వెళ్ళాను.

"అల్లొచ్చారు. నువ్విక్కడ కూకుంటే ఎట్టా. సినిమాలు మన కడుపుల్నింపు తాయా" అంటూ బావ అక్కని తలమీద మొట్టాడు. నా ప్రాణం జివ్వుమంది.

"ఎందుకు బావా అలా కొడతావ్" అన్నాను.

బావ నా మీదకి గయ్యిన లేచాడు. "ఎవడ్రా నీకు బావ. ఎవర్తిరా నీకు అక్క. ఈ పెపంచకంలో నీ అక్కలాంటోళ్ళకి తమ్ముళ్లు లేరు దాన్ని మళ్లీ 'అక్కా' అని పిలిచావంటే బొమిక లిరగబొడిస్తాను ...కొడకా..."

ఇది జరిగేక అక్కని కలుసుకొని చాలా రోజులైంది. అదెంత కష్టపడతొందో అర్థం చేసుకోగలను. కాని నేనేం చేసేది దాన్నాత నా చేతిలో లేదుగా మార్చడానికి.

ఇవాళ కూడా అక్కను కలుసుకోలేదు. ఏం జరిగిందో మరి. బావ అక్కని తిడు తున్నాడు. ఆ తిట్లు వినలేక ఇలా బయ ల్దేరాను. అరే .. అప్పుడె బస్సొందుకాడి కొచ్చేసానే... పదయినట్టుంది. లాస్టు బస్ వస్తొంది అక్కకి రామన్న హోటల్ కాడ టీ తెప్పియ్యాలి. ఏమైనా బేరం దొరికితే బాగుణ్ణు.

"ఏయ్ అబ్బాయ్! ఈ సంచీ పట్టు కొస్తావా" బస్సు దిగిన ఒకామె అడిగింది.

"ఎరువుల బసవయ్య గారింటికి ఎల్లాల. ఈ సంచి తీసకరా. ఓ పావలా ఇస్తాను" నా మాట వినేలోపుగానే అర్ధరేసి నడక సాగించింది.

నా ముందు నడుస్తున్న ఆమెను చూసాను. కొద్దిగా లావుగా వుంది. ఖరీదైన చీర కట్టింది. చేతికి బంగారు గాజాలున్నట్టున్నాయ్. హాటి చప్పుడు అదో రకంగా వుంది.

"నీ పేరేమిట్రా" ఆమె అడిగింది. చెప్పాను.

"బసవయ్యగారిల్లు నీకు తెలుసా నువ్వు సామాను మోసేవాడివిగా."

"తెలుసండి."

"ఆ యింట్లో మాణిక్యం అనే అమ్మాయుండాలి తెలుసా."

"ఆయ్ తెలుసండి. ఇంతకీ తమరెవ రండి."

"మాణిక్యం నా చెల్లాలా."


ఆ మాట నాకు కొండంత బలాన్నిచ్చింది. ఆమెతో సమానంగా నడుస్తూ ఆమె మొహంలోకి చూసాను. సందేహం లేదు. పెద్దక్కలాగే వుంది.

"మీ పేరు అమ్మాజీగారు కదండీ" అన్నాను సందేహంగా.

"అవును ఏం" ఆశ్చర్యంగా చూసింది.

"అమ్మాజీ అక్కా, నేను నీ తమ్ముణ్ణి మాణిక్యం అక్క తరువాతోణ్ణి. గుర్తు వట్లేదా" అంటూ ఆమాకి చెప్పేను.

"ఒరే నువ్వట్రా" అంటూ నా చేతి లోని సంచి లాగేసుకొని నా భుజం మీద





అక్క

చెయ్యేసి అప్యాయంగా నిమురుతూ ఏవేవో అడిగింది. మాణిక్యం అక్క గురించి అన్నీ చెప్పేసి బావలాంటి దగుల్బాజీ నించి అక్కను కాపాడమని చెప్పెయ్యాలనుకున్నాను. కాని అక్క మాణిక్యం అక్క గురించి ఇందాకటి మాదిరిగా ఏవీ అడగనే లేదు. "సరే రేపు చెబుదామని" ఊరుకున్నాను.

*   *   *

తెల్లారి లేస్తూనే బసవయ్యింటికెళ్ళేను. కాని అక్కడ అమ్మాజి అక్క లేదు. బావ వచ్చి ఎక్కడికో తీసుకెళ్ళేడంట. 'బావతో పెద్దక్కకు స్నేహం ఏమిటి. ఆ విదవే దొరికాడా దీనివన్నీ చెయ్యడానికి.'

రామన్న ఒటేలు దగ్గర అడిగాను మా బావ కనపడ్డాడాని. జేబులో నిండుగా రూపాయి కాగితాలు పెట్టుకొని సారాకొట్టు కెళ్తుంటే చూసానని రామన్న చెప్పేడు. ఇంతలో 'ఒరే తమ్ముడు' అని అక్క కేకేసింది. పక్కకు తిరిగి చూసాను. మాణిక్యం అక్క. చాలా నీరసంగా, దిగులుగా మాటాడిస్తే ఏడుపొచ్చేలా వుంది.

"నేనింక నీకు కనిపించ్నా."

"అదేం?" అన్నాను ఇంకేమనాలో తోచక.

"బావ నన్ను పదిహేనొందలికి అమ్మేశాడ్రా. ఈ ఊరు కన్నా పెద్దూరు పోతున్నాను."

గమనిక

పాఠకులు పద్య వంటలే పడితే "ఎప్పుడూ అవే" వంటలా? అంటారు. కనుక 'వంటలు' పంపే వారు ఓ సారి పాత సంచికలు తిరగేసి అందులో లేనివి వ్రాసి పంపమని సాధ్యమైనంత స్పష్టంగా వ్రాయమని మనవి! సం.

పెదక్కతో చెప్పి మాణిక్యం అక్కని బాగుచేద్దామనుకునే లోగనే ఇంత పన్నెరిగి పోయింది. నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

"అయితే బావ బాధ తప్పిందన్నమాట" అన్నాను.

"ఆ... గాడు కొట్టకపోయినా అది కొడతాది" అంది అక్క.


"అదెవరు?" అన్నాను ఏదో అనుమానం రాగానే.

"ఇంకెవరు అమ్మాజి అక్క."

"అంటే పెద్దక్క కూడా నాలాంటి దేనా."

"ఒకప్పుడు నా లాంటిదే. ఇప్పుడు బావ లాగ నాలాంటోళ్ళందర్ని కొంటోంది."

ఆ పైన అక్క ఏమంటోందో కూడా వినపడ్డేదు. హోటల్ వెనకాల వున్న బావి "రా...రా" అని పిలుస్తుంటే పరిగెడుతున్నాను.



ఆరోగ్య సలహాలు

కె. ఐ. డి – గుడివాడ

కొంతమంది చిన్నపిల్లలకు డబ్బాపాలు పడక పోవటానికి కారణమేమిటి? పాలు త్రాగిన వెంటనే కక్కటానికి కారణం తెలియజేయ్యండి.

పిల్లలకు డబ్బాపాలు పడకపోవటం చాలా అరుదుగా జరుగుతుంది చాలామంది వూహించే పడకపోవటమనేది పాలు నీరు నిష్పత్తి పాల పౌడర్ కొలత, పిల్లల జీర్ణాశయము యొక్క పరిస్థితి, పాలు పట్టేవిధానము యున్నగు వాటిపై ఆధారపడి వుంటుంది. పాలపొడిని మామూలు ఆవుపాలతోనే తయారుచేస్తారు డబ్బాలోవున్న ఒకస్పూను పౌడరు ఒకఔన్సు నీళ్ళలో కలిపితే ఒకఔన్సు నీళ్ళు కలపని ఆవుపాలతో సమానం.

పాలు త్రాగిన వెంటనే కక్కటానికి పాలు పట్టే పద్ధతి, పాలకొలత, పాలు-నీళ్ళ నిష్పత్తి శరీరకంగా పైలోరిక్ స్పాజం, పైలోరిక్ స్టెనోసిస్ అంటేకడుపునుండి ప్రేవులలోనికిపోయే ద్వార బంధము ముఖ్య కారణాలు. వీటికి సరియైన శ్రద్ధ చూపించితే వాంతులు రావు

యం. ఆర్ ఆర్. కొవ్వూర

"కన్వల్షన్స్" అంటే ఏమిటి? మా బాబుకి 6 నెలలప్పుడు ఈ జబ్బువచ్చి తెలివి తప్పింది. మాట కూడా పోయింది. దీనికి నివారణోపాయము ఏమిటి?

ఫిట్సు రావటానికి చాలా కారణాలువున్నాయి. చిన్న పిల్లలలో మెదడు వాయటం (ఎన్‌కెఫలైటిస్), దానిమీదిపొరవాయటం (మెనింజైటిస్) సెరిబ్రల్‌పాల్సీ, ఎపిలెప్సి మెదడులో కొత్తగా కంతి పెరగటం కొన్ని కారణాలు. మీ బాబుకి మెనింజైటిస్ వచ్చి వుండవచ్చును. ఇలా రావటానికి కొన్ని సూక్ష్మక్రిములు టి.బి. కొన్ని వైరస్‌లు కారణాలు. నిపుణులైన వైద్యులచేత ట్రీట్‌మెంటు ఇప్పించటం, ఫిజియోథెరపీ (వ్యాయామము) మీ బాబుకి చాలా అవసరము.

ఏ. వి. వీల్. – కర్నూలు

ప్రతినెలా నాకు నోటిపూత వస్తుంది ఇలా 7 సంవత్సరాలుగా వుంటోంది ఎక్కువ కారం తినను. "బి"కాంప్లెక్స్ ఇంజక్షన్లు మాత్రలు వాడాను.


నోటిపూత రావటం "బి"కాంప్లెక్స్ విటమినుల లోపంవల్లనే ఎక్కువగా వస్తుంది అయినా మనిషి తత్వాన్ని బట్టి, వారి అలవాట్లని బట్టి గూడా రావచ్చును. ఉదాహరణకు తమల పాకులో సున్నం ఎక్కువ అవటం, కొందరికి పొగాకువల్ల, కొందరికి ఆహార పదార్థములు కొన్ని పడక పోవటం వల్లను, కొందరికి కొన్ని రకముల సూక్ష్మ క్రిముల వల్లనూ రావచ్చును

"బి"కాంప్లెక్స్ లోపం అని తేలినపుడు ఇంజక్షనులు, మాత్రలు వాడితే చాలదు, దంపుడు బియ్యం అన్నం, ఆకుకూరలు, పాలు, సగ్గు బియ్యం జావ, కామంచి ఆకు రసం ప్రతి రోజూ తీసుకోవటంవల్ల పూర్తిగా నయమవుతుంది.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

గేయాలు పంపేవారు వాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

అవీ - ఇవీ - అన్నీ



విజయవాడలో 'బాపూ'కి ఘన సన్మానం

సీతాకళ్యాణం చిత్ర దర్శకునిగా ఇంగ్లాండు

జనవరి. 1—1—76 నుండి డిశెంబరు 31—12—78 లోగా ఆయా [illegible] ప్రథమ ముద్రణ పొందిన కావ్యాలను మాత్రమే పంపాలి. వ్రాత ప్రతులు పంపరాదు. కావ్యం పొందిన. ఆధునిక రీతులలో ఏ రీతికి చెందినా పరా


*

సంస్మరణ

'విజయ' కథలలో కెమిస్ట్రీ పరిభాష కొంత కనిపించేది. సుమారు మూడు దశాబ్దాల కింద ఆంధ్ర సచిత్ర వార పత్రికలో పడిన ఒక రకం కథలని ఆయన చక్కగా రాసేవారు ఆ కథలు తెలుగుదేశం మధ్య తరగతి సంస్కృతికి చక్కటి ప్రతినిధుల వంటివి అని ఎందరో అనుకునేవాళ్ళు. బాపుగారి బొమ్మలు వాటికి మరింత పేరు తెచ్చి పెట్టాయనటంలో సందేహం లేదు...

ఒకసారి పులిగుండ్ల మల్లికార్జునరావు గారు ఈ విలేఖరిని అనుకోకుండా మదరాసులో కలిశారు. ఆయనది నెల్లూరు అని చెప్పారు. ఇదరూ ఎక్కువ, తక్కువలలో కెమిస్ట్రీ చదువుకున్న వాళ్ళము కాబట్టి ఆయన ఉపమానాల గురించి మాట్లాడుకుని నవ్వుకున్నాము. ఇదరికీ నెల్లూరు స్నేహితులు కొందరు ఉండటం వల్ల మొదటి సమావేశం చాలా ఉల్లాసంగా గడిచింది...


"విజయ" పై చదువులకి కెనడా వెళ్ళిన తరువాత ఉత్తరాలు రాస్తూనే ఉండేవారు. ఒకసారి స్వంత దేశానికి తిరిగి



వచ్చినప్పుడు మళ్ళీ కలుసుకున్నాము... అక్కడ చదువులు, విద్యా కార్యక్రమాలు ఇక్కడికంటే వంటికి బాగా శ్రమ ఇస్తాయని ఆయన అనేవారు!

ఈ మధ్య కొంత కాలం కింద ఆగని ఒక పెద్ద ఉత్తరం రాస్తూ తనకి గుండె జబ్బు ఉందని ఎవరో అన్నారని తెలిపారు. అదంతా ఏమీ ఉండదని ఈ విలేఖరి ధైర్యం చెబుతూ సమాధానం రాశాడు. ఒకనాడు హఠాత్తుగా ఆయన మరణవార్త తెలిసింది. కొన్ని వేల మైళ్ళ అవతల ఎక్కడో, ఒక తెలుగు రచయిత, శాస్త్రజ్ఞుడు, శ్రేయోభిలాషి ఇక లేడంటే నమ్మడం కష్టంగా ఉంది..

—రా.



ఉత్తరాలు

(6వ పేజీ తరువాయి)

ముఖచిత్రం

కృష్ణ ముఖచిత్రం ఆంధ్రపత్రికలో మన కుర్తిక గారి 'నిదురరాని మరో రాత్రి' కవితలోని నాయకత ఉదాత్తంగా ఉంది.

నీలను, [గుంటూరు.]

*   *   *

అందరికి మొనగాడు, మా అభిమాన 'ఎడ్వంచర్' 'గోల్డెన్‌జూబిలీ' హీరో 'కృష్ణ' ముఖచిత్రంతో వెలువడిన మా అభిమాన పత్రిక ఎంతెంతో బాగుంది. 'కృష్ణ' గారి ముఖచిత్రం వేసినందుకు మీకు పత్రికాభిముఖంగా బోలెడన్ని అభినందనలు. తెలుపుకొనుచున్నాము.

డి. వెంకటరమణ, ఇతరులు, [పెద్దమందడి.]

కథలు

15—12—78 సంచికలో ప్రచురింపబడిన అ. విద్యాసాగర్ గారి ప్రయాణం కథ మాకెంతో నచ్చింది. ఈ నాటి రాజకీయ పార్టీల వ్యవహారాలు వ్యంగ్యంగా చాలా చక్కగా చెప్పారు. వారికి మా అభినందనలు.

వి. చంద్రశేఖరరావు, ఎ. తిరుపతిరాజు, నుహరాజు, రమణి, జయసుధ, [న్యూఢిల్లీ]

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna




స్త్రీ మనోభావాలకు
అందమైన
భాషలు
ఎన్నెన్నో!
అందులో
విమల్ ఒకటి.
®
VIMAL
A RELIANCE PRODUCT
100% పాలియెస్టర్ చీరలు.